
ఆంధ్ర సచిత్ర వార పత్రిక



29-5-70

ప్రొద్దుటి
తాజాతనము
గంటలు తరబడి
రోజంతా



ఔను, స్నానం అయిన తరువాత ప్రొద్దుటి
పూటవుండే తాజాతనము రోజంతా
గంటల కొద్దీ వుంచుకోవచ్చు....పాండ్స్
డ్రీమ్ ఫ్లవర్ టాల్క్ తో. భారతదేశంలో
విస్తారంగా అమ్ముడయే టాల్క్
పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్ కు నాజూకైన
పరిమళము అల్లా వస్తూనే వుంటుంది....
పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్ తడిని
వెంటనే పీల్చుకుంటుంది,
అతిసన్నిహితంగా చేరాలనిపిస్తుంది...
చల్లగా, తాజాగా, పరిమళిస్తూ
వుంటుంది. ఉక్కతో ఒళ్లంత
అంటుకుంటూండే ఉష్ణ
ప్రదేశాల్లో కూడా. ఇది సంవత్సరం
పొడుగునా అన్ని కాలాలలోను
ఉపయోగించదగిన టాల్క్!
3 సైజులలో లభిస్తుంది
చిన్నది-పెద్దది-మీడియం

పాండ్స్
డ్రీమ్ ఫ్లవర్ టాల్క్

అతి శ్రేష్ఠంగా ఉల్లాసకరమైన టాల్క్
[illegible] లో పాండ్స్ ఇన్ కార్పొరేటెడ్
[illegible] తతో యు. యస్ ఎ లో స్థాపితము)

P-5482


"పాలు పంచదారా!"
"కాదండీ
మిల్క్‌మేడ్!"


MILKMAID
REGISTERED
TRADE MARK
SWEETENED
Best Full Cream Milk
Regd. Trade Mark
FULL CREAM CONDENSED MILK



"స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కులు గురించి ఎవరైనా ఆయనకు చెప్పవలెను!"

ఆయుధపాణులైన రక్షక భటుల నియామకం చాలా సొమ్ము వ్యయకరం. మీకు కావలసిన సొమ్మంతయు స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కుల మూలంగా ఎందుకు వెంటగొని పోరాదు? అవి పూర్తిగా సురక్షితం మరియు ఎంతో ఎక్కువ అనుకూలం.


ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రు. 50/- మరియు రు. 100/- విలువ గల తమ స్వంత రూపాయి ప్రయాణీకుల చెక్కులను సమకూర్చుచున్నది. వీటి లాభమును ది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క 2600 మించియున్న ఆఫీసులలోను మరియు దాని ఆధారితమైన ఆఫీసులలోను దేనియందైనా తీసుకోవచ్చును. భారత దేశమందును విదేశాలందును చెల్లించే ఏజంట్లు గల విమానాశ్రయములందును, హోటళ్ళు మరియు షాపులందు కూడా వాటి లాభమును పొందవచ్చును. ఎక్కడైనా, ఏ వేళలందైనా, బ్యాంకింగ్ కాలానంతరం సహితం అవి చెల్లుబాటగుటకు అనుకూలమైనవి. కఠినమైన నిబంధనలు అక్కర్లేదు, ప్రమాదం లేదు. పోగొట్టుకొన్న యెడల ఆ చెక్కులకు బదులు [illegible] నకళ్ళ చెక్కులను పొందవచ్చును.

ప్రమాదముల పాలుగాకండి. స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కులను తీసుకోండి.

స్టేట్ బ్యాంక్ — మిక్కిలి చిన్న వారికి సేవజేసే మిక్కిలి పెద్ద బ్యాంక్

AIY ABS-5-91 Tel

ఉత్తమోత్తమ ట్రాన్సిస్టరు అయేది




మ్యూజీషియన్
మీడియం వేవ్ ఇంకా
25 మీటర్ బాండ్‌స్ప్రెడ్
రు. 125.00




మినీ బాయ్
2 బాండ్లు
రు. 175.00

మర్ఫీ



మినీ మాస్టర్
2 బాండ్లు
రు 200.00



ముసాఫిర్
3 బాండ్లు
రు. 255.00

ట్రాన్సిస్టరే అన్నివిధాలా



ఉత్తమ శబ్దం, ఉత్తమ పరికల్పన, సముచిత మూల్యం

భారతదేశపు అత్యాధునాతన ట్రాన్సిస్టరు కర్మాగారంలో తయారుచేయబడినది.
ప్రతి మర్ఫీ ట్రాన్సిస్టరు, రేడియో నిర్మాణంలో 21 సంవత్సరాల పరిశోధన, అనుభవం,
సాంకేతిక నైపుణ్యం ప్రతిబింబించే అత్యుత్తమ ట్రాన్సిస్టరే.
1,00,000 కుపైగా, విదేశాలలో అమ్ముడుపోయాయి మర్ఫీ ట్రాన్సిస్టర్లు, రేడియోలు
వాస్తవానికిది, మర్ఫీయొక్క ఉత్తమ కార్యశీలతకొక నిజమైన నిదర్శనం.

మర్ఫీ *ఇంటిలో అందరి ఆహ్లాదమునకు!*

MAS 295

ఉత్తరాలు

లేఖలు

'వైద్యుల వ్యాధి' చాలా బాగుంది. అది చదివిన తర్వాత— 'ఒక డాక్టరు దగ్గర కొన్నాళ్ళు కంపౌండరుగా పనిచేయగానే ఎంతో మేధాశక్తి సంపాదించినట్లు—వైద్యవృత్తి నిర్వహిస్తున్నకొందరిని చూస్తుంటే పిచ్చి మనుషుల ప్రాణాలతో ఎంత తేలికగా చెలగాటాలు ఆడుతున్నారో' అనిపిస్తుంది.

కాళ్ళూరి చలపతిరావు [మోదుకూరు]

* * *

8—5—70 వారపత్రికలో మీరు ప్రచురించిన 'గజ్జెపూజ' [కన్నడచిత్రం] చిత్రకథ చాల బాగుంది. కాని చివరలో కుమార్తెగా కాంచన నటించినదని వ్రాశారు. అది సరికాదు. ప్రముఖ కన్నడ నటీమణి కల్పన 'చంద్రముఖి' పాత్రకు జీవంపోసింది. మన తెలుగు చిత్ర పరిశ్రమకన్నా ఎంతో చిన్నదైన కన్నడ పరిశ్రమ ఎంతో ప్రగతి సాధించినందుకు చాల అభినందనీయం. అట్లే మళయాళ పరిశ్రమ కూడా.

రావినూతల లక్ష్మీనారాయణ, [మద్రాస్]

* * *

'గజ్జెపూజ' చాలా బాగుంది. కథ పూర్తయి సరికి కళ్ళల్లో కన్నీళ్ళు నిలచేయి. కన్నడ చలన చిత్ర చరిత్రలో నిజంగా నూతన అధ్యాయం.

—పులపా విజయగంగ [విశాఖపట్టణము:

* * *

'గాఢాంధకారములో ఒక కాంతి కిరణము' అన్న కథ చదివిన తర్వాత వ్రాయాలనిపించినది. రచనా శైలి ఎంతో అద్భుతముగా వుంది. ఎంతో నీతి కథగా వున్న ఈ కథను రచించిన శ్రీ తేరాల శ్రీ గారికి నా అభినందనలు.

ఎస్. బి. పి. ప్రేమకుమార్ [కోడూరు]

* * *

'డబ్బు సంపాదించనివాడు అసమర్థుడు' అని ఇంకా వ్రాశారు. జీవితంలో ప్రతి మనిషి డబ్బు సంపాదించడానికే ప్రయత్నిస్తాడు. కాని న్యాయంగా డబ్బు సంపాదించే మార్గాలు మనకు [భారతదేశంలో] తక్కువగా యున్నాయి—అదే మనిషికి అసమర్థత...

సండివాడ సంజీవరావు [వేణీశ్వరపురం]

* * *

శేళ్ళపల్లి వెంకట లక్ష్మీనారాయణగారు రచించిన 'సంపాదించని డబ్బు' కథ రమ్యంగా చదవటానికి ఇంపుగా ఉన్నది. 'రమ ముఖం 30, 31 తారీఖులలో ధర్మాగావు ముఖం లాగున్నది' అన్న వాక్యంతో అర్థం స్పష్టంగా తెలిసేటట్లు ఇంపుగా రచించినారు. చాలా బాగున్నది.

* * *

గాఢాంధకారంలో ఒక కాంతికిరణం 8-5-70 పత్రికను ఆక్షేపించుటకు వీలు లేదు. నవలా విభాగంలో అపరాజితకు సంబంధించిన 'పాత్రైన' మాధవి మానసిక స్థితిగతులకు, మానసికాభివృద్ధికి ఆమెపరిస్థితులు 'పెనుభూతాలై పీడిస్తూంటే' ఆనందంతో ఆకళింపు చేసుకుంటుంది సన్నివేశాల్ని.

ఈ రచన బట్టి స్త్రీ పాత్రలకు స్త్రీలే అత్యధిక భాగం జీవం పోయగలరని ఋజువైంది.

మమతలోని రాజయ్య—రంగాజమ్మల ప్రణయ ఘట్టాలలోని సన్నివేశాలు ఆనాటి చారిత్రాత్మకమైన తంజావూరు పతనపుచ్ఛాయా రూపాలు ద్యోతకమవుతున్నాయి.

అనుసరణే కాని అనుకరణ మాత్రమే కాదు.

వైద్యుల వ్యాధిలోని మూలం అభినందించదగినది.

మిగతా విభాగాలు ఒరవూదిరి.

—మాధవి [నడకుదురు]

* * *

మీరు ప్రచురించిన అనువాద కథ "వైద్యుల వ్యాధి" నాకు చాల నచ్చింది. ఈ రోజుల్లో డాక్టర్లలో ఎంతో మంది రోగాన్ని సరిగ్గా డయాగ్నైస్ చెయ్యకుండా బ్రతికే అవకాశం వున్న రోగిని కూడ [సారహితే కానచ్చు] చంపుతున్నారు. కథలో లాగ నిజంగా యీ డాక్టర్ల క్లబ్బులంటూ ఏర్పడి, డాక్టర్లంతా తమ తమ తప్పిదాలను చర్చించుకుని, తమ లోటుపాట్లు సరిదిద్దుకుంటే ఎన్నో చావులు, అపాయం నుంచి రోగులను రక్షించవచ్చు. కాని తాము చేసిన తప్పును ధైర్యంగా పదిమందిలో ఒప్పుకునే దమ్ములు ఎంత మంది కుంటాయో నని అనుమానం కలుగక మానదు.

—ఎ. ఎస్. వి. ఎల్. నరసింహాచారి [కైకలూరు.]

* * *

యుద్ధంపెట్టిశాయిగారి 'నేను లేచిపోను' కథ నాకు చాలా నచ్చింది. ఆ కథలోని 'సీత' పాత్రను పోలిన వ్యక్తి నాకు హైస్కూలులో చదువుచున్న రోజులలో తటస్థించిందంటే' ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు.

రచయితగారు ముగింపులో అన్నట్లు అలాంటివారు నిజజీవితంలో ఎంతోమంది లేకపోయినప్పటికీ ఏ నూటికో ఒక్కరిద్దరు తప్పక ఉండి ఉంటారని నా అనుభవ పూర్వక నమ్మకం.

యస్. ఖాజావలి [గుత్తి]

కార్టూన్

ఆంధ్రసచిత్ర వారపత్రిక 15.5.70 సంచికలో 'లాటరీయం' కార్టూన్లు చాల బాగున్నాయి. యిప్పుడు ఏచోట విన్నా ఏచోట కన్నా లాటరీ లాటరీ! లాటరీల గురించి వింత వింతగా చెప్పుకొనే సమయం సమంజసంగా వుంది.

——గుండుమళ్ళ వెంకటరామారావు [భువనేశ్వర్]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 29—5—'70
శ్రీ సాధారణనామ సం|| వైశాఖ మా. బ|| నవమి
సంపుటము: 63 సంచిక: 37

స్థాపితము
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26 00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
ఊరవశి శారద (ఫోటో: ప్రభాకర్)


పెళ్ళికి ముందు బలం కావాలి
పాత కాంగ్రెసు
స్వతంత్ర
జనసంఘం
పునర్వ్యవస్థీకరణ పథకం
నమస్తే!
మీరు బాగా ఎదిగారు
తెలంగాణా కేంద్రం నుంచి మద్దతు
రష్యా
చెకోస్లోవేకియాతో రష్యా కొత్త ఒప్పందం

గాంధీ వారసులు-వారి సేవ

'వామపక్షాల మద్దతు ప్రభుత్వం బడ్జెట్‌లో పడిపోకుండా చూస్తోంది' అని కమ్యూనిస్టులు ప్రధానమంత్రికి గుర్తు చేస్తూ ఉంటారు. ఒక కమ్యూనిస్టు పత్రిక ఇలాగ రాసింది—

"కుడి పక్షంవారి దెబ్బ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా చేసుకున్న 'అలిఖిత—అంగీకారం' [లేక రాయబడని ఒప్పందం] వల్ల ఒక రకం బాధలు, ఇబ్బందులు వస్తూనే ఉంటాయి. ప్రభుత్వం ధైర్యంగా 'కొత్త పౌరిక విధానాలని' అనుసరించే కొంతవరకూ వామపక్షాలు బలపరుస్తూనే ఉంటాయి. కాని, రెండుమూడు నెలల నుంచి ప్రభుత్వాన్ని నడిపే పార్టీ ఈ బలపరచటం తప్పు చేస్తున్నట్టు ప్రవర్తిస్తోంది. [ఇదంతా వామపక్షాల వారిని సందిగ్ధావస్థలో పెడుతోంది. ఈ సందిగ్ధావస్థని గుర్తించే ప్రభుత్వం దానిని దుర్వినియోగ పరుస్తోందనే అనుమానం కమ్యూనిస్టు పార్టీ [కుడి] వంటి పార్టీల వారికి కలుగుతోంది. తీవ్ర వామపక్ష దోరణిలో మాట్లాడి ఆవిధంగా ప్రవర్తించకుండా ఉండటానికే ఈ రకమయిన దుర్వినియోగం జరుగుతోందనే అనుమానం వారికి కలుగుతోంది. ప్రభుత్వం వారి విధానాలలోని వంకరటింకరల వల్ల ఏర్పడిన ఆగ్రహం ఆర్థిక బిల్లు మూడవ సారి చదువబడే వేళ బయటపడింది. అప్పుడు క. పా. [కుడి] కి చెందిన శ్రీ పి. కె. వాసుదేవనాయర్ ప్రభుత్వంవారి 'డాంబిక' వైఖరిని ఘాటుగా విమర్శించారు.......

"శ్రీ నాయర్ పార్లమెంటులో ఎందరి అభిమానాన్నో చూరగొన్న యువ నాయకులలో ఒకరు. సాధారణంగా ఎంతో సరళంగా మాట్లాడుతాడు. అందరూ ఆయన ఎంతో మంచి వాడంటారు. కాని, ప్రభుత్వం మీద ఆయన చేసిన విమర్శ ఎంత స్పష్టంగా ఉందంటే సభలో వారందరూ, కాంగ్రెసువారు ప్రత్యేకంగా, అదిరిపోయారు. ప్రభుత్వం పాతగాడిలోకి పోతోంది, అన్న భయాన్ని శ్రీ నాయర్ వ్యక్తపరిచారు. రాజభరణాలు మొదలయిన సంస్థానాధీశ్వరుల హక్కులని రద్దు చేసే బిల్లు అలస్యం కావడం దీనికొక నిదర్శనం. కేంద్ర ప్రభుత్వోద్యోగులకి మధ్యంతర సహాయం చెయ్యక పోవడమూ దీనికొక నిదర్శనమే. ఆర్థిక బిల్లుని ప్రవేశపెడుతూ వెల్లడి చేసిన పన్నుల తగ్గింపులు గ్రామీణ ప్రాంతంలోని ధనికులకీ పెద్ద వ్యాపారులకీ సహాయకరంగా ఉంటాయి. చక్కెర, తేయాకు, కిరసనాయిలు—వాటి మీద సుంకాలని తగ్గించకపోవటం దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. 'డంబాలు' మాని పేదవారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోమని శ్రీ నాయర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు."

శ్రీ డాంగే హెచ్చరిక

ప్రభుత్వానికి కమ్యూనిస్టులు ఇస్తున్న మద్దతు నిస్వార్థమయినది కాదని తెలుస్తుంది. తమ ఆజ్ఞలని శిరసావహించి నప్పుడే తమపార్టీ అధికారంలో ఉన్న పక్షాన్ని బలపరుస్తుందని మొన్న జనవరిలో శ్రీ డాంగే స్పష్టంగానే చెప్పారు.

కమ్యూనిస్టుల ఉద్దేశం ఏమిటి? నిజాయితీ కలవారందరికీ ప్రభుత్వం పట్ల నమ్మకం లేకుండా ఉండేట్టు చూడటమే. ప్రతి ఇండియన్ సివిల్ సరి సర్వీస్ [ఐ. సి. ఎస్.] అధికారి ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది ఇద్దరు సమానుల మధ్య కుదుర్చుకున్న ఒప్పందం కాదు కాని అది స్వతంత్రులయిన వారు కుదుర్చుకున్న ఒప్పందం. కమ్యూనిస్టులూ, ఎస్. ఎస్. పీ. వారూ ఈ ఒప్పందాన్ని రద్దు చేయించటానికి ప్రయత్నిస్తున్నారు.

శ్రీ నాయర్ సంస్థానాధీశ్వరులని ఖండిస్తూ కేంద్రప్రభుత్వంలో ఉద్యోగాలు చేసేవారి తరఫున వాదించారు.

శ్రీ గుల్జారీలాల్ నందా తను బడ్జెట్‌ని ఓర్పుకి పంపించే ముందే శ్రీ డాంగే విమర్శకి భయపడి మూడవతరగతి టిక్కెట్ల వెచ్చింపులు ఆపివేశారు. శ్రీ నాయర్ కోపెరింపులకి, మొదస్సు గాంధి ఏమాత్రం భయపడలేదు. ప్రధాన మంత్రి కమ్యూనిస్టుల ఖండనకి భయపడకుండా తమకి తోచినవి చేశారు.

* * *

ఇప్పటికి గాంధి దర్శనంకోసం రు 2 కోట్లు ఖర్చు అయ్యాయి. ఇంత ఖర్చు అయిన తర్వాత ఢిల్లీలో ఈ 'దర్శనం' ఏర్పరచిన వారిలో ఒక వివాదం బయలుదేరింది.

తాత్కాలికం కాదు

'గాంధి సెంటినెరీ న్యూస్ లెటర్'లో పడిన ఒక వ్యాసం భాగం ఈ కిందివిధంగా ఉంది—

"గాంధి దర్శన్‌ని తాత్కాలికంగా మాత్రమే నెలకొల్పాలని అనుకున్నారు కాని... [ఎంతో కృషి వల్ల సేకరించబడిన సామాగ్రిని చూసిన తర్వాత]... ఈ ప్రదర్శనాన్ని అలాగే ఉంచేద్దామను కున్నారు. [.... ఈ ప్రదర్శన్‌లో సేకరించబడిన సామగ్రి] భారతదేశంలోనేలా, బయటా కూడా ఉన్న ప్రముఖులకి గాంధిజీ ఏ సిద్ధాంతాలకోసం జీవించి, కృషి చేసి పని పోయాడో వాటిని గురించి పరిశోధనలు జరిపి తరిఫీదు ఇవ్వటానికి ఉపయోగ పడగలదని రుజువు అయింది., జాతిపితకి అరోక స్మారక చిహ్నం అయింది.....".

ఇదిపూర్తి 'కథ' కాదు. శ్రీ దేబార్‌గారు కొంత కాలంగా మహాత్మాగాంధికి ఏకయిక ప్రతినిధిగా ఉంటున్నారు. ఆయన ఉత్తరువు ప్రకారం ప్రదర్శనంలో ప్రతి విదేశ ప్రభుత్వమూ 'శాశ్వతమయిన కట్టడాలని నిర్మించవలసి వచ్చింది. ఈ ప్రదర్శనం పెట్టిన భూమి గాంధి సమాధికి చెందినది. ప్రదర్శన సామగ్రిని ఏమి చెయ్యాలసినదో సమీక్షించేందుకు ప్రధానమంత్రి ఒక సంఘాన్ని ఏర్పరుస్తున్నారు.

శ్రీ దివాకర్

ఈ సంఘం లేక కమిటీలో ఎవరు ఉండాలి అనే విషయమయి పేచీలు బయలు దేరాయి. శ్రీ దివాకర్ ఉండి తీరాలని ప్రదర్శన సంఘం కార్యదర్శి శ్రీ డే అంటున్నారు.

ప్రదర్శన సామగ్రిలో అధిక భాగం సబర్మతికి పంపాలనే సూచన శ్రీ డేకి నచ్చినట్లు కనిపించదు.

గాంధిగారి కంఠస్వరం, స్వరూపం అందరికీ వినిపించేందుకు, కనిపించేందుకు ఏర్పాటు చేసిన 18 టేప్ రికార్డర్లు, 4 సినిమా ప్రొజెక్టర్లు, 64 శబ్ద ప్రసార స్తంభాలు సబర్మతీ సంగ్రహాలయానికి ఇవ్వటం మంచిది కాదన్నారు వారు ఒక వ్యాసంలో. ఇంత సామగ్రి కొనటానికి అయినఖర్చుని భరించేది ఎవరు? సామాన్య ప్రజలే కదా!

స్వదేశీవాది శ్రీ దేబార్ ఈ యంత్రసామగ్రిని ఎంత దేశాభిమానంతో కొన్నారో అర్థం అవుతుంది.

బ్రిటిషు సాంప్రదాయం

ఈ విలేఖరి ఒక విషయం గురించి తరుచూ రాస్తూ ఉంటాడు— మళ్ళీ ఇక్కడ చెప్పుతున్నారు. విక్టోరియా రాణి జూబిలీ ఉత్సవంగా బ్రిటిష్ వారు ఒక ఆడవారి ఆసుపత్రి కట్టారు. దీనివల్ల ఎందరు వనితలు ఎంత మేలు పొందారో చెప్పలేము.

హార్డింజి ప్రభువు ఒక వనితల కళాశాలకట్టాడు. మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజి, పంత్ ఆసుపత్రి 1947 తర్వాత కట్టారు. శ్రీ దేబార్ వాళ్ళు గాంధి పేర ప్రజలకి చేసిన సేవ ఏమిటి? రెండు కోట్ల రూపాయల ఖర్చు తప్ప?

మహారాష్ట్రంలో మత కలహాలు, అల్లరులు తీవ్రంగా ఉన్నాయి., అక్కడికి వెళ్ళి పర్యటించేది శ్రీ చవాన్ కాని శ్రీ దేబార్ కాదు.

మహాత్ముడి సిద్ధాంతాలని అనుసరించనివారు వాటిని ప్రచారం చేసి ప్రయోజనం లేదు.

నౌకాలిలో మత కలహాలు రాగానే గాంధిగారు అక్కడికి వెళ్ళారు. వారి వారసులమని చెప్పుకునే వారు ఏమి చేస్తున్నారు?

గాంధివల్ల లాభం పొందిన కొందరు మంత్రి పదవుల కోసం కొట్లాడుకొంటున్నారు, మరికొందరు ప్రదర్శనలో పెట్టిన వస్తుసామగ్రి గురించి పోట్లాడుకుంటున్నారు. ఇద్దరి రెండిటిమీద వాక్కు లేదు.

మనం ఆంధ్రులం

ఇంట గెలిచి రచ్చ గెలవాలని సామెత. కాని ప్రతి ఆంధ్రుడూ ఇంట గెలవకుండా రచ్చ గెలవాలని ఉరకలు వేస్తాడు. (భారత పౌరుని గానే కాక ఆంధ్రునిగా..) 'మనం' 'మనం'గా ఆంధ్రదేశం భారతదేశంలో ప్రధాన అంగంగా ప్రగతి సాధించాలని నా ఆశ.. నా ఆశయం. అందుకే యీ వ్యంగ్య వ్యాసాలు ఆంధ్రలోకానికి సమర్పిస్తున్నాను. ఇప్పటి పరిస్థితులను చూచి యిదేవిధంగా ఉంటే ఇంకా దిగజారిపోతామని. ఆంధ్రత్వం నామరూపాల్లేకుండా పోతుందని నా భయం. ఆ భయమే యీ వ్యాసాలను వ్రాయ పురికొల్పింది.

నా కలం పదునుగా ఉంటే.. నా భాష కటువుగా ఉంటే., నా మాటలు కష్టం కలుగజేస్తే.. అందుకు నిజం చెప్పడమే కారణం. నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది. చేదు మింగగలుగుతే ఆరోగ్యం బాగుంటుంది!

మనలో ఐకమత్యం లేదని.. ఉండాలని, మనం ఆంధ్రులుగా రాణించాలని నా కోరిక.. నా కల. అందుకు మనం మారాలి. అందరం మారాలి. నా ప్రయత్నంలో ఎంతవరకూ కృతకృత్యుడను కాగలనో భవిష్యత్తులోనే తెలియాలి. —రచయిత.

మనం ఆంధ్రులం. కాని ఆ సంగతి నిత్య జీవితంలో చాలవరమే మరిచిపోవడానికి ప్రయతిస్తాం కారణం? అందుకు. "ఆంధ్రులు" అవడమే కారణం. అందులోనే ఉంది మన ప్రత్యేకత! మన ప్రతిభ. ఆంధ్రేతరులతో కలిసి మెలిసి ఉండడం ముదావహమే! కాని తన వ్యక్తిత్వాన్ని, తన ఆంధ్రత్వాన్ని, తనలోని గొప్ప గుణాల్ని..... ఆంధ్రుడుగా తనని తాను ఒకరికి తెలుపుకోడంలో ఎందుకో ప్రతి ప్రవాసాంధ్రుడు సాధారణంగా సిగ్గుపడతాడు. ఉన్నమాటంటే ఉడుక్కోకండి. ప్రవాసంలోనున్న ఆంధ్రుల చరిత్ర చదవండి ....వాళ్ల వ్యవహారాలు కళ్లారా చూడండి. అప్పుడు నిజం బయట పడుతుంది.


ఆంధ్రుల్లో 'రత్నాలు' ఉన్నమాట అందరికీ విశదమే! కాని ఆ రత్నాలు ఇంట రాణించవు. వాటి కాంతి.....వాటి విలువ తోటి ఆంధ్రుడు హర్షించలేడు. మీదు మిక్కిలి అటువంటివారిని దిగలాగడానికే ప్రయత్నిస్తాడు. కారణం.....వూహించుకొండి. కేవలం మత్సరం....తన సోదరుడు బాగుపడితే......పచ్చగావుంటే తోటి ఆంధ్రుడు చూడలేడు. ఆ పచ్చదనాన్ని రూపుమాపే అవకాశమే దొరుకుతే అందుకు సంసిద్ధుడవుతాడు. దీనికే ఆత్మహత్యా ధోరణి అంటారు.

ఆంధ్ర రత్నాల కాంతి, విలువ...ప్రవాసంలోనే..... రాష్ట్రేతరాంధ్రుల మధ్యే గణనకు వస్తాయి. 'ఇంటిబెట్టు మందుకు రాదు' అనే సామెత ఆంధ్రునికి అక్షరాలా వర్తిస్తుంది. ఈ సామెత అందరికీ తెలిసినదే! కాని ఏం లాభం! తాను ఆంధ్రుడుగా ఒకరికి ఎరుకపరచుకోడు. అంతటితో వూరుకుంటే బాగానేవుణ్ను. పైగా తాను ఆంధ్రుడు కానట్టు నటిస్తాడు. ఇంతకంటే వేరేఆత్మవంచనఉంది? కాగా పై రాష్ట్రంలో ఉంటూ ఇంకా తాను ఆంధ్రుడనని ఎందుకు ఎరుకపరచుకోవాలి? అని వాదిస్తాడు. చాలవరకు ఒకరికి తన వ్యక్తిత్వాన్ని బహిర్గతం చెయ్యడు. ఒకవేళ రాష్ట్రేతరులకు ఆసంగతి తెలుస్తే.... తన మనుగడకే దెబ్బ తగులునేమో అని లోలోపల ఏదో భయం. అందుకు ధైర్యం చాలదు. ప్రవాసాంధ్రులు నాతో ఏకీభవిస్తారా?

ప్రవాసాంధ్రుని మనస్తత్వం విచిత్రంగా ఉంటుంది. అందరిలో కలివిడిగా ఉండడం ప్రశంశనీయమే.....కాని ఆవిధంగా ఉంటూ తను ఆంధ్రుడనే మాట ఎందుకు మరచిపో ప్రయత్నించాలి? ఒకరికి తాను తన వ్యక్తిత్వాని, తన జాతిని ఎందుకు సగర్వంగా బాహాటంగా చెప్పుకుందికి సంశయించాలి?

ప్రవాసంలోనున్న యితర రాష్ట్రం వారిని చూడండి. వాళ్ల ఆచారాలు, వాళ్ల దుస్తులు, వాళ్ల పేర్లు, వాళ్ల భాషాభిమానము, వాళ్ల పూజలు ఒక్క నాటికి మరుస్తారా? బెంగాలీలు, తమిళులు, బీహారీలు, ఒరియాలు, కన్నడులు, మళయాళీలు, మహారాష్ట్రులు ఏ ఒక్కరినైనా తీసుకొండి. ప్రవాసంలోనున్నామని వారిలో ఇంకా ఐకమత్యం.....ఒకరంటే ఇంకొకరికి ఆదరణ, ప్రేమ, తనవాడనే ఆకర్షణ ఉంటాయి. ఆంధ్రుల్లోనో? ప్రప్రథమంగా ప్రవాసంలోనున్న ఆంధ్రులను పోల్చుకోడం కష్టం. బెంగాలులోనున్న ఆంధ్రుడు బెంగాలీతప్ప మరొక భాష మాట్లాడడు. అదేమాదిరిగ పై రాష్ట్రాలలోనున్న ఆంధ్రుడుఅక్కడి వారి భాషనే కాకుండా ఆచార వ్యవహారాలన్నిటిలోను కలిసిపోయి వాళ్లలో ఒకడుగా తయారవుతాడు. సోదరులతో ఒక భారత పౌరునిగా....ఉండడం వాంఛనీయమే. కాని తన భాష మరచి, వ్యక్తిత్వాన్ని మరచి ఆచార వ్యవహారాలు మరచి.....ఒకరితో పూర్తిగా కలిసిపోవడం.....అవకాశం ఉంటే వాళ్ల అమ్మాయిలను పెండ్లాడడము, అన్ని విషయాల్లోనూ స్వాభిమానముచంపుకొని..., వ్యక్తిత్వాన్ని కోలుపోయి...అక్కడి వారితో ఐక్యం అవడం శోచనీయమైన విషయం. ఈ సత్యం ప్రవాసాంధ్రులకు ఏ నాటికి

(64 వ పేజీ చూడండి)



యూవార్ అబ్బాస్ సినిమాలు



యూవార్ అబ్బాస్.

"మన ఫీచర్ ఫిల్ములు దిక్కుమాలినవి కాని మన డాక్యుమెంటరీలు కొన్ని చాలా బాగుంటాయి. ఉదాహరణకి ఋషీకేశ్ మీద యూవార్ అబ్బాస్ తీసిన ఫిల్ములు...'

ఇలాగ రాశాడు ప్రముఖ రచయిత ఖుష్వంత్‌సింగ్ ఇటీవలే ఇలస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియాలో. దీనివల్ల మనకి తెలిసేది తక్కువ! బాగున్నాయంటే చాలదు, ఎందుకో రాస్తే బాగుండేది...

అసలు అబ్బాస్ సినిమాలు చూసే అవకాశాలు టెలివిషన్ చూసేవారికి మాత్రమే కలుగుతోందనవచ్చు. అతను తీసే డాక్యుమెంటరీలు ఎక్కువగా టెలివిషన్‌కోసం తీసినవే.

ఢిల్లీలో మా అదృష్టం కొద్దీ కొందరు కలిసి అతని సినిమాలని తెర మీదే వేయించారు. వేయిస్తున్నారు కూడా...

ఇంతదాకా భారతదేశం గురించి యూవార్ అబ్బాస్ 14 సినిమాలు తీశాడు. వీటిలో 8 దాకా ఋషీకేశానికి సంబంధించినవే! ఈ ఎనిమిదీ కలిసి తెరమీద వేస్తే నాలుగు గంటలకన్నా పట్టవు. అన్నీ రంగుల-సినిమాలే.

ఇండియా! మయిఇండియా!

ఇరవయిఒక్కసంవత్సరాల క్రితం యూవార్ అబ్బాస్ భారతదేశం వదిలి ఇంగ్లాండు వెళ్ళిపోయాడు. అక్కడ 'ఇండియా! మయిఇండియా!' అనే సినిమా తీసి ఎంతో కీర్తి సంపాదించుకున్నాడు. 1968 లో ఇండియాకి తిరిగివచ్చేసి ఈ దేశానికి సంబంధించిన సినిమాలు 13 తీశాడు. 13 చిత్రాలలో 13 ప్రత్యేకమయిన 'ముఖాలు' చూపించాడు...

ఢిల్లీలో విగ్గగావే ఏమి సినిమా తీద్దామా అనుకుంటూ ఉంటే ఒక టోంవాలా కనిపించాడు. అతనిమీద ఒక బొమ్మ తీశాడు. ఇంకా 12 తియ్యాలి, అనుకున్నాడు.

తర్వాతి చిత్రం సంగతి? ఎవరో, 'ఋషీకేశం వెళ్ళు,' అన్నారుట. అక్కడ బీటిల్స్, మియాఫెరోవంటి సినిమానటి, మహర్షి మహేష్ యోగి, అతని ఆధునిక ఆశ్రమం ఇవన్నీ ఉన్నాయికదా — అన్నారుట.

అబ్బాస్ అంతపనీ చేశాడు. ఎనిమిది సినిమాలు తయారయ్యాయి. అన్నీ విశేషమయినవే.

మరో ప్రపంచం

'ఋషీకేశం సరికొత్త ప్రపంచం!' అంటారు అబ్బాస్ గర్వంగా. తిక్క మనుషులు, అపోహలవల్ల బాధలకి లోనయినవారు వగయిరా, వగయిరా... 'అక్కడ నేను చూసి కొందరు వివిధ జాతులవాళ్ళని, (అంటే వివిధ దేశాల వారిని) మరెక్కడా చూడలేదు...'

అతను తీసిన ఋషీకేశం సినిమాలు చూస్తే ఈ సంగతి తెలుస్తుంది.

'నా సినిమాలు డాక్యుమెంటరీలు కావు; అసలయిన నిజజీవితానికి సంబంధించినవి' అని కూడా అంటాడు అబ్బాస్. వాటితో అతను చూపించేది జీవితానికే అతీతమయిన విషయాలేమో అనిపిస్తుంది చూసిన తర్వాత మనకి.

మహర్షి మహేష్ యోగిని గురించిన సినిమా చాలా బాగుంటుంది. మహర్షి ఒకప్పుడు రసాయన శాస్త్రం చదివేవాడు. ఇప్పుడు గడ్డం పెంచి, జెట్ విమానాలు ఎక్కి వెడుతూ వుంటాడు. ప్రపంచంలో ఎందరో డబ్బున్నవారు, మనశ్శాంతి లేనివారు ఆయనకోసం వెతుక్కుంటూ వస్తారు. ఈయనని గురించి అబ్బాస్ తీసిన సినిమాని కొంత వర్ణిస్తాను.

—ముందు మహర్షి ఆశ్రమం... అంతా అత్యయిశ్వర్యవంతంగా కనిపిస్తుంది...అక్కడే ఒక హెలికాప్టర్ దిగేందుకు చిన్న ప్లాట్‌ఫారమ్...దానిమీదని దిగుతున్న హెలికాప్టర్...అందులో నుంచి నవ్వుతూ దిగుతున్న సాధువు... ఆయనే జెట్ యుగం యోగి మహర్షి మహేష్...ఆయనకి స్వాగతం చెప్పేందుకు గుమిగూడే భక్తులు...బీటిల్ జార్జ్ హారిసన్...ఒక పొడుగాటి మనిషి...అతనే అబ్బాస్...చేతిలో మయిక్రోఫోన్...

అలవాటు

—ఇది అబ్బాస్‌కి అలవాటు. తన సినిమా ప్రతిదాంట్లోనూ కనిపిస్తాడు. అతనొక విలేఖరి. ఎప్పుడూ ఎవరినో, ఏదో అడుగుతూ ఉంటాడు; కొత్త సంగతులు తెలుపుతూ ఉంటాడు...

'పాశ్చాత్య దేశాలలో మీ తత్వబోధనలకి ఉన్నంత కీర్తి ఇక్కడ లేదేమిటి?' అని మహర్షిని అడగగా అతను చిరు

'ఇండియాలోకెల్లా గొప్ప దర్శక నిర్మాత'-కుష్వంత్ సింగ్

నవ్వుతో—

—'భారతీయులకి కొత్త అంత త్వరగా వింత కాదు. పాశ్చాత్యదేశాలలో కొత్తవాటిని వెంటనే తెలుసుకుంటారు. ఏదయినా వారికి నచ్చితే చాలు తాము అనుసరిస్తారు. ఇది భారతదేశంలో లేదు కదా...'

మహర్షి శిష్యులతో అమెరికన్ అంత రిక్ష శాస్త్రజ్ఞుడు ఒకతను. 'మీరిక్కడికి ఎందుకు వచ్చారు?' అని అబ్బాస్ అడుగుతాడు.

—అక్కడ జీవితం హడావుడి ఎక్కువ. కొంత శాంతికోసం. ఇక్కడికి రావటం జరిగింది.

—'ఇక్కడ బాగుందా?'

—'బాగుంది.'

'—జీవితంలో ఏదయినా లోటు కని పించి ఋషీకేశానికి వచ్చారా?'

—'అదేమీ లేదు, ఊరికేనే వచ్చాను, అంతే...'

* * *

తక్కువ ఏడు చిత్రాలలోనూ రెండే ఋషికేశంలో ఉండే భారతీయులకి సంబంధించినవి. ఒకటి స్వామి చిన్మయానంద గురించినది, రెండవది ఋషికేశంలో ఉండే ఒక వైద్యురాలిది. ఈమె ఋషికేశంలో కంటిజబ్బులు ఉన్నవారికి చికిత్సలు చేస్తూ ఉంటుంది. ఎంతో కృషి చేస్తున్నది...

సేవానంద

—ఆయిరీన్ హారిస్ పది సంవత్సరాల క్రితం భారతదేశానికి వచ్చి సన్యాసం పుచ్చుకుంది. ఆమె 'సేవానంద' అనే పేరు పుచ్చుకుంది. రోజాపువ్వులు సేకరించి, గుడిలో అలంకరిస్తూ ఉంటుంది.

—ఆమె సన్యాసం ఎందుకు పుచ్చుకుంది? నిండుజీవితం గడిపింది. పిల్లలు పుట్టారు. భర్త మంచివాడు, కొంత కాలందాకా...ఏదో చెడింది. ఆమె వచ్చేసింది...

స్వామి కరుణానంద ఆస్ట్రేలియా నుంచి వచ్చాడు. ఒకప్పుడు నృత్యం చేసేవాడు, అందగాడు. ముందు బొంబాయికి వచ్చాడు. తర్వాత అక్కడినుంచి ఋషీకేశానికి— 1200 మయిళ్ళు— నడిచి వెళ్ళాడు. ముందు స్వామి శివానంద ఆశ్రమంలో చేశాడు. ప్రస్తుతం హఠయోగం నేర్పటంలో మునిగి ఉన్నాడు.

కొందరు పెద్ద మానసికమయిన లోటు లేకపోయినా వస్తారు. జూడీ అనే ఇస్రాయిలీ అమ్మాయి, 'దయానంద' అనే ఫ్రెంచి అబ్బాయి కేవలం భారతదేశం గురించి తెలుసుకుందామనీ, యోగాసనాలు నేర్చుకుందామనీ వచ్చారు. 'జూడీ ఎండ్ దయానంద' అనే సినిమావారిని గురించి తీసినది.

దక్షిణ ఆఫ్రికాకి చెందిన 'జోసెలిన్ బాస్టన్' కూడా ఇటువంటి మనిషే. జోసెలిన్ 26 ఏళ్ళ యువతి. ఆమె 'అభిమానులకి' కొరత లేదు. కాని, 'ఇప్పుడు' ఆమె తన భవిష్యత్తుని గురించి ఆలోచిస్తోంది. పెళ్ళి, సంసారం మొదలయినవాటిని గురించి. వీటిని గురించి ఒక నిర్ణయానికి రావాలంటే ప్రశాంతమయిన వాతావరణం అవసరం. భారతదేశాన్ని వర్ణిస్తూ ఒక పుస్తకం చదివింది. ఇక్కడికి వచ్చేసింది.

—'ఋషీకేశంలో నేర్చుకున్నదంతా మీరు ఎలాగ ఉపయోగిస్తారు?' అని అడుగుతాడు అబ్బాస్ ఆమెని.

—'ఇక్కడ నేర్చుకున్నదానిని అక్కడి వారికి నేర్పుతాను' అంటుంది జోసెలిన్.

—'మీకు ఈ దేశంలో చనిపోవాలని ఉందా?' మరొక ప్రశ్న.

—'లేదు! భారతదేశం అంటే నాకు ఇష్టం, కాని నా దేశానికి వెళ్ళిపోతాను. అక్కడ జాతి విచక్షణ ఉంది. అది వేరే విషయం. మావాళ్ళంతా అక్కడే ఉన్నారు వాళ్ళని చూడకుండా ఉండలేముకదా?

చర్ఖిహారీ

అబ్బాస్ పుట్టిన ఊరి పేరు చర్ఖిహారీ. అది ఉత్తరప్రదేశ్లో ఉంది. అతని వయస్సు 49 సంవత్సరాలు. 1943 లో కలకత్తాలో సైనిక ఫిలిమ్ శాఖలో కెమెరామాన్గా చేశాడు. 1950 లో బి. బి. సి. లో చేరాడు. లండన్లో 15 సంవత్సరాలు పనిచేశాడు. ఆ తర్వాత తన స్వంతకంపెనీ పెట్టాడు...


అబ్బాస్ మహమ్మదీయుడు. కాని, అతను ముందు భారతీయుడు తర్వాత అన్నీను.

ప్రస్తుత అతను గంగానదీతీరం వెంబడే నివసించేవారిని గురించిన పెద్ద సినిమా ఒకటి తీస్తున్నాడు. అబ్బాస్ దానిని బి. బి. సి. తరఫున తీస్తున్నాడు. దానిని భారతదేశంలో ప్రదర్శిస్తారా?

'ఏమో!' ఇక్కడ 'ఇండియా! మయి ఇండియా!' ఇంతదాకా చూపించలేదు!

మహాత్ముడి మీద ఒక సినిమా తియ్యాలని అబ్బాస్ అనుకుంటున్నాడు. దానికి ఆధారంగా ఏదో ఒక్క జీవిత చరిత్రని ఎన్నుకుంటాడో తెలియదు కాని 'జాతిపిత'ని గురించి అతను మంచి సినిమా తియ్యకపోతే ఎవరు తీస్తారు?!

—తిరుమల్ల వెంకటనారాయణ



స్వామి సేవానంద భారతదేశంలో పుట్టలేదు, పెరగలేదు కాని ఇప్పుడు ఆమె సంతతికోరు చేరుకుంది



(గత సంచిక తరువాయి)

విక్రమార్కుడు మళ్ళీ బేతాళుణ్ని పట్టుకొని భుజం మీద వేసుకొని నడక ప్రారంభించాడు. బేతాళుడు రాజుతో 'రాజా మరొక కథ విను' అంటూ ఇలా అన్నాడు.


పూర్వం రూపకమనే నగరాన్ని యశోధనుడనే రాజు పాలించేవాడు. అతని కీర్తివల్ల మాంధాత, రాముడు, నహుషుడు వంటి మహాపురుషులను జనం మరచి పోయారు.

ఒకనాడు యశోధనుని ఆస్థానానికి వర్తకుడొకడు వచ్చి, భయంతో 'దేవా, నాకొక కన్యారత్నం ఉంది. దానికి అర్హులు తమరే' అని విన్నవించాడు,

రాజు ఆ మాటలు విని ఆ కన్యారత్నాన్ని చూడడానికి బ్రాహ్మణులను పంపాడు. బ్రాహ్మణులు వెళ్ళి ఆమెను చూచారు. ఆమె పేరు ఉన్మాదిని. ఆమెను చూడగానే బ్రాహ్మణులు కూడా ఉన్మత్తులయి పోయారు, ఆ రూపవిశేషానికి. 'వెర్రెత్తించే ఈ కన్యను రాజు చూచి పెళ్ళాడాడా ప్రజాకార్యాలన్ని మానుకొని, రాగంతో చచ్చిపోతాడు.' అని బ్రాహ్మణులు ఆలోచించారు. రాజు వద్దకు తిరిగి వచ్చి, 'మహారాజా, ఆమె లక్షణాలు మంచివికావు.' అని మనవి చేశారు.


రాజు ఆ మాటలు విన్నాడు. ఆ కన్యపై అనాదరం కలిగింది. తనకు తగినది కాదనుకొని ఆమెపై కోరికనే మానుకొన్నాడు. వర్తకుడు, ఆమెను ఆ రాజు సేనాపతికి యిచ్చాడు.

ఇలా ఉండగా ఒకమారు వసంత ఋతువు వచ్చింది. మదించిన తుమ్మెదలు ఝుమ్మని ఝుంకారం చేస్తూ, తిరిగాయి. పూవులు వికసించి దిక్కులు తెల్లగా అయ్యాయి. కోకిలలు ఆలపించాయి. దిక్కులు మకరందంతో పచ్చబారాయి. మలయమారుతాలు వీచడంవల్ల కుంకుమ పూవు పుప్పొడి పైన పడడంవల్ల ఎర్రటి గంధం పూసుకొన్నట్టు కనిపించింది. రాజు గజేంద్రమనే కొండను అధిరోహించాడు, చంపక కుసుమహారాలు ఉష్ణీషానికి చుట్టుకున్నాడు. అశోక మాలికలలాగా, కుంకుమపూవు చందనం అలదుకొన్నాడు



దగ్గు, జలుబులు మిమ్ములను బలహీనపరుస్తాయి. ఇతర జబ్బులకు అవకాశము ఇస్తాయి

వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగి బలంగా, ఆరోగ్యంగా ఉండండి



దగ్గు జలుబులు రోగ నిరోధక శక్తిని తగ్గించి, మిమ్ములను బలహీనపరచి, మీకు ఇతర జబ్బులు వచ్చే అవకాశాన్ని కలుగచేస్తాయి. ఎఱ్ఱ లేబెల్ ఉన్న వాటర్‌బరీస్ కాంపౌండ్ క్రమంగా తీసుకోండి. ఎఱ్ఱ లేబెల్ ఉన్న వాటర్‌బరీస్‌లో గల టానిక్ పదార్థములు పోయిన బలమును తిరిగి ఇచ్చి, ఆకలిని పుట్టించి, రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. దానిలో ఉన్న 'క్రియోసోట్' మరియు 'గయాకోల్' దగ్గు, జలుబులనుండి వెంటనే ఉపశమనమును ఇస్తాయి. ఈ కారణాలవల్లనే ఎఱ్ఱ లేబెల్ ఉన్న వాటర్‌బరీస్ బలమును, ఆరోగ్యమును కాపాడుటలో పాటిలేనిది.

వాటర్‌బరీస్ కాంపౌండ్ అధికంగా నమ్మబడిన టానిక్

వార్నర్ - లాంబర్ట్ యొక్క నాణ్యమైన తయారీ

[illegible]

ఉన్నాడు. వసంతోత్సవం చూడటానికి ఉద్యానవనమంతా సంచారం చేశాడు. ఆయన సౌందర్యానికి స్త్రీలు ఆశ్చర్యపడి మన్మథుడే వచ్చాడా, అని అనుమానించారు.

ఆ సమయంలో ఉన్మాదిని, 'రాజు నన్ను దుర్లక్షణ అని వదిలిపెట్టాడు గదా, నా సౌందర్యం రాజుకు చూపుతాను' అనుకొని, తన మేడమీదికి వచ్చింది. నేత్ర కాంతులతో మోసులెత్తినట్లు, చేతులతో చిగురుటాకులు పుట్టినట్లు, మంద హాసంతో పుష్పించినట్టు ఉన్న ఉన్మాదిని, మూర్తీభవించిన వసంతలక్ష్మిలాగ కనిపించింది. ఆమె శరీరకాంతి అనే సాగరంలో ఆమె ధరించిన ముత్యాలదండల కాంతులు నురగలులాగ కనిపించాయి. ఆమె కడగంటి చూపుల నల్లని కాంతులు ఆ కంటి సముద్రంలో యమునా సంగమ భ్రాంతిని కలిగించాయి. దొండపండువంటి పెదవు లనే చిగురుటాకులు, కదలాడుతున్న కన్ను లనే తుమ్మెదలు, కమ్మని వాసనలీనే మందహాసమనే కెసరాలు — వీటితో ఆమె ముఖం అచ్చంగా కమలమే అయింది.

రాజు ఆమెను, చంద్రవదనను, మన్మథుని ఉద్యానానికి వెన్నెలవంటి దానిని చూశాడు.

'అయ్యో! మోసపోయాను!' అని పరితాప పడ్డాడు. రాజధానికి తిరిగివచ్చాడు.

స్మరజ్వరం చండప్రచండంగా ముంచుకొని వచ్చింది. ఉద్యానాలు తిరిగాడు. నడబావులలో విహరించాడు. మేడలమీద వెన్నెలలో తిష్ఠవేశాడు. మనస్సు కుదుట పడలేదు. 'తాము నీతికోవిదులమనుకొని ఉన్మాదిని దుర్లక్షణ అని నాతో చెప్పిన దుష్టులైన బ్రాహ్మణులు నా పట్టణం నుంచి వెళ్ళిపోవాలి' అని ఉత్తరువు చేశాడు.

తాపం చల్లారలేదు. అరటాకుల పక్కలమీద పడుకున్నాడు. చందన సలిలం ధారాపాతంగా కురిపించుకున్నాడు. వైద్యులు ఏన్నో మందులిస్తూ సేవచేశారు. కాని, ఆయన తాపమేమిటో వారికి తెలియలేదు, శమించలేదు. ఇంతకూ స్మరజ్వరానికి చికిత్స దయితాలింగనామృతమే కదా!

[illegible]

బృహత్కథామంజరి

విరాజుడనేవాడు ఉన్నాడు. మాటల సందర్భంలో రాజు అతనితో అన్నాడు: సఖే, సేనాపతి భార్య మహాసుందరి. ఆమె లేక పోతే నా ప్రాణాలు ఎక్కడికో లేచి పోతున్నాయి. ఆమె ముఖం యౌవనానికి ఉదయచంద్రుడు. కన్నులకు అది లావణ్య రసామృత తరంగితం. దానిని ధన్యులయిన వారే చూస్తారు. అయితే, నేను రాజును. పరదార సంగమం నాకు మంచిదికాదు. మూఢులయిన రాజులు చేసే తప్పిదాలు మరణానికి కారణమవుతాయి. అందువల్ల ఆమెను పిలుచుకొని రమ్మని అనలేక పోతున్నాను' అంటూ, పెద్దగా వేడి నిట్టూర్పులు విడిచాడు. మరింతగా కృశించిపోయాడు.

మరునాటిదినం ఈ సంగతి సేనాపతికి తెలిసింది. అతని పేరు బలధరుడు. రాజు సన్నిధానానికి వచ్చాడు; నమస్కరించి విన్నవించాడు :...

'దేవ, సర్వరత్నాలకు ఆశ్రయం కాదగినవారు మీరే. ఉత్తమ లలనా రత్నమయిన ఉన్మాదిని మీరు స్వీకరించండి.'

వసుధాధిపుడు తన సేనాపతి మాటలు విని నవ్వి, ఇలా అన్నాడు: 'సేనాపతీ, నీవు నా భక్తుడయినప్పటికీ, భృత్యుడివి.

వస్తువులూ, వస్త్రరవాలూ, మొదలైనవి ముక్కిపోకుండా ఉండాలంటే ఒక్కవేపు వేయించి డబ్బాలో పోసుకోవాలి.

* * *

ఎక్కువ బియ్యం కొని పెట్టుకునే వారు బియ్యం తుట్టులు కట్టకుండా వేపాకు, పసుపు కొమ్ములు చితక్కొట్టి బియ్యంలో వడేస్తే వాలు — బియ్యం బాగుంటాయి.

* * *

ఆవిరిమీద వండితే లోపలి గిన్నె, గిన్నెకూడా నల్లపడతాయి. అలా కాకుండా ఉండాలంటే పై గిన్నె నీళ్లలో కాస్త పసరు చింతపండు వదియం. గిన్నెలు రంగుమారవు.

[illegible] హితం చెప్పడంలేదు. ఈ లోకం వెలుగులేనిది; చీకటినే చూస్తుంది. కలి కర్దమ సంకులమయింది. సాధు శీలులయిన రాజుల చరితంవల్లనే ఈ లోకానికి వెలుగు. నేను రాజును. దండధారి పదవిలో వున్నాను. ఘోరమయిన అవినీతి ఆవరించిన వ్యసనాన్ని, పరదారా గ్రహణమనే వ్యసనాన్ని ఎలా పొందుతాను? మంచి కులంలో పుట్టాను. మంచిగుణాలు కలవాడిని. ధర్మమంటేనూ, కీర్తి అంటేనూ ఆదరం వుంది. ఇలాంటి నాకు పరదారల పై బుద్ధి మంచిదికాదు.'

రాజు ఇలా అనగా, సేనాపతి మళ్ళీ విన్నవించాడు: 'దేవ, ఉన్మాదినిని దేవాలయంలో నర్తకిని చేస్తాను. దేవదాసిని స్వీకరించడం దోషంకాదు. కనుక స్వీకరించు...'

సేనాపతి ఇలా పట్టుపట్టి ప్రార్థించాడు. రాజుకు కోపంవచ్చింది. సేనాపతిని కసిరి పంపివేశాడు. సేనాపతి వెళ్ళిపోయాడు. రాజు ఆ ఉన్మాదినినే స్మరిస్తూ, ప్రాణాలు వదిలాడు. రాజు మరణించగా, సేనాపతి శోక విహ్వలుడై, అగ్నిప్రవేశం చేసి మరణించాడు. నిజమైన భక్తి వివరించనలవి తెలియదు.

బేతాళుడు ఈ కథ చెప్పి 'రాజా, సేనాని భూమిపాలులలో ఎవరు గొప్పవాడు?' అని ప్రశ్నించాడు.

విక్రమసేనుడు ఇలా అన్నాడు : 'భృత్యుల స్వామి భక్తిలో ఆశ్చర్యమేముంది? రాజే గొప్పవాడు. ప్రాణాలు వదిలాడేకాని ధర్మాన్ని వదలలేదు. రాజులు మదంతో కనులు మూతలుపడిన ఏనుగుల లాగ వినోదంతో కనులు మూసుకొని, ఎవరు చెప్పినా వినరు; చూడరు. స్త్రీలు సహ్యాంతో ఉంటారని, మహాత్ములు చెడుపని చేస్తారని చెప్పగలమా? అలాగే రాజులకు వివేకం ఉంటుందని ఎవరు అనుకోగలరు?'

రాజు మాటలు వింటూనే వేతాళుడు ఎగిరి శింశుపా వృక్షం అందుకున్నాడు. రాజు మళ్ళీ అతనిని పట్టుకొని పయనమయ్యాడు.

(ఇంకా ఉంది)

ఈ వారం విపరీతం

ఫాలాక్షుడు

అడవి ఏనుగు ఆగడం


ఎరుకండం అనే గ్రామానికి చెందిన పళనియమ్మ అనే ఆమె 11 ఏళ్ళ కూతురు అంగమ్మతో కట్టెలు తేడానికి అడవికి వెళ్ళిందట. కట్టెలు ఏరుతుండగా ఓ అడవి ఏనుగ ఘీంకరిస్తూ వచ్చి అంగమ్మను తొండానికి చుట్టి పైకెత్తిందట. కూతుర్ని రక్షించుకోవాలని ఆత్రంతో పళనియమ్మ ఆ ఏనుగు దగ్గరకు వెళ్ళేసరికి ఏనుగు ఆమెను, ఆమె కూతుర్నీ క్రిందపడేసి, కాళ్ళతో పచ్చడి, పచ్చడిగా తొక్కి చంపేసిందట.

* * *

అరూర్ తాలూకా మట్టాం కురిచ్చి గ్రామంలో మారియప్పన్ అనే ఆయన తన ఆవు కనబడ్డం లేదని, అది మాయమవడానికి పచ్చముత్తే కారణం అని తీర్మానించాడట. దాంతో అతని భార్యకుందియమ్మ మరొకద్దరి సహాయంతో పచ్చముత్తుని పట్టుకుని తాళ్ళతో కట్టేసి, అతని కుడి చేతికి కిరసనాయిలు గుడ్డ చుట్టి, నిప్పంటించిందట. అతని ఆర్తనాదాలు విని చుట్టుపక్కల వాళ్ళు అతన్ని విడిపించారట. పట్నం కోర్టు ఆ ముగ్గురికీ ఏడాది శిక్ష విధించింది.

తండ్రి తల పగుల గొట్టిన తనయుడు

కుళత్తింపాది అనే గ్రామంలో త్రాగుడు వ్యసనానికి బానిసయిన నటేశన్ అనే ఒకతను తన భార్యతో తెగతెంపులు చేసుకున్నాడట ఇరవై సంరాల క్రితం. ఆమె పిల్లలతో సహా పుట్టింట్లోనే వుంటోందట. ఈ పద్ధతి మంచిదికాదని నటేశన్ అన్నగారు రాజీకుదిర్చి మరదల్ని కాపురానికి తీసుకొచ్చేశాడట. దాంతో మళ్ళీ నటేశన్‌కి చేతినిండా, నోటినిండా పని ప్రారంభమయిందట. ఇదంతాచూసి చిరాకువేసిన తంగవేలు తనతండ్రి నటేశన్ నిద్రపోతుండగా పెద్ద బండరాయితో తలపగలకొట్టాడట.



సత్రంలో భార్యాభర్తల శవాలు

ఉప్పర్ల [ఆంధ్ర] నుంచి తిరుపతిస్వామి దర్శనానికి వీరయ్య అనే అతను భార్యాసమేతంగా వచ్చి సత్రంలో దిగాడట. దిగిన మర్నాడువారి సామానులు రూములో వారిరువురూ చచ్చిపడున్నారట. వారు ఆత్మహత్య చేసుకున్నారా! కుంటే ఎందుకు అనే విషయాలు పరిశోధిస్తున్నారు.

జీవితం పై రోత ఆత్మహత్య

కావేరీపాక్కం అనే వూళ్లో పోలీసుశాఖ నుంచి రిటైరయిన పొసన్‌నాయకర్ అనే ఆయనభార్య 60 ఏళ్ళదట | కాలవలో జారి పడి, కాలువిరగ్గొట్టుకుందట. తల్లి సహాయంగా వుంటుంద కూతుర్ని పిలుచుక రావడానికి పొసన్‌నాయకర్ చెంగల్పట్టు వెళ్ళేసరికిఅతని భార్య తన జీవితంమీద రోసి, నెత్తిమీద కిరసనాయిలు పోసు నిప్పంటించుకు కాలి చనిపోయిందట.

* * *

తన వ్యాధి చూపించుకోడానికి వేలూరు వెళ్ళిన సుబ్రహ్మణ్య గవుండర్ ఆ వూళ్ళో వున్న తన చెల్లెలింట్లో దిగాడట. నాల్రోజులుండేసరికి తన చెల్లెలి ప్రవర్తన అతనికి నచ్చలేదట. మరిది కూడా భార్యను మందలించక, ఆమె ప్రవర్తననే బలపరచడం చూసి, సుబ్రహ్మణ్యగవుండర్‌కి ఒళ్ళుమండి, నాలుగేళ్ళ క్రితం తను అప్పిచ్చిన వెయ్యి రూపాయలు మరిదిని యివ్వమనేసరికి అతను నవ్వి, "నువ్వు నాకెప్పుడిచ్చావ్" అన్నాడట. దాంతో సుబ్రహ్మణ్య గవుండర్ వుద్రేకం ఎక్కువై తన చెల్లెలి మొగుడును ఎలాగయినా చంపాలని నిర్ణయించుకున్నాడట. చెల్లెలు పక్షి తన పుట్టింటికి వెళ్ళిన సమయంలో మరిది హాయిగా నిద్రపోతుండడం చూసి పెట్టి అతని తల బండరాయితో చితక్కొట్టి చంపేశాడట. కపాలం పగిలి శంకరగవుండర్ విలవిల్లాడి, తన్నుకుని, చనిపోయాడట. ఆనక సుబ్రహ్మణ్యం గవుండర్ యింటికి తాళంవేసి, నేరుగా పోలీసుస్టేషనుకు వెళ్ళి విషయం చెప్పి లొంగిపోయాడట.

120 ఏళ్లు బ్రతికిన చౌకీదారు

అస్సాం కరీమ్‌గంజ్ టీ ఎస్టేటు తోటలో చౌకీదారుగా పనిచేస్తున్న అజిగిర్ అనే వృద్ధుడు తన 120 ఏట చనిపోయాడట. ఆయన చనిపోడానికి ఆరునెలల ముందు ఉద్యోగానికి రాజీనామా యిచ్చాడట.

* * *


అచ్చమంగళం అనే వూళ్లో 25 ఏళ్ల మునియమ్మ తన భర్తతో కాపురంగానీ, తన భర్తగానీ నచ్చక వివాహమైన రేపే పుట్టింటికెళ్ళిపోయిందట. కానీ, ఆమె తండ్రి అది మంచిపని కాదని వారించి, భర్త యింటికి వెళ్ళమనేసరికి ఆమె ఉరిపోసుకుని చనిపోయిందట.

* * *

ఢిల్లీ వెల్లింగ్టన్ ఆసుపత్రిలో పని చేస్తున్న ఓ డాక్టరుగారు తన వివాహానికని బోలెడు మంది స్నేహితులతో తరలి వారణాసి వెళ్ళాడట. వారణాసిలో ఆయన తండ్రి వ్యాపారిట. ఆయన కోరే గొంతెమ్మ కోరికలకు తలఒగ్గలేక వధువుతండ్రి వప్పుకోక పోయేసరికి, కట్నాలకానుకల పేచీతో లగ్నం క్షణం ముందు పెళ్ళి ఆగిపోయిందట. దాంతో డాక్టరుగారు బృందంతో సహా తిరిగి తిరిగి వెళ్ళిపోయారట. కట్నాలు నిషేధంలేదు! సో వాట్ స్వతంత్ర భారతదేశంకాదూ మరి!

పోలీసు పావురాలు

ఒరిస్సాలో పోలీసుశాఖ తమ శాఖ సమాచారాలను దూర, సుదూర ప్రాంతాలకు చేరవేయడానికి పావురాలను వుపయోగిస్తున్నారట. 35 చోట్ల ప్రవేశపెట్టిన యీ పద్ధతిలో 1322 పావురాళ్ళు వున్నాయట. పోయినేడు లెక్కల ప్రకారం అవి 12386 వార్తల వుత్తరాలను చేరవేశాయట. కాదా మరి! వార్తలను, ప్రేమలేఖలను చేరవేయడంలో పక్షులు అనాదిగా గొప్పవే!



కూరలూ గుణాలూ

[కాయగూరలు, ఆకుకూరలు, దుంపకూరలు ఎలా, ఎన్ని రకాలుగా వండాలో తెలిసిన వారందరికీ వాటి వలన శరీరానికి జరిగే మంచి చెడ్డలని గురించి తెలియకపోవచ్చు. ఈ సమాచార సేకరణ కర్త శ్రీ ఆకుండి నారాయణమూర్తి ప్రాచీన ఆయుర్వేద గ్రంథాలయిన ధన్వంతరి, షడ్రస నిఘంటువు, శ్రీ కృష్ణీయము, ద్రవ్యరత్నమాల, ద్రవ్యగుణ రత్నావళి, వస్తుగుణ రత్నకోశము, వస్తుగుణదీపిక మొదలగు వాటినుంచి సేకరించారు.

కొన్నివారాల పాటు వరుసగా ప్రచురింపబడే ఈ శీర్షిక పాఠకులకి ఆసక్తిదాయకంగా, ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాము.] —సం॥

వంకాయ

మంచి ధనిగా వుండే కూరలలో మయిజరోది. యిదొకటి. దీన్ని అనేక రకాలుగా వండుతారు. ఎలా వండినా బాగానే వుంటుంది. దీన్ని ఎన్ని రకాలుగా వండుతారో, ఎలా వండుతారో తెలిసిన వాళ్ళందరికీ—యిది మన శరీరానికి చేసే మంచి చెడ్డలేవిటో తెలియక పోవచ్చు.

మనం తినే ప్రతి పదార్థం మన శరీరతత్వాన్నిబట్టి మనకి మంచి చేస్తుందో, చెడుగు చేస్తుందో తెలుసుకోడం చాలా అవసరం.

వంకాయ వేడిచేసి అర్పుతుంది. ఆకల్ని కలిగిస్తుంది. కళ్ళకు చలవ చేస్తుంది. మద్దమ్ము తొలగిస్తుంది. రసదోషాన్ని విరుస్తుంది.

వంకాయ లేతదయి నట్లయితే వీర్యాన్ని వృద్ధిపొందిస్తుంది. అంతే కాక చలవ చేసి చిక్కబరుస్తుంది కూడాను!...జఠరదీప్తి నిస్తుంది. రక్తాన్ని వృద్ధిపొందిస్తుంది. కఫాన్ని, వాతాన్ని, నేత్రరోగాన్ని తగ్గించడానికి తోడ్పడుతుంది. ఇది పథ్య

మంచి ప్రక్కనే నింతో కొంత పరిమాణంలో చేదుగుకూడా వుండడం సహజమే కదా!...అలాగే వంకాయ మన శరీరానికి చేసే మంచితోపాటు కొంత చెడుగునుకూడా చేస్తుంది.

ఇది శీత పైత్యాన్ని కలుగజేస్తుంది శ్లేష్మాన్ని వృద్ధిపొందిస్తుంది. కడుపులో క్రిములు పుట్టిస్తుంది. దురదల్ని కలుగజేస్తుంది. ప్రక్కటెముకలలో నొప్పి పుట్టిస్తుంది. లివర్, స్ప్లీన్‌లను కొంతవరకూ పాడు చేస్తుంది. ముదిరిన వంకాయ వాత పిత్త శ్లేష్మాలను వృద్ధిపొందిస్తుంది. ఇది అపథ్యకరమైనది.

ఆయితే ఈ దుర్గుణాలకు విరుగుళ్ళుకూడా వున్నాయి. వంకాయ కూరలో గరమసాలా వేసి వండుతారు. ఎందుకో తెలుసా?...వంకాయయొక్క దుర్గుణాలకు గరమసాలా విరుగుడు గనక!...అలాగే అల్లం, నెయ్యి, ఆవగుండ, మాంసము కూడా విరుగుళ్ళే!...

(సేకరణ:—ఆకుండి నారాయణమూర్తి.)

దారుణ హింసాకాండ

పాలఘాటుకు చెందిన పాల్ కెన్నెల్ అనేవారికి శరీరం గగుర్పొడిచే భయంకర దారుణం జరిగింది. తనపార్టీని వదలి కాంగ్రెసు పార్టీలో చేరాడన్న కోపంతో కొంతమంది మార్క్సిస్టులు కొలియాకన్ అనే 55 ఏళ్ళ ఆయన్ను పట్టుకుని ఛావబాది, అంతతో ఆగక, ఆయన నాలుక బయటకి లాగి తెగకోశారట

ఢోకాలేని గుండె

బాగా ఆకలి లేనిచో— అన్నంతినాక పళ్ళు, ఫలాలూ తినే అలవాటున్నచో— పొగాకు అంటే యిష్టంలేనిచో—రేడియోగాని, టెలివిజనుగానిలంటే కోర్కెలేకపోయినచో, నెత్తినిండా (అంటే!) జుట్టున్నచో— మాంచి బలమైన శరీరం—ఉడలుతిరిగిన శరీరం కానిచో— ఎక్కువ సంపాదన లేనిచో— ఇలాంటి లక్షణాలున్నవారి హృదయానికి ఎటువంటి ఢోకాలేదని విఖ్యాత ఎండి మాక్నల డాక్టరు


అన్నమా — దొరికితే కదా తిండానికి

టెలివిజన్ — ఇంకా ఎన్నాళ్ళకో
హా హా హా హా

జుట్టు — అహా! బోలెడుంది!
స్వప్నాలలోనే స్వర్గం!

శరీరం — మనిషికి ఎన్ని
ఎముకలో తెలియాలా

సరే గుండె! — అది ఎప్పుడో
రాయి అయిపోయింది —
రాయికే ఢోకా లేదు!!



బెర్నార్డ్ అన్నాడట — ఆమాటకొస్తే గుండె నొప్పి వుంటేనే మంచిదిలా లేదూ!

ఎన్.జి.వో.ల అరుపులు— జడ్జిగారి మరణం

మొరదాబాద్ యన్. జి. ఓ.ల అరుపులు, కేకలు పెడబొబ్బలతో నహాన్ అనే వూరిలో కోర్టు రూములో గుండె ఆగి జడ్జి శ్రీ యన్. ఆర్. శర్మ మరణించారట. గభిల్లు పడిపోయిన ఆయన్ని ఆసుపత్రిలో చేరిస్తే అక్కడ మరణించారట. ఇంతకీ ఆయన ఆ కేసు పరిష్కరిస్తున్నప్పుడు వారు అరిచారా, లేక పూర్వమే అరిచారా అన్న విషయం మాత్రం తెలియ లేదు.

* * *

రాత్రికి పెళ్ళి అనగా ఒక అయిదుగురు అగంతకులు ఆయింటిలోకి ప్రవేశించి, యింటివాళ్ళను తన్ని, పెళ్ళికూతుర్ని ఎత్తుకు పోయారట. ఇది బెంగుళూరు గ్రామీణ పల్లెలో జరిగిందట.

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

ఆర్. ఎస్. ఆర్, అయిజ

పుట్టిన ప్రతి మానవుడూ దేనికోసం బ్రతకాలి?

పుట్టినందుకు బ్రతకాలిగా?

ఎస్. పి, జగిత్యాల

మీరు ఆస్తికులా? నాస్తికులా?

ఆస్తికురాలనే!

టి. ఎల్. వి, హైద్రాబాదు

కుడి ఎడమైతే పొరపాటు లేదు...రామ లక్ష్మిఆరుద్ర అరుద్రరామలక్ష్మి...అయితే పొరపాటు కాదోయి.

అంతేమరి!

వి. హెచ్. ఎస్, హైదాబాదు

మీ జడ చాలా పొట్టిగా......

చిత్తం. అందుకే బుర్రలో ఆలోచనలు ఒత్తుగా పెరుగుతున్నాయి కాబోలు!

ఎం. వి. ఆర్. బి. ఉరవకొండ

మీ రచనల ద్వారా సమాజానికి మీరివ్వ దల్చుకున్న సందేశం ఏమిటి?

సందేశమా? అది ప్రత్యేక సంచికలకి ప్రముఖులు మాత్రమే ఇస్తారని విన్నానే?!

పి. బి. జి. మొలగవల్లి

ఉపాధ్యాయి వృత్తిని కొందరు తక్కువగా భావిస్తారు. మీ అభిప్రాయం?

భూమ్మీద నడిచే దైవాల్ని గురువులని నమ్మే వారిలో నేనూ ఒకతెని. అమ్మ చెప్పిన మాట మరిచి పోవచ్చుగాని, గురువుల మాటలు మరువలేం కదా.

ఎం. వి. ఆర్, ఉరవకొండ

ప్రేమ వ్యభిచారంగా ఎలా మారుతుంది? క్షోభను ఎలా ఉత్పన్నం చేస్తుంది?

పెద్దలు తమ వ్యభిచారానికి ప్రేమ బురఖా తొడిగినప్పుడు.....క్షోభ కూడా అప్పుడే.

టి. ఎస్. ఆర్, సంత్రాగచ్చి

(పశ్చి బెంగా)

సృష్టిలో మిగిలేదేమిటి?

అసలు సృష్టి అంతం ఎవరు చూశారు—మిగిలేది అంచనా కట్టడానికి!

కె. ఎచ్. కె, నర్సీపట్నం

ఒక పత్రికలో ఒక స్త్రీ రత్నాన్ని చూసి ఒక చిన్న బాలిక మగవాడు చీర కట్టుకున్నాడేమిటి? అని చూసి నవ్వుతుంది. ఆమెయే భారత ప్రధాని అని ఎలా చెప్పడం?

ఆ పిల్ల తల్లి మీరు కాదుకదా కొంపతీసి! పిల్లల దృక్పథం మలిచేది తల్లి. తల్లి మాటలన్నీ పిల్లలకు పాఠాలని మరిచిపోకూడదు. తల్లికి బోధించిన సభ్యతకి ప్రతిబింబమే ఆ పిల్లమాట.

ఎం. ఎస్. ఆర్, కరీంనగర్

అక్కయ్యా తపోధనమును మించిన ధనం ఉన్నదా?

లేదని యేవింటిని కుర్రా.

బి. హెచ్. కె. శ్రీకూర్మం

జీవాత్మకు పరమాత్మను కల తారతమ్య మేమి ?

అర్థం అయే భాషలో చెప్పుకోవాలంటే— జీవాత్మ యీ లోకపు సుఖంకోసం పాటుపడితే పరమాత్మ పై లోకపు సుఖాలని ఆశిస్తుంది.

ఆర్. ఎం, కందుకూరు

నేను ఏపని చేయాలని మొదలు పెట్టినా అందరూ నన్ను చూసి అయ్యో నువ్వా అంటారు. నేను చేయలేక పోతున్నాను. ఎలా?

అందరికీ చెప్పి చెయ్యాలా ఏం—ఏ పని అయినా? ఈసారి చేసి ముగించాక చెప్పు.

కె. ఎస్. ఆర్, గుడివాడ

పెళ్ళీడు కొచ్చేనాకా గుండెలమీద కుంపటిలా భావించే కూతుర్ని పరాయి అయ్య చేతిలో పెట్టేటప్పుడు కన్నవారు పడే బాధలోని అంతర్యం ఏమిటి?

ఏముంటుంది? అయ్యో, యీ కుంపటి వాడి తలకు ఎత్తుతున్నామే అని బాధ పడతారుకాబోలు! కావాలంటే వారి బాధ ఆనందంలోంచి పుట్టినదీ కావచ్చు.

ఎస్. వి. ఆర్. ఆర్, కొల్లాపూరు

అవినీతి నిరోధక శాఖవారున్నా అవినీతి పెరుగుటకు కారణం ?

బాగుంది. పోలీసుశాఖ ఉంటే దొంగతనాలూ, హత్యలూ పోతాయా? ప్రొహిబిషన్ ఉంటే తాగుడు తగ్గిందా? కట్నం నిషేధం ఉంటే కట్నం సమస్యతీరిందా కొబ్బరిచెట్టుకు మడిబట్ట కట్టినట్టే—యివన్నీ.

డి. ఎల్. ఎల్, కుద్దారోడ్డు

కథలకు ముందు ఆ కథకు సంబంధించిన చక్కని వరిచేరు వాక్యాలుగానో భావమునో చిన్నపేరాలో రాస్తారు కదా! అది ఆ కథ రాసిన రచయితే పంపుతారా? లేక సంపాదకులు వ్రాస్తారా ?

ఉప సంపాదకులని ఉంటారు. వారు కథ చదివి భావాన్నిలా పొందుపరుస్తారు — తప్పులుదిద్ది, అక్కరలేని రొట్టతీసేసి, పేరాలుపెట్టి, కొండొకచో అవసరం అయితే టైటిల్ కూడా పెట్టి మీరు కథ చదివేలా చేసేపని వారిదే.

బాండ్ ! బొంబాయి

కొందరు ఇంగ్లీషులో ప్రశ్నలు అడిగితే తెలుగులో జవాబిస్తారెందుకు ?

తెలుగు పత్రిక కనుక.

మీరు మగవాళ్ళ విలువలేకుండా ప్రశ్నలకు జవాబిస్తున్నారు.

లేదు. మగవారి ప్రశ్నలకి నించునే సమాధానం యిస్తున్నానే!!

టి. ఆర్, విజయనగరం

పెళ్ళిళ్ళ విషయంలో పిల్లను చూడాలంటారు. పిల్లనచ్చిన కట్నం నచ్చదు. కట్నం ముందే మాట్లాడితే? మీ ఉద్దేశ్యం.

అదే బెటరు. ముందే కట్నం లెక్క తేలకపోతే— నచ్చలేదనో తరువాత రాస్తామనో అనడం, తరువాత గైరుహాజరు కావడం లాంటివి తప్పుతాయి. పిల్ల నచ్చలేదు అన్నమాట కంటె కట్నం కుదరలేదని చెప్పుకునే నిజాయితీ పెరిగితే ఎంతేనా హాయి.

ఎస్. బి, పత్తేపల్లి

ఏమండి రామలక్ష్మిగారూ, మీకు మ్యారేజి అయినదా? అయితే మీ శ్రీవారు ఏమి ఉద్యోగం చేస్తున్నారు. తెలుప కలరు.

మాకు మ్యారేజి అయినది బ్రదర్, మా వారంత పెద్ద ఉద్యోగి కాకపోయినా మల్లెపువ్వులకీ మంచి గంధానికీ మామగార్ని అడగక్కర లేకుండా ఏదో సంపాదిస్తున్నారు!

సి. హెచ్. ఎస్. ఆర్, అనంతపురం

నా ఆలోచనలు ఆశయాలు గొప్పవి. వలపు తలపులు వయసు పొంగులు నా ఆశయ సాధన అనే మహా ప్రవాహానికి ఆనకట్టగా అడ్డు నిలుస్తున్నాయి. ఆ ఆనకట్టకు కాల్వలను తవ్వడం ఎలా?

ఆశయ సాధనంటే పరీక్ష పాస వడమని కాబోలు మీ ఉద్దేశ్యం! ... సంబంధాలు చూడమని మీ వారికి హింటివ్వడమే కాల్వల తవ్వకం అనుకోండి. కట్నం, కాలం అన్నీ కలిసి వస్తాయి.

హజార్‌ద్వారీ

వెయ్యిద్వారాల భవనం

మొగల్ సామ్రాజ్యం చివరిరోజులు. ఢిల్లీ అధికారం తగ్గి సుబేదారుల అధికారాలు పెరగటం మొదలుపెట్టాయి. కొందరు సుబేదారులు స్వతంత్రులు కావటానికి ప్రయత్నించారు...

ముర్షిద్ అలీఖాన్ బెంగాల్, బీహారు, ఒరిస్సాల గవర్నరు. ముర్షిదాబాదు నవాబుల వంశం మూలపురుషుడు, నేడు ఆయన వారసుడు ఒకాయన బతికే ఉన్నాడు. ఆయన వయసు డెబ్భయి ఒకటి, ఆయనకి పింఛను ఉంది.

1824 లో ముర్షిదాబాదు నవాబుల భవనం భాగీరథినది వరదలవల్ల చెడిపోయింది. అప్పటి నవాబు కొత్త భవనం కట్టటానికి నిశ్చయించుకున్నాడు. దీనికి కావలసిన ప్లాన్‌లు, డిజయిన్‌లు ఒక బ్రిటిషు సైనికాధికారి తయారు చేశాడు.


మూడుకోట్లు

భవనం ఖర్చు 19 లక్షలరూపాయలు అయింది. (ఆ రోజుల్లో తాపీ పనివానికి రోజు కూలీ రెండుఅణాలు. ఇప్పుడు కడితే భవనం ఖర్చు మూడుకోట్లు దాటుతుందని అంచనా...)

కట్టడానికి 1000 తలుపులు పయినే ఉన్నాయి. 200 తలుపులు మాయా ద్వారాలు — అంటే, ప్రవేశానికి కాక అందంకోసం పెట్టినవి!

లోపల 41 పెద్ద హాలులు ఉన్నాయి. చిన్నవి చాలా ఉన్నాయి. మెట్లవరసలు నాలుగు.

పాతరోజుల్లో ఇక్కడ వింత వింత వేడుకలు, విందులు జరిగేవిట., ఒకసారి బెంగాలు గవర్నరు వచ్చినప్పుడు భాగీరథి ప్రవాహంలో దీపాలతో అలంకరించిన ఒక చిన్న నగరం నమూనాని తేల్చారుట. ఈ నమూనా పూర్తిగా అరటి బోదెలతో కట్టినది.



ముర్షిదాబాద్ నవాబుల వెయ్యిద్వారాల భవనం

1947

స్వాతంత్ర్యం, పాకిస్తాన్ అవతరణ వచ్చాయి. ముర్షిదాబాదు జిల్లాలో మహమ్మదీయులే ఎక్కువ. కాని, భాగీరథి నది పేచీలకి కారణం రాకూడదని రాడ్‌క్లిఫ్ ఎవార్డు ఈ జిల్లాని భారతదేశానికే ఇచ్చింది...

1959 లో నవాబు మరణించాడు. అతని వారసులతో ఆస్తి విషయమయి పేచీలు వచ్చాయి. హజార్‌ద్వారా లేక వెయ్యి తలుపుల భవనం ప్రభుత్వ వశం అయింది. పశ్చిమ బెంగాలు ప్రభుత్వం దానిని వినోద యాత్రికుల ప్రదర్శనకి తెరిపించారు.

లోపల చూసేందుకు ఏమి ఉన్నాయి? వర్ణచిత్రాలు, వింతలు, శిల్పాలు, ఆయుధాలు, అరబ్బు భాషలో కొన్నివేల పుస్తకాలు, సింహాసనం......వగయిరా. చిత్రాలలో ఒకటి సర్ జోషువా రెనాల్డ్స్ వేసినది—దాని వెల ఇప్పుడు ఎంతో కాని 1920 ప్రాంతాలలోనే మూడు లక్షల రూపాయలు...

వింత పటాలు...

ఇంతేకాక ఇక్కడ ఒక వింత చిత్రపటాల వరస ఉంది. ఈ వరసలో ఉండే బొమ్మలన్నీ పాతకాలపు కొజ్జాలవి. ఈ కొజ్జాలు, అంతఃపురాన్ని కాపాడేవారుట.

సింహాసనం ఉన్న గది చాలా అందమయినది. దానిని చూసిన తర్వాతే కలకత్తాలోని విక్టోరియా మెమోరియల్ ముఖ్య గదిని కట్టారుట. సింహాసనం వెండితో చెయ్యబడినది. పాలరాతి వేదిక మీద ఉంటుంది. ఈ వేదికకి బంగారు నగిషి ఉంది. ఈ వేదిక ఢిల్లీ ఎర్రకోటలో ఉండేదిట.

1861 లో విక్టోరియా రాణి ముర్షిదాబాదు నవాబు 'నిజామత్'ని అంతం చేసింది. ఈ సందర్భంలో నవాబుని ఒక చివరి దర్బారు పెట్టడానికి అంగీకరించారు. ఇది చాలా గొప్పగా జరిగిందట. దీనిని చిత్రంగావేసి భవనంలోనే తగిలించి ఉంచారు...

అమ్మితే ఎంత?

అసలు ఈ వెయ్యితలుపుల భవనం విలువ ఎంత ఉంటుంది? మూడుకోట్ల రూపాయలకి అంటారు నిజానికి అమ్మకానికి పెడితే రు. 80 లక్షలు అయినా రాదని కొందరి అంచనా. పశ్చిమ బెంగాలు ప్రభుత్వం 60 లక్షల రూపాయలు ఇస్తానన్నదిట.

ఇదంతా ఇలా ఉండగా భవనంలోపలి వస్తువులు పాడుబడి పోతున్నాయి. తగినందరు పనివారులేక వింతలు చూడటానికి వచ్చేవారు అన్నిటినీ చేతులువేసి ముట్టుకుంటూ ఉంటారు...

ఈ హజార్ ద్వారాని ఇస్లామిక్ సంస్కృతి నిలయం చెయ్యాలనే ప్రతిపాదన ఉంది. దీనితోబాటు మ్యూజియమ్ కూడా ఏర్పరచాలని కాని కలకత్తాకి 200 కిలోమీటర్ల దూరంలో ఉన్నదానిని చూడటానికి ఎందరు వస్తారు?

—హిస్టారికస్

సుమిత్ర

మహాసింగ్ ఠాకూర్



వాయంత్రం అయిదున్నర అయినా, శీత కాలం కావటంవల్ల అప్పటికే బాగా చీకటి పడింది. జోరుగా చలిగాలి వీస్తోంది. అటువంటి వేళప్పుడు రూమ్‌కి తాళం వేసి రాజశేఖరంగారి యింటికి బయలుదేరాను, సుమిత్రతో మాట్లాడి వద్దామని. ఆమెతో మాట్లాడి వస్తేనే కాని నా మనస్సు తేలిక పడదని, చాలాసేపు నాలో నేను తర్జన భర్జన పడ్డాక తెలిసి వచ్చింది. నిన్నటి సాయంత్రమే వాళ్ళింటికి వెళ్ళి వచ్చాను. మళ్ళా ఇప్పుడు వెళ్ళటం యేమంత బాగుండదేమో ! అనిపించింది దార్లో. అయినా విస్తూనే అడుగులు ముందుకు వేశాను.

రాజశేఖరం గారి యిల్లు సమీపిస్తుండగా ఒకటాక్సీ నా ముందుకువచ్చి ఆగింది. ఆ టాక్సీ వెనుకసీట్లో రాజశేఖరంగారి భార్య పార్వతి, వారి యిద్దరు పిల్లలూ, ఓ ముసలావిడా ఉన్నారు. ఆ వృద్ధురాలిని అంతకుముందు నేను చూడలేదు. బహుశా పార్వతివాళ్ళ బంధువులై వుంటారని అనుకున్నాను.

'ఎక్కడికండీ ?' అంటూ పార్వతిని నేనే పలకరించాను ముందుగా.

'సుమిత్రకు సీరియస్‌గా ఉంది భాస్కరం'. అంది పార్వతి ఒణుకుతున్న కంఠంతో.

షాక్ తిన్నట్టయింది నాకు.

'సుమిత్రకు సీరియస్‌గా వుందా !' నమ్మలేనట్టు ఆశ్చర్యంగా అడిగాను.

'అవును భాస్కరం. సుమిత్ర చీర అంటుకుని వళ్ళంతా కాలిపోయింది. ఇది తెల్లవారు ఝామున జరిగింది. ఉస్మానియా హాస్పిటల్లో యెడ్మిట్ చేశాం' అంది పార్వతి ఆవేదన కూడుకున్న స్వరంతో. ఆమె మొహంలో దిగులు కనిపించింది.

'పదండి. నేనూ వస్తాను.' అంటూ డ్రైవరు ప్రక్కసీట్లో ఎక్కి కూర్చున్నాను.

టాక్సీ బయలుదేరింది. సుమిత్ర ఇటువంటి పనికి పూనుకోవడానికి గలకారణం గురించి ఆలోచించసాగాను. ఆ ఆలోచనలు నాలో భయాన్ని కలిగించాయి.

'సుమిత్ర అలా ఎందుకు చేసింది ? కారణం తెలుసా ?' అడిగాను కాస్సేపటికి.

'ఏమో, భాస్కరం ... ఈ తెల్లవారు ఝామున, ఏదో చప్పుడైతే నేను వులికిపడి నిద్ర లేచాను. లేచి చూసేసరికి సుమిత్ర పడుకున్న గదిపై వెంటిలేటరుగుండా మంట కనిపించింది. నాకు భయం వేసి కంగారుగా మావార్ని లేపి విషయం చెప్పాను. వెంటనే ఆయన సుమిత్రవున్న గది దగ్గరికివెళ్ళి 'సుమిత్రా...సుమిత్రా' అంటూ తలుపుకొట్టి పిలిచారు బిగ్గరగా. ఎంతకీ సుమిత్ర పలకక పోయేసరికి తలుపులు బ్రద్దలుచేసి లోపలికి వెళ్ళాం. అప్పటికే సుమిత్ర వళ్ళుకాలి నేలమీద పడివుంది ... బ్రతుకుతుందన్న ఆశతో హాస్పిటల్లో యెడ్మిట్ చేశాం'... అని మళ్ళా 'సుమిత్ర అలా ఎందుకు చేసిందో తెలియటంలేదు...దానికి ఇక్కడు నేనేం తక్కువ చేశాననీ ? ఏం కష్టం పెట్టాననీ ?' అంటూ పార్వతి కళ్ళల్లో నీళ్ళు నింపుకుంది.

ఆమెకు ఏలా వోదార్చాలో నాకు తెలియలేదు. మౌనంగా ఉండిపోయాను.

మరి కాస్సేపటికి టాక్సీ ఉస్మానియా హాస్పిటల్ చేరుకుంది. నేను టాక్సీ వానికి డబ్బులిచ్చాను, పార్వతి వద్దంటున్నా, ఆ తర్వాత పార్వతి తనయిద్దరు పిల్లల్ని తీసుకొని వడివడిగా హాస్పిటలోనికి నడిచింది. నేనూ, ఆ వచ్చిన ముసలావిడ పార్వతి వెనకనే నడిచాం. గేటు దగ్గరవున్న జవాను మమ్మల్ని అడ్డపెట్టలేదు. మేమంతా ఒక వార్డు చేరుకున్నాం. ఆ వార్డు పేరేమిటో నాకు తెలియదు. ఆ వార్డులో హా మూల్లో [illegible]

శేఖరంగారు నిలబడి ఉన్నారు. మరో యిద్దరు వ్యక్తులుకూడా ఆయనప్రక్కగా ఉన్నారు. వాళ్ళను చూసేసరికి నాగుండె దడదడా కొట్టుకుంది, ఏటువంటి వార్త వాళ్ళ దగ్గర్నుండి వినవలసి వస్తుందో నని.

'ఇప్పుడెలా వుందండీ ?' అడిగింది పార్వతి ఆతృతగా రాజశేఖరం గారిని సమీపించి.

రాజశేఖరంగారు వెంటనే జవాబివ్వ లేక పోయారు.

'సుమిత్ర మనల్ని విడిచి వెళ్ళిపో యింది పార్వతీ' అతి కష్టంమీద వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ అన్నారాయన.

'ఆ ! ... ' అంటూ గావుకేకపెట్టి కుప్పలా కూలిపోయింది పార్వతి.

'ధైర్యంగా వుండాలమ్మాయ్. నిన్ను చూసి పిల్లలుకూడా ఏడుస్తున్నారు ... వూరుకో...' అంటూ మునలావిడ ఏడుస్తున్న పార్వతిని వోదారుస్తూంది.

రాజశేఖరంగారిని పలకరించా లను కున్నాను. కాని ఎందుకో నాకు ధైర్యం చాలలేదు.

కడసారిగా సుమిత్రను చూడాలను కున్నాను. అక్కడేవున్న వార్డునర్సు వెంట రాగా, సుమిత్ర దేహాన్ని వుంచిన బెడ్ దగ్గరికి వెళ్ళాను. సుమిత్ర శరీరంపైన తెల్లటిగుడ్డ నిండుగా కప్పబడి ఉంది. ఆ కప్పినగుడ్డను కొద్దిగా తొలగించిచూశాను నా వళ్ళు జలదరించింది. 'ఎప్పుడూ అందంగా, ఆకర్షణీయంగా, అమాయ కంగా కనపడే సుమిత్రేనా !...' అనిపిం చింది, అప్రయత్నంగా నా కళ్ళు చెమ్మ గిల్లాయి. ఉన్నట్టుండి నా కుడిచేతితో సుమిత్ర పెదాల్ని తాకి నెన క్కు తీసేను కున్నాను. అలా అప్పుడు నా కెందుకు చేయాలనిపించిందో నాకే తెలియదు.

* * *

...సుమిత్రను నేను మభ్యపెట్టకుండా ఉండివుంటే, ఆ రోజు ఆమెతో నేనలా ప్రవర్తించకుండా ఉండివుంటే, ఆమె ఆత్మహత్య చేసుకోకుండా వుండే దేమో !...

ఆరునెలల క్రితం సంగతి—

హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న నేను నెలరోజుల సెలవుమీద షుగామ పైనే రాజమండ్రికి వెళ్ళాను; తల్లి దండ్రుల్ని మిత్రుల్ని చూడాలనిపించి, ఆ వెళ్ళినరోజు సాయంత్రమే నా బాల్య స్నేహితుడూ, ప్రాణస్నేహితుడు కైన ప్రసాద్‌రావు యింటికి వెళ్ళాను. ఆయింటి గుమ్మందగ్గర అతని చెల్లెలు సుమిత్ర ఎదురైంది.

'అన్నయ్య యింట్లో వున్నాడా ?' అడిగాను.

'లేడు. నిన్ననే మద్రాసుకి వెళ్ళాడు' అంది.

'ఎందుకూ ?'

'అక్కడ అతనికి ఏదో కంపెనీలో ఉద్యోగం వచ్చింది' అని 'హైదరాబాద్ నుండి మువ్వెప్పుడొచ్చావ్ ?' అడిగింది.

'ఇవ్వాళే. ఎక్స్‌ప్రెస్‌లో' అన్నాను.

'మా అక్కయ్యా, పిల్లలూ అంతా బాగున్నారా ? నువ్వాళ్ళింటికి ఇక్కడికి వచ్చేముందు వెళ్ళేవా ? ... ఎలా వున్నా రంతా ?' అని తన ధోరణికి తనే నవ్వు కుంది సుమిత్ర.

'అందరూ బాగానే వున్నారు. బామ్మ గారెక్కడా ?' అడిగాను.

ఇది మీకు తెలుసా?

* మొలకవచ్చినధాన్యాలు మంచివి.

* ధాన్యాలు జాగ్రత్తగా నిల్వ చేయాలి.

* తినేటప్పుడు ఆహారాన్ని బాగా నమిలితినాలి.

* దంపుడుబియ్యం మంచివి.

* బియ్యం కడుగు నీళ్ళు కూడా మంచివి.

* బియ్యం ఉడకడానికి తగి నంత మాత్రమే నీళ్ళు ఉపయో గించాలి.

* రోజూ బియ్యంతో పాటు ఏదైనా ధాన్యం వాడడం మంచిది.

* బియ్యంతోపాటు ఇతర పదార్థాలు వాడితేగాని మన భోజనం సక్రమాహారం అనిపించుకోదు.

'పెరటిదొడ్లో పిల్లలతో మాట్లాడు తోంది. పిలుస్తాను. నువ్వు లోపలికి వచ్చి కూర్చో'. అంటూ బామ్మగారిని పిలవటానికి వెళ్ళింది సుమిత్ర.

నేనువెళ్ళి వరండాలోవున్న ఒక కుర్చీ మీద కూర్చున్నాను. ఆ యింట్లో బామ్మ గారు తప్ప మరో పెద్ద దిక్కంటూ ఎవరూ లేరు. ప్రసాద్‌రావు వాళ్ళ తల్లి దండ్రులు రెండేళ్ళ క్రితం, తీర్థ యాత్రలు చేస్తూ దురదృష్టవశాత్తూ పడవ ప్రమాదంలో చనిపోయారు. అప్పటి నుండీ బామ్మగారే ఆ యింటి మంచి చెడ్డలు చూస్తున్నారు.

కాస్సేపటికి బామ్మగారువచ్చి కుశల ప్రశ్నలువేసి, పార్వతీ, వాళ్ళపిల్లల గురించి అడిగారు. అన్నిటికీ సమాధాన మిచ్చాను. అంతట్లోకే ఎవరో పిలిస్తే లేచివెళ్ళారు బామ్మగారు.

ఇంకాస్సేపటికి సుమిత్ర కాఫీ పట్టు కొచ్చింది.

కాఫీ కప్పు నాచేతి కందిస్తూ 'కంగ్రాచ్యులేషన్స్' అంది చిరునవ్వు మొహంతో.

ఆమె ఎందుకలా అన్నదో అర్థం కాలేదు. ఆమెవైపు ప్రశ్నార్థంకంగా చూశాను.

'మువ్వురాసిన కథలు 'వెలుగు', యింకా 'వర్ణాంతర వివాహం' పత్రికల్లో పడ్డా యిగా చదివాను. బాగున్నాయి. నా ఫ్రెండ్సుకూడా మెచ్చుకున్నారు', అంది సుమిత్ర.

'థాంక్స్ ! అన్నాను చిన్నగా నవ్వుతూ.

కాఫీ త్రాగటం పూర్తిచేసి, ఖాళీ కప్పును ఆమె కందించాను. అలా అంది స్తున్నప్పుడు బుద్ధిపూర్వకంగా ఆమె చేతివేళ్ళను తాకేను. సుమిత్ర నా కళ్ళ లోకి చూసి, అంతట్లోకే తల దించేసు కుంది.

'అయామ్‌సారీ' అన్నాను.

'నో మెన్షన్' అంది సుమిత్ర.

ఆమెతో కొద్దిసేపు మాట్లాడి యింటికి వచ్చేశాను.

అప్పటినుండీ ఏదో ఒక నెపంతో ప్రసాద్‌రావు వాళ్ళింటికి వెళ్ళి సుమి త్రతో ఎన్నో విషయాలు గూర్చి మాట్లా


సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో
మీ కోసము...అపూర్వమైన సౌందర్యము, రోజంతా
తాజాదనము... రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో.
సింథాల్‌లో ప్రపంచములోకెల్ల ఎంతో బాగుగా పనిచేసే
క్రిమినాశిని జి-11 (హెక్సాక్లోరోఫిన్) ఉంది.
జి-11 గల సింథాల్ మాత్రమే మిమ్మల్ని అందముగా,
తాజాగా ఉంచగలదు.
సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు
MEDIUM
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP

సుమిత్ర

డుతూండేవాణ్ణి. ఇకముందు నేను వ్రాయబోయే కథల గురించి చెప్పేవాణ్ణి. నా గురించీ నా వుద్యోగం గురించి నేను గొప్పగ చెప్పుకుంటే సుమిత్ర నమ్మింది.

నా సెలవుదినాలు గడిచిపోయాయి. ఆరోజు నేను హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరుతాననగా, మధ్యాహ్నం రెండు గంటలప్పుడు సుమిత్ర వాళ్ళింటికి వెళ్ళాను. యింట్లోకి వెళ్ళేసరికి, ఎవ్వరూ కనిపించలేదు. అలజడిలేదు. అంతా నిశ్శబ్దంగా ఉంది. అటూ ఇటూ చూశాను. ఎవరూ కనిపించలేదు. ప్రక్క గదిలోకి తొంగిచూశాను. ఆ గదిలో మంచంమీద సుమిత్ర నిదురపోతూ కనిపించింది. మరెవ్వరు కనిపించలేదక్కడ. 'సుమిత్రా' అని పిలుద్దామని నోటిదాకా వచ్చింది. కాని ఎవరో నా నోటిని కట్టివేసినట్టు పైకి చెప్పలేకపోయాను. సుమిత్ర నిద్రలో వుంది' నాలో నేను గొణుక్కున్నాను. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ, మంచాన్ని సమీపించి నిలబడ్డాను. నిండుగా హాయిగా, నిద్రపోతోంది సుమిత్ర. ఒంటరిగా ఉంది. యువ్వనోద్రేకం నన్ను బలహీనుణ్ణి చేసింది. వెంటనే సుమిత్రపై వాలి ఆమె ఎర్రటి పెదాలను ముద్దు పెట్టుకున్నాను.

సుమిత్ర వులిక్కిపడి మంచంపై నుండి లేచి నిలబడింది. కంగారు పడిపోతూ నలువైపులా చూసింది. బెదురు చూపులతో ఆమె నావైపు చూసేసరికి,

'నేను హైదరాబాద్ ఈ రోజు... మీ అక్కయ్య' మాటలు సరిగా నా నోటి నుండి పెకిలిరాలేదు.

సుమిత్ర లోనికివెళ్ళి, ఒక పండ్ల బుట్టను పట్టుకొచ్చింది.

'దీన్ని మా అక్కయ్యకివ్వు. పిల్లల్నీ, అందర్నీ అడిగానని చెప్పు' అంది.

'తప్పు జరిగింది. నన్ను క్షమించు' అన్నాను మెల్లగా.

సుమిత్ర అందుకు మృదువుగా నవ్వి వూరుకుంది.

'నువ్వు హైదరాబాద్‌కు వచ్చేయరాదూ, మీ అక్కయ్యదగ్గర వుండొచ్చు' అన్నాను, ఏదో ఆవేశంతో.

'నాకూ రావాలనే వుంది. వస్తాను కొద్దిరోజుల్లో' అంది సుమిత్ర.

'తప్పకుండా వస్తావు కదూ? నీ గురించి చూస్తూంటాను' అని అక్కడ్నుంచి వచ్చేశాను.

నేను హైదరాబాదుకు తిరిగి వచ్చిన రోజే రాజశేఖరంగారింటికి పిలువడక వెళ్ళలే పోయాను. ఆ మర్నాడు సాయంత్రం వెళ్ళాను, సుమిత్ర అందివ్వమని యిచ్చిన పండ్లబుట్టను తీసుకొని. నేను వెళ్ళేసరికి వాళ్ళ యింట్లో సుమిత్ర కనిపించింది. ఆమె ఇంత త్వరగ రాజమండ్రి నుండి వచ్చేసినందుకు నేను ఆశ్చర్యపోయాను. ఆ విషయమే అడిగితే చిన్నగా నవ్వి వూరుకుంది సుమిత్ర.

'భాస్కరం! ఏమైనా నవలలూ కథలపుస్తకాలు వుంటే తెచ్చి ఇస్తావా?'

'తప్పకుండా. ఇక నా కదేగా పని' అన్నాను చిలిపిగా.

ఆ తరువాత ఆఫీసు పనితో నేను సతమత మౌతున్నా తీరుబడి చేసుకొని వారానికి మూడు నాలుగు రోజులైనా రాజశేఖరంగారి యింటికి వెళ్ళి సుమిత్రకు పుస్తకాలు అందిస్తూ ఉండేవాణ్ణి.

అలా నాలుగు నెలలు గడిచిపోయాయి. సుమిత్ర నా పట్ల చూపుతున్న ఆదరాభిమానాలనుబట్టి, ఆమె నన్ను మనసారా ప్రేమిస్తున్నదని గ్రహించాను. కాని అటువంటి ప్రేమ నాతో ఆమెపట్ల కలగలేదు.

ఆ రోజు ఆదివారం. సాయంత్రం అయిదు గంటలయింది. కొన్ని నవలలు కథల పుస్తకాలు పట్టుకొని రాజశేఖరంగారింటికి వెళ్ళాను. బయటి తలుపు వేసి వుంది. తలుపు కొట్టాను. సుమిత్ర వచ్చి తలుపు తీసింది.

'ఇంట్లో ఎవరూ వున్నట్టు లేదే?' అడిగాను.

'లేరు. బావ ఫ్రెండ్ యెవరో డిన్నరుకు పిలిస్తే అంతా వెళ్ళారు.'

'నేను లోనికి రావొచ్చా?'

'రా. వచ్చి కూర్చో.' అని, సుమిత్ర లోనికి వెళ్ళింది.

సుమిత్ర డిన్నరుకు ఎందుకు వెళ లేదో నేను అడగలేదు. బయటి తలుపు

గడియవేసి, ప్రక్క గదిలోకి వెళ్లి సోఫా మీద కూర్చున్నాను. తెచ్చిన పుస్తకాలను టేబిల్ మీదికి విసిరేశాను. సోఫాలో అలా ఎంతోసేపు కూర్చోలేక పోయాను. లేచి అటూ యిటూ తిరిగాను. అనుకోకుండా లభించిన ఈ అవకాశాన్ని జార విడువ కూడదు. ఈ ఆలోచన కలిగేసరికి నా శరీరం గగుర్పొడిచింది. నా కళ్లు ఎర్ర బడ్డాయి. ఆ గది కిటికీలను మూసి వేశాను. గదిలో వెలుతురు తగ్గింది. అప్పుడే సుమిత్ర లోనికి వచ్చి కాఫీ కప్పును టేబిల్ పైన వుంచింది. నేను వెళ్లి ఆ గది తలుపు గడియ వేశాను. సుమిత్ర బెదురు చూపులతో నా వైపు చూసింది. ఆమెను మెల్లగా సమీపించి దగ్గరకు తీసుకున్నాను. సుమిత్ర కాదన లేదు. ఆమెను గట్టిగా నా చేతుల్లో బంధించివేశాను. నన్ను ఆమె వారించ లేదు. నా కామోద్రేకానికి సుమిత్ర లొంగిపోయింది.

నా వాంఛను తీర్చుకున్నాను. ఇక నా కక్కడ వుండాలనిపించ లేదు. లేచి నా రూముకి వచ్చేశాను. జరిగింది తప్పుకాదని నాకు నేను సమ ర్థించుకున్నాను. సుమిత్ర తన యిరవై రెండేళ్ల జీవితంలో నా లాంటి వారిని ఎందరిని చూసి ఉంటుందో! ... అందుకే ఆ విషయంలో నన్ను అడ్డు పెట్టలేదు. నేను సుమిత్ర పవిత్రతను శంకించాను. అదైనా ఆమెను పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశ్యం నాకు లేదు కాబట్టి ఆ విషయం గురించి అంతగా పట్టించుకో లేదు.

ఆ తరవాత నెల రోజులదాకా రాజ శేఖరంగారి యింటివైపు వెళ్లలేదు నేను. ఈ లోగా నా మేనమామ కూతురుతో నా వివాహం నిశ్చయం చేశారు నా తల్లి దండ్రులు. వివాహ పత్రికలు కూడా ముద్రించబడ్డాయి. ఓ రోజున శుభలేఖ తీసుకొని రాజశేఖరంగారింటికి వెళ్లాను. లోలోపల నా మనస్సు పీకుతునే వున్నా పైకి మాత్రం దానిని కనపడనివ్వలేదు.

ఈసారి నేను వెళ్లేసరికి అందరూ యింట్లోనే వున్నారు. రాజశేఖరంగారు బయట వరండాలో కూర్చున్నారు. నన్ను చూసి చిరునవ్వు వదనంతో ఆహ్వానిం చారు. పార్వతి లోపలి నుండి ఒక కుర్చీ తెచ్చివేసింది. నేను కూర్చున్నాను. పార్వతి వెళ్లి గుమ్మం దగ్గర నిల బడింది. ఆమె వెనక సుమిత్ర వచ్చి నిల్చుంది. పిల్లలిద్దరూ చిన్న ఇసక దిబ్బమీద ఆడుకుంటూ కనిపించారు.

'చాల రోజులకు కనిపించావ్' అంది పార్వతి.

'తీరుబడిలేక రాలేదు. ఈ మధ్య ఊళ్లో లేను' అన్నాను.

'ఏమిటి సంగతులు. ఏదో శుభలేఖ పట్టుకొచ్చినట్టుందే' అన్నారు రాజశేఖరం గారు.

'నా మేరేజ్ అండీ' అంటూ ఆయ నకు పత్రికను అందించాను.

'గుడ్...గుడ్' అంటూ దాన్ని అందు కున్నారాయన.


'ఎవరితో? ఇంత సడన్‌గా చేసుకుం టున్నావేమిటి!' అడిగింది పార్వతి ఆశ్చర్యపోతున్నట్టు.


'నా మేనమామ కూతురు ఉషతో నండీ' అన్నాను. అలా అంటూ సుమిత్ర వైపు చూశాను. ఈ సంభాషణ వింటున్న ఆమె ముఖంలో ఎలాంటి భావాలు ప్రద ర్శితవౌతాయో నని. కాని ఆమెమట్టుకు నిశ్చలంగా, నిర్మలంగానె వున్నట్టు క పించింది. ఆమెలో ఎలాంటి మార్పు కలగక పోవడం నాలో ఆశ్చర్యాన్ని కలి గించింది.

'తప్పకుండా మీరంతా పెళ్లికిరావాలి' అని చెప్పి, లేచి వచ్చేశాను.

నే నక్కడ వున్నంతసేపూ సుమిత్ర మాట్లాడలేదు. నేను వెడుతున్నప్పుడైనా మాట్లాడుతుందనుకున్నాను. కాని అలా జరగలేదు. నా మనస్సెందుకో బాధ పడింది. సుమిత్రకు అన్యాయం చేస్తున్నా నేమో ననిపించింది. సుమిత్రతో ఒక సారి మాట్లాడివుంటే బాగుండేది అను కున్నాను. ఆ రోజు రాత్రి నాకు సరిగా నిద్రరాలేదు. సుమిత్ర రూపమే పదే పదే కనిపించింది నిద్రలో.

ఆ మర్నాడు సుమిత్రతో ఏదో మాట్లాడి వస్తేనేకాని నా మనస్సుకి శాంతి వుండదని — బాగా ఆలోచించేక తెలిసివచ్చింది. అందుకే చీకటిపడ్డాక చల్లటిగాలి వీస్తున్నా! రాజశేఖరంగారి యింటికి బయలుదేరాను, సుమిత్రతో మాట్లాడి వద్దామని. కాని అప్పటికే సుమిత్ర ఈ లోకాన్ని విడిచి వెళ్ళి పోయింది. ●





ఏంకావాలి సార్?
ఫ్రిడ్జ్ గ్లాసుల మంచినీళ్ళు ఓ కాఫీ....
ఎండా కాలం
కుటుంబసమేతంగా ఎక్కడికెళ్తా?...
గంగలూరికి! పుష్కరాలు రాలేదుగా! స్నానానికి పోతున్నాం!
అసలు.. ఆ జనాలు ఫేనుగాలి కోసం వచ్చారో బట్టల కోసం వచ్చారో వెళ్ళి కనుక్కో!!
వస్త్రాలయం
వేడిగా ఏంవున్నాయ్
మంచినీళ్ళు కూడా వేడిగా వున్నాయ్!... వేసంకాలం మరి...
ఏమయిందే? వడదెబ్బ తగిలిందా?
లేదు! పేపర్లో నిన్నటి ఉష్ణోగ్రత ఎన్ని డిగ్రీలో చూశారు....
ఏం గురూగారూ తీర్థయాత్రకా?
నా బొంద.. ఆఫీసుకే! దాహం వేసినప్పుడల్లా తేవ తేక.. కూజా! కరెంటుపోతే విసురుకోడానికి విసనకర్ర.
సుబ్బారావ్—


ఎండలు.. ఎండలు!
ఇందిర ప్రభుత్వంపై అసంతృప్తి
ఈ ఎండలకు యీ గొడుగు చాలదు కాబోలు!
రాష్ట్ర సమస్యలు
ఇక్కడ ఎక్కువగా మాట్లాడ వద్దుంది! దాహం వేస్తే తాగడానికి మంచినీళ్ళు కూడా లేవుట!
అది తెలిసే రెండు సోడా కాయలు తెచ్చుకున్నా!
ఎండలూ.. ధరలూ మండిపోతున్నాయి! మంచినీళ్ళు కూడా దొరకటం లేదు ఏం చెయ్యాలో తెలీటం లేదు!
లైఫ్ ఇన్సూరెన్స్ చెయ్యండి!
మా వూళ్ళో మంచినీళ్ళ బావి ఒకటే వుంది! తాగడానికి నీళ్ళు సరిపోటం లేదు!
కారం తగ్గించుకు తినండి! మంచి నీళ్ళ ఖర్చు తగ్గుతుంది!
సుబ్బారావ్



నండూరి విఠల్

జరిగిన కథ

స్వామికి స్కూల్లో టీచరు ఉద్యోగంతోపాటు రఘుపతిగారింట్లో ఆశ్రయంకూడా దొరకటంతో అదృష్టవంతుడ్ని అనుకున్నాడు. అయితే రఘుపతి గారమ్మాయి పావనికి ప్రైవేటు చెప్పాల్సి వచ్చేటప్పటికి అతడికి పచ్చి వెలక్కాయ గొంతున వడ్డట్లయింది. పావని గడుగ్గాయి. ఎప్పుడూ నవ్వుతూ తుళ్ళుతూ వుండే ఆ అమ్మాయి స్వామికి కాస్త ఇబ్బందిగానే తయారయ్యింది. స్వామి తల్లి వచ్చి మామయ్య కూతురు శ్రీదేవిని జ్ఞాపకం చేసి వెళ్ళింది. శ్రీదేవి గురించిన జ్ఞాపకాలు స్వామిని గతచరిత్రలోకి మళ్ళించాయి. రంగా జమ్మని తన యింటికే తీసుకురమ్మని సీతమ్మ రాజయ్యగారిని కోరుతుంది. అప్పుడు రాజయ్యని అంతా ద్వేషిస్తారు. అతను కాస్త డబ్బు సంపాదించగానే మంగపతి మళ్ళీ ఆయన్ని ఆశ్రయించాడు. శ్రీదేవి పుట్టగానే స్వామికి భార్య అన్నాడు మంగపతి అనాడు.

8

ఇంచుమించు రోజూ తల్లికీ కూతురుకూ యిటువంటి పోట్లాటలూ— వాగ్యుద్ధాలూ జరగడం తాను వినడం స్వామికి అలవాటైపోయింది. పావని ప్రవర్తన తల్లికి నచ్చదు. తల్లి ధోరణి పావనికి గిట్టదు.

ఒకనాడు స్వామి యింటికి వచ్చేటప్పటికి— తల్లీ బిడ్డలమధ్య అంతకుముందు తాను విననంత తీవ్రంగా యుద్ధం జరుగుతూంది. ఉద్రేకాలుహెచ్చి—ఒకరు వింటారనే భయంకూడా లేకుండా పెద్దగా కేకలు పెట్టుకుంటున్నారు.

రఘుపతిగారికి యింటిగొడవలు ఎన్నడూ పట్టేవికాదు. ఆ కోనేటిరావు కోపరేటివు బాంకు ప్రెసిడెంటుగా ఉన్నంతకాలం ఆయనగారి ఆత్మకు శాంతి లభించేటట్లు లేదు. అతగాడి అంతం చూడాలనే పట్టుదలతో యింటి పట్టుపట్టకుండా తిరుగుతున్నారు. కాసేపటికి అసలు విషయం అర్థమయింది స్వామికి.

పెళ్ళిళ్ల పేరయ్యగారు శారదమ్మగారి దగ్గర వచ్చేనోటు తీసుకెళ్ళి—'తిరిగి తిరిగి'— ఒక సంబంధాన్ని మూట కట్టుకొచ్చారు. 'రెండో పెళ్ళి అన్నమాటే గాని—నలభై దాటలేదమ్మా చెల్లెమ్మా. కావలసినంత ఆస్తివుంది' అని చెప్పడం మొదలుపెట్టాడుట. పావనమ్మకూ ఆయనకూమధ్య మహాసంగ్రామమే జరిగింది. చివరకు ఆయనకూడా సహనాన్ని కోల్పోయినా మంచితనం వదలగనీ లేకపోతే ఈ గయ్యాళి గంపను ఏ బడుద్ధాయి చేసుకుంటాడే? కాళ్లకు బలపాలు కట్టుకుని—దేశమంతా తిరిగి—సహాయం చేద్దామని వచ్చా. చావనీ చెల్లెమ్మా. దాని చావు అది చావనీ' అంటూ లేచి వెళ్ళిపోయాడు పేరయ్యగారు, శారదమ్మగారు ఎంత బ్రతిమలాడుతున్నా వినిపించుకోకుండా.

'పెద్దా చిన్నా లేకుండా, యింటికొచ్చిన పెద్దమనిషిని — అంతేసిమాట లంటావుంటే పాపిష్టిదానా' అంటూ మెడవంచి లేనివోపిక తెచ్చుకుని వాయించింది కుమార్తెను శారదమ్మగారు.

ఈ యుద్ధం ముమ్మరంగా జరుగుతున్న సమయంలో రఘుపతిగారు లోపలికి వస్తూ — విషయం గ్రహించి 'నేను బ్రతికున్నానే యింకా. దానికి పెళ్ళిచేయవలసినవాణ్ణి—సంబంధం చూడవలసినవాణ్ణి — నేనా ఆ పేరయ్యా? అసలు ఆ గాడిదను మళ్ళీ యింట్లో ఎందుకు అడుగుపెట్టనిచ్చావ్? నిక్షేపంలాంటి సంబంధం చూస్తా చూడు' అన్నారు.

భర్త నోటనుండి అటువంటి చల్లని మాట వినడం అంతకుముందు శారదమ్మగారికి అలవాటులేక 'నే బ్రతికుండగానె నంటూరా?' అంది వ్యంగ్యంగా.

'అంత తొందరగా పోవులే మన ఘటాలు' స్వామి గదిలోకొచ్చి— 'ఇవాళ మాజీవీడు వెళ్లానయ్యా. మీ అమ్మగారు కనిపించారు అవధానిగారింట్లో. నువ్వు రాలేదేమిటని ఎదురుచూస్తున్నారట' అన్నారు

'అవధానిగారింట్లో తల్లి వంటలు చేసుకు బ్రతుకుతున్నదన్న విషయం రఘుపతిగారికి తెలిపిందన్నమాట' అనుకున్నాడు.

అది తప్పని కాదు: కాని చెప్పుకోవలసిన విషయమనిపించలేదు స్వామికి.

మర్నాడు తల్లి సీతమ్మగారు 'కుమారునికి చిరాయుష్యగా దీవించి వ్రాయించునది' అంటూ శాస్త్రిగారితో వ్రాయించిన ఉత్తరం స్వామికి అందింది.

ఆ ఉత్తరంలో మొదటిభాగం స్వామి ఊహించినదే. సమాధానం కోసం మళ్లీ వచ్చిన మేనమామకు — సంబంధం యిష్టంలేదనీ మరొక సంబంధం పెండ్రాలే చూసుకోవడం మంచిదనీ — స్పష్టంగా చెప్పడం జరిగిందట.

రెండవ భాగంలో తల్లి వ్రాయించిన విషయం మాత్రం స్వామి ఊహించింది కాదు.

శాస్త్రిగారు కొనసాగిస్తూ లేఖను 'నువ్వు బస చేస్తున్న యింటి యజమాని రఘుపతిగారు నిన్న యిక్కడ అమ్మగారితో మాట్లాడారు. ఆ కుటుంబం గురించి అమ్మగారు చాలా ఆశలు పెట్టుకున్నారు. పిల్ల బావుంటుందనీ—సంప్రదాయం సలక్షణమైనదనీ—ఆమెగారి అభిప్రాయం. నీకూ ఉద్యోగం అయింది గనుకనున్నూ, ఆమెకూ పెద్దతనం వచ్చింది గనుకనున్నూ, అంతా బాగుండగానే ఈ వివాహం జరగడం అత్యవసరమనుకుంటున్నారు మీ అమ్మగారు. మూఢ మాసానికి ముందే ఆ మూడు ముళ్లూ వేయించడం జరగాలని అభిప్రాయం. నీ ఉద్దేశం తిరుగు టపాలో వ్రాస్తే—మేము ఉభయులమూ వచ్చి రఘుపతిగారితో మాట్లాడగలం. నిన్న వచ్చినప్పుడే ఆయన చెవిన ఈ విషయం వేయడం జరిగింది. ఆయన కూడా సుముఖంగా ఉన్నట్టే కనిపించారు' అంటూ ఉటంకించారు.

ఇది స్వామికి ఊహించని పరిణామం.

తల్లి మాట కాదనే అధికారం తనకి జీవితంలో లేదని నమ్మిన మనిషి స్వామి.

సృష్టిలో ప్రతి తల్లికీ ఋణపడి వుండక తప్పదు బిడ్డగా జన్మనెత్తినప్పుడు. కాని తన ఋణం అంతకు మించినది. తండ్రి లేని లోటు తల్లి తీర్చింది. ఎంత సుదీర్ఘకాలం ఆ బరువు భరించిందో తృప్తిగా తనకు తెలుసు. ఈ ప్రపంచానికి ఆ ప్రాణిని కట్టి నిలబెట్టిన బంధమేమిటో గూడా అతడు మరిచిపోలేదు. అబలగా పుట్టినా, నిరూపించుకుంది సబలగా. అంతకు ముందు యింట్లోనుంచి కాలు బయట పెట్టిన మనిషి కాకపోయినా—మొండి ధైర్యంతో ఉన్న ఊరు వదిలి—నూజివీడు చేరింది. మండుటెండలో బస్సు దిగి, తల్లి వెంట నడుస్తూ—జమీందారుగారి సత్రానికి నడిచిపోయిన రోజు తనకి గుర్తుంది. చెప్పులు లేని యిద్దరి కాళ్లూ పెనం మీద పడిన టమోటాల మాదిరి వ్రేలిపోతున్నప్పుడు — పది క్షణాలు చెట్టు క్రింద నిలబడి—కందిన తన కాళ్లబాధ గుర్తుకు రాక, తనను దగ్గరకు తీసుకుని నిట్టూర్పు విడిచిన తల్లి ఊపిరి తనకు కలిగించిన ఊరట అల్పమైంది కాదు.

నూజివీడు చేరింతర్వాత పోగొట్టుకున్న సౌభాగ్యం గురించి ఎన్నడూ కంట తడి పెట్టలేదు సీతమ్మగారు. బ్రాహ్మణ భోజన హోటలుకు చెరువు నుంచి తెచ్చి మంచినీళ్లు పోసి, పప్పులూ పచ్చళ్లూ రుబ్బి తనను చదివించింది కొన్నాళ్లు. చౌదరయ్య హోటలొచ్చి—ఆ హోటలు మూతపడటంతో వడియాలూ అప్పడాలూ పెట్టి అమ్మి తనను బ్రతికించింది మరి కొన్నాళ్లు.

ఆ తర్వాత అవధానిగారి యింట్లో



మమత

వంటలుచేస్తూ తన బ్రతుకును వెళ్ళబెట్టింది. ఆ నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో అమ్మలను చూశాడు 'అమ్మ'లో. ఆరోగ్యం దిగజారి, ముఖం ముడతలుపడి, నడుంవంగి అకాలంలో తల ముగ్గుబుట్టలా నెరిసి—ఆయాసపడుతున్నా సీతమ్మగారికి చాకిరిచేస్తే వోపిక తగ్గలేదు, ఆ వోపిక శరీరంలోంచి పుట్టింది కాదు మనస్సులోనుంచి. రెండు పళ్ళు ఊడాయి అవధానిగారింటి బావి దగ్గర వోపికలేక కాలుజారిపడితే. రక్తపు మరకలు—తెల్లటి పమిటచెంగు కప్పుకున్న బోసినోటితో అమ్మ 'వంటకు రెండు రోజులు శలవ' పెట్టి యింటికి వచ్చి నవ్వుతూ వెక్కి వెక్కి ఏడ్చాడు స్వామి. 'చదువుమాని ఉద్యోగం చేస్తానమ్మా. నువ్వు వంటలకు వెళ్ళటానికి వీలులేదు' అంటూ మొండిపట్టు పట్టాడు. తన ముక్కు పమిట చెంగుతో అపేక్షగా తుడిచింది అమ్మ. తన కన్నీళ్ళతో తడిసాయి చెంపలను తాకిన అమ్మ పెదవులు.

'ఇంకా ఎన్నాళ్ళు బాబూ! మూడేళ్ళు నాకీబాధలు. ఆ నూన్యాలు ఫైన అయిందనిపిస్తే నా కష్టాలు గట్టెక్కినట్లేరా తండ్రీ' అంటూ వళ్ళో కూర్చోపెట్టుకుని తలనిమిరింది 'అమ్మ'.

బోసినోటి అమ్మ—వంటలక్క అమ్మ—పెళ్ళిపోయిన అమ్మ—తనకోసం బ్రతుకుతున్న అమ్మ—

ఆరూపం చూశాడు—

తండ్రి బ్రతికి వున్న కారెక్కి తిరుగుతున్న రోజున—తన పుట్టిన రోజుకు—వంచి పట్టుచీర కట్టుకొని—వంటెడు నగలతోబాటు మెరుస్తున్న వడ్డాణంతో—భర్త 'తోలుతున్న' కారులో నాలుగు వీధులూ తిరిగి ఊరందరిని ఘనంగా పేరంటం పిలుస్తున్న అమ్మరూపం చూశాడు ఆనాడు. ఆ రెండురూపాలూ—రెంటిమధ్యనూ స్వర్గ నరకాలమధ్య మున్నంత దూరమున్నా—ప్రేముకట్టే పదిలంగా గుండెల్లో పదిలపరచుకున్నాడు స్వామి.

'కాసి కాసంత' కుంకుమ రవ్వంత చెమటతో తడిసి చెదిరి నుదిటిపై పాకుతుండగా—మూడు రూపాయల పావలా జీతంతో [illegible] తన నెత్తినపోస్తూ — ఎగిరి ఘల్లుమంటూ క్రిందపడుతున్న కాసులను ఏరుకునే సంరంభంలో తోటిపిల్లలు కుస్తీలు పడుతున్నప్పుడు—ముఖమంతా నిండి పోలువంతా వెలిగించిన తల్లినవ్వు తనకు తెలుసు—ఆనాటిది.

ఈనాటిది—పడి పళ్ళపోగొట్టుకుని—నాచినబోసి నోటికి వేడినీటి కాపడం పెట్టుకుంటున్న తల్లి నిట్టూర్పు తనకు తెలుసు.

కొమూరు అగ్రహారంలో వున్న రోజులలో తమ యింటిప్రక్క నున్న గురునాథంగారమ్మాయి—రోహిణి — పెళ్ళి అయి మాటిపిడు కాపురానికి వచ్చి — సీతమ్మగారిని చూసి 'అలా బ్రతికావు అత్తయ్యా! చివరకు యిలా అయిపోయావా?' అంటూ పరామర్శించి వస్తుంటే 'ఇంకా ఎన్నాళ్ళలే తల్లీ — స్వాములు ఆ ఇమ్యాలు ఫైనలు అయిందనిపిస్తే నాకింక బెంగలేదు. నా తపస్సు ఫలించినట్లే—మొన్న మూణ్ణెల్ల పరీక్షలకు క్లాసు మొత్తంమీద ఫస్టు వచ్చాడట' అంటూ గర్వంగా చెప్పుకుంది సీతమ్మగారు.

ఆ మర్నాడు గురునాథంగారే స్వయంగా వచ్చి 'నీకు చాలా అన్యాయం చేసిపోయాడమ్మా బావ.' అంటూ ఓదార్చటానికి ప్రయత్నించారు.

'ఇందులో ఆయన చేసిం దేముందన్నయ్యా? నోడలు బళ్ళూ — బళ్ళు నోడలూ కావడం ఈ ప్రపంచంలో ఎన్నడూ వున్నదేగదా? ఎప్పుడూ లాభమే వస్తే ఈ ప్రపంచంలో వ్యాపారానికి దిగని పెద్దమనిషెవడుంటాడు చెప్పు?' అంటూ ఎదురుప్రశ్న వేసింది సీతమ్మగారు.

'నీమాటలు కేంలే సీతమ్మా—చెడ తిరుగుళ్ళు తిరిగి — అడ్డమైన గాడిదలనూ నమ్మి, తాళం చెయ్యి అప్పజెప్పి—తగలేసి ఆస్తంతా వీధిపాలు చేశాడు మిమ్మల్ని చివరకు.'

'అలా ఎందుకనుకోవాలన్నయ్యా? బ్రతికినన్నాళ్ళూ మహరాజులా బ్రతికారు. పదిమందికీ పెట్టారుగాని—ఒకరి సొమ్ము [illegible] తిన్న పాపాన పోలేదు. పల్లకి మీద ఊరేగుతున్నట్లే వెళ్ళిపోయారు కడిగిన ముత్యంలా.'

మూడవరోజు పరామర్శకు వచ్చిన గురునాథంగారి భార్య కోదండమ్మగారు 'నా కళ్ళు కాలిపోనూ! చివరకు వంటలు చేసుకు బ్రతుకుతున్నావా వదినా?' అంటూ చీది తుడుచుకుంది ముక్కు.

'తప్పేముంది వదినా? యింకా ఆ ఏడు కొండలవాడు శక్తి యిచ్చాడు గనుక — ఇబ్బంది లేకుండా బిడ్డకింత అన్నం పెట్టుకొని నేను తినగలుగుతున్నాను. ఇంకెన్నాళ్ళలే — ఆ యిమ్యాలు ఫైన లయిందనిపిస్తే తండ్రిలా వాడు కూడా బ్రతుకుతాడు రాజాలా.'

'మహా మొండిమనిషి లెద్దూ సీతమ్మ తల్లి' అంది కోదండమ్మగారు యింటికి వచ్చి కుమార్తె రోహిణితో.

'నాకే జాలేసిందమ్మా అత్తయ్యను చూస్తే.'

'పాడు—ఆ స్వాములు—ఆ ఇమ్యాలు ఫైనలు పాసయ్యేదెప్పుడో ఈవిడ గారికి తిండి పెట్టేదెప్పుడో. ఆ రాబోయే పెళ్ళాం అతగాడికి వంచదార పాకం కాకుండా వుండాలిగదా?'

ఎవరు ఎన్ని రకాలుగా వ్యాఖ్యానం చేసినా—'సీతమ్మగారు గుండెనిబ్బరం గల మనిషి' అనే విషయంలో రెండు అభిప్రాయాలు వినిపించలేదు పరగణా మొత్తం మీద.

అంత గుండెనిబ్బరం గల మనిషి గూడా అర్ధరాత్రి నీటిబుగ్గలై పొంగుతున్న కళ్ళను తుడుచుకుంటూ మౌనంగా రోదించడం—స్వామికి తెలుసు. కొడుకు నిద్ర పోయాడనుకుని—సెగలై పొగలై రగిలిన ఆ తల్లి గుండెల కుంపటి వెచ్చదనంలో కాలి కాలి ఎర్రబడిన తన మనస్సు—ఆ దేవత విషయంలో తనను మోసం చేయదని తనకు తెలుసు.

అవధాని గారింట్లో వంటలూ పిండి వంటలూ తడిబట్టతో చేసి, వడ్డించి యింటికి శరీరాన్ని జేరవేసి, సొంతి, గంధం నుదుటికి పట్టించి, అలాగే తనకు తిండి పెట్టి, తాను తిన్నట్టు తనకోసం నటించి— మంచం మీద వ్రాలిపోయి, నీరసమో నిద్రో అతి

ముక వత్తిగిల్లి ఊపిరాడక కాసేపు కూర్చొని— కూర్చోలేకపడుకొని—ఆయాస పడుతున్న ఆవేదనామూర్తి కనుకొలకుల నుండి—కారుతున్న అమృతధార తనకు ఆయువు పోస్తున్నదని తెలిసినా—అర్థం కాని బాధతో మూలిగిన తన మనస్సు— ఎందుకు మోసం చేస్తుంది ఆ దేవతను?

తన జీవితం తల్లిదయింది.

తల్లి వేదన తరంగాలై తన గుండె లను తాకింది.

ఒకటి ధ్వని—మరొకటి ప్రతిధ్వని.

ఒకటి బింబం — మరొకటి ప్రతి బింబం.

ధ్వనికి ధ్వని మారుపలికినట్లు.

కదిలిన బింబాన్ని అనుసరించి ప్రతి బింబం కంపించినట్లు—

మెదిలింది స్వామి మనస్సు—

నాడూ—నేడూ—

తాను అరిపోతూ లోకానికి వెలుగు నిచ్చే జ్యోతిలా — తన సుఖాన్ని ఆవిరి చేసుకుంటూ తాను కన్నబిడ్డలకు ఆయువు పోస్తోంది తల్లి—జ్యోతిర్మయి! ఆ వెలుగు లోనే తన జీవితానికి అర్థాన్ని వెతుక్కో వలసిన ప్రాణం తనది. వివాహ విషయం లోనే కాదు—విషాన్ని భక్షించమని తల్లి నంపో చెప్పినా — అది తనకు ఆదేశమే అవుతుంది. దైవ శాసనాన్ని తిరస్కరించ గల శక్తి అల్ప జీవులకుండదు — అను కున్నాడు స్వామి.

పేరమ్మగారు వ్రాయించిన ఉత్తరం ఒకటికి పదిసార్లు చదివాడు. తల్లితో తాను గడపిన జీవితం కళ్ళముందు మెది లింది. అలా జరిగితే పావనితో తాను గడపబోతున్న జీవితం మనస్సులో తళుక్కు మంది మెరుపులా.

'మాష్టారూ'

ఎవరో విసరగా వదిలిన అత్తరు బుడ్డిగా ఒక్క విసురున వచ్చింది పావని పుస్తకాలు చేత బుచ్చుకొని స్వామి గదిలోకి.

'ఒక బ్రహ్మాండమైన నిర్ణయం మాష్టారూ'?

'? ! ? !'

'జీవితంలో పెళ్ళి చేసుకోగూడదని నిర్ణయించుకున్నానండి. అమ్మతో జరిగిన రామాయణ మహాభారతాలన్నీ విన్నారు కదా? నేను కొత్తరకంగా వుండుతున్నా నట ఆవిడగారి గుండెలమీద. పీకులో అడుక్కుతింటావట. కుమిలికుమిలి ఏడ్వా అనుకోండి. పెళ్ళికాకపోతే ఆడది బ్రతక లేదంటారా? భారతమ్మ బాబాయి కూతురు టైపు వుద్యోగం చేసుకు బ్రతకడంలా? మెట్రిక్కు ప్యాసై. నేను మాత్రం ఎందుకు బ్రతకలేను? అనిపించింది. ఇవాళ నుంచి చాలా సీరియస్‌గా చదవా లని మనం నిశ్చయం చేసుకున్నాం'

నిశ్చయంగానే చెప్పిందీ మాటలు పావని.

ఆ రోజు పాఠం చెప్పాడు స్వామి.

అమిత శ్రద్ధాసక్తులతో నేర్చుకుం టున్న పావనిని అలాగే రెప్పలార్పకుండా ఎంతోసేపు చూస్తూ కూర్చున్న స్వామి ఆలోచనలు పరిపరి విధాలుగా పరుగులు తీసినై.

ఎన్నడూ అటువంటి దృష్టితో పావనిని గురించి ఆలోచించలేదు స్వామి. తలవంచుకుని మాట్లాడేవాడు. వోణీ తగిలినప్పుడు సరిహద్దు జరిగినంత బాధ పడ్డాడు. 'ఏమండీ!' అని పిలవడం అల వాటై పోయింది. చదువుకునే రోజుల్లో సైకాలజీ చెపుతున్న మాష్టారు ముద్దుగా భార్యత్వాన్ని 'ఏమగా! చాకలి మూటా—చింపిరి తట్టా—' ఇత్యాది పర్యాయపదాలతో పిలిచేవాడు. సైకాలజీ చదివి చదివి చెప్పి చెప్పి — అనుభవంతో తల నెరసినతర్వాత 'ఆడ దాన్ని ఎంతగట్టిగా తిడితే అంత మెత్తగా లొంగి మాట వింటుంది' అనే సృష్టి సత్యం తెలుసుకున్న మాష్టారాయన. ఎదురుగుండా కూర్చుని — భవిష్యత్తులో దాగిన తమ దాంపత్యాన్ని గురించి జిగి బిగిగా అల్లుకుంటున్న ఆశల పందిరుల క్రింద దోబూచులాడుతున్న స్వామికి — ఆ సైకాలజీ మాష్టారి 'ముద్దు పిలు పుల సైకాలజీ' అర్థంకాలేదు.

రోజు రోజుకూ చదువు విషయంలో పావని శ్రద్ధ పెరుగుతున్నదేగాని తరగడం లేదు.

'నీలాంటి సమర్థుడైన మాష్టారు పాఠం చెబితే అమ్మాయి ఎన్నడో పాసయ్యే దయ్యా మెట్రిక్కు. ఆ పరాంకుశాన్ని కొన్నాళ్ళు పెట్టా: లోకిరి విధవనుకో పళ్ళు ఊడకొట్టించుకునే వరకూ తెచ్చు కున్నాడు. నీలాంటి బుద్ధిమంతుల్ని దొరకడం కష్టం బాబూ ఈ రోజుల్లో' అంటూ దీపం ముందు కూర్చుని వంచిన తల యెత్తకుండా ఇగ్లీషు పాఠం వల్లె వేస్తున్న కూతురిని చూసి అబ్బురపడి పోతూ అభినందించారు రఘుపతిగారు.

'ఎటువంటి ఘటాలూ లొంగతీయ లేక పోయారు నాయనా ఈ గడుగ్గాయిని. పావనమ్మ తల్లికి ఇంత కుదురొస్తుం దని జీవితంలో కల కనలేదు సుమా. ఆడది తిరిగి చెడింది — మగాడు తిరక్క చెడ్డాడూ అని—ఇప్పుడు గడపలోంచి కాలు బయట పెట్టటం లేదనుకో ని దయవల్ల' అంది పళ్ళెండు ఫలహార తినమంటూ టేబిలుమీద పెట్టినా శారదమ్మగారు.

ఉదయం లేవగానే వ్యయంగా కాఫీ పెట్టి 'మాష్టారికి' తెచ్చి ఇచ్చేది పావని, అలాగే నివ్వెరపోతూ కాఫీ వెచ్చ దనంలో కమ్మదనం ఆఘ్రాణిస్తూ వేళ్ళకు వ్రేళ్ళతాకి తుళ్ళిపడ్డ చేత నుండి చిందిపడ్డ కాఫీ మరకల్ని పమిట చెంగుతో 'సారీ' అంటూ తుడుస్తూ ఢీకొని పక్కున నవ్విన పావని ముఖం— తాను అంతకుముందు అనుకున్న దాని కంటె అందమయిందని గ్రహించాడు స్వామి..

తనకు తెలియకుండానే పావనికి పాఠాలు చెప్పాలని— ఆ చేతులతో తెచ్చిన కమ్మని కాఫీ త్రాగాలనీ — తన మనస్సు తొందరపడుతున్నది స్వామి.

'రేపే రాయాలి అమ్మకు ఉత్తరం' అనుకుంటూ, ఇన్నాళ్ళూ సిగ్గులాంటిది అడ్డొచ్చి రాయనీయకుండా తన నేను లకు వేసిన బంగారు సంకెళ్ళను — ఆ ఉదయం కాఫీ మరకలు తుడిచే సందర్ భంలో ఢీకొట్టిన పావని ముఖం గుర్తుకు వచ్చి—ఒక్కసారి తెంపుకుని - తియ్యటి బాధ—వంటిని వింటిలా విరిచింతర్వాత అవలించి— చలొచ్చి— రగ్గులో దూర్చు న్నాడు స్వామి కళ్ళుమూసుకుని రగ్గు వెచ్చదనంలో మునిగి, సిగ్గుతెరలను విప్ పించుకున్న మనస్సు రంగురంగుల కలల

కోసం వెంపర్లాట ప్రారంభించింది.

*   *   *

మెరపుతీగ —చూసిన కళ్ళే తెలుసుకో గలవా సౌందర్యాన్ని. వర్ణన ప్రయోజనకరం కాదేమో. చూసినవాళ్ళకు వర్ణనతో పనిలేదుగనక. చూడనికళ్ళకు ఎటువంటి వర్ణనైనా ఎక్కువ సహాయం చేయలేదు గనక. ఆ అలంకారాలు కూర్చినా పేర్చినా — నీడనుమాచి నిజరూపాన్ని గుర్తు పట్టాలన్న వ్యర్థ ప్రయాసే మిగులుతుందేమో.

నీడవేరు — నిజంవేరు.

పోలికలున్నా—కొంతవరకే.

ఒక స్త్రీని — ఒక పురుషుడు ఎంత దగ్గరనుంచి చూడగలడో—అంత దగ్గర నుంచి చూసిన స్వామి — మహా రచయితగా పుట్టి తన జీవిత కావ్యాన్ని వ్రాసినా— 'ఏ తేనెటీగ కుట్టింది ఇదుణే నీ వెంత లను ?

ఈ తీరుగా కందింది గులాబీపూతలా!' అంటూ వర్ణనతో ప్రారంభించినా — పావని రూపాన్ని పాఠకులకళ్ళకు కట్టటం సాధ్యంకాదేమో.

ఆ పరిమళాల వుత్తడిబొమ్మ తుంటరి కన్నులు చిట్లించి క్రీగంటచూసినా —జారుతున్న పయ్యెద విదిలించి బిగిగా కప్పుకొని — త్రుళ్లిన సిగ్గును వలికి పోకుండా వంటి కొసలతో పెదవులు కొరికి పట్టి నవ్వి— తత్తరపాటున కదులుతూ చేతికి చేయి తాకించినా — ఆ చూపులో ఆ చిరునవ్వులలో, ఆ స్పర్శలో — ఎదజేరి పొంగిపొర్లే పయ్యెద మేలి ముసుగునుండి తొంగిచూస్తున్న విచ్చీ విచ్చని ఆ వయసు సొగసులో తళుక్కుమంటున్న మెరపులను— స్వామిమాత్రం వర్ణించగలడని నాకు నమ్మకం లేదు.

విజ్ఞాన శాస్త్రంతెరిచి ప్రతికొమ్మంతో కుస్తీ పడుతున్న పావనినిచూసి 'పాపం! యింకముందు ఈ శిష్యురాలు కుస్తీపట్టవలసింది పాకశాస్త్రంతో' అనుకున్నాడు స్వామి ఆమెరుపును చూస్తూ.

ఊహించిన కొద్దీ మనసు మనసుగా చిత్ర విచిత్రమైన చిత్రాలు — మనో ఫలకంమీద మెరుస్తున్నాయి స్వామికి. అస్పష్టమైన జీవన నాదస్వరంతో విశృంఖలంగా వళ్ళు విరుచుకుంటూ నాట్యం చేస్తున్న ఊహాలవ. ఊహాల గుసగుసలు.

'ఇంతకాలం తనగుండెల గదులచాటున —అంతరాంతరాలాల్లో నిద్రాణంగా దాగి— చైతన్య వాహినిగా పొంగుతున్న రహస్యాల గుసగుసలు. భవిష్యజ్జీవితాన్ని స్వప్న సౌధంతోనికి పోమ్మంటూ—లోని మాధుర్యాన్ని జుర్రుకొమ్మంటూ హెచ్చరిస్తున్న గుసగుసలు.

వింతగా కనిపిస్తున్న స్వప్న సౌధం పావని తనకేనాడు—తాను పరిశోధకునిలా శోధించాలి గనుకన్నా ఆ మహా సౌధంలో వెన్నెలవంపుల రహస్య గాథలను చదువుకుంటున్న పావనిని — రహస్యాన్ని శోధిస్తున్న పరిశోధనలాగే కాగుతున్న కళ్ళతో చూస్తూ నిట్టూర్చాడు స్వామి.

'ఏమిటి మాష్టారు అంత దీర్ఘంగా విడిచేస్తున్నారు నిట్టూర్పులు? ఆకలి వేస్తోందా?'

'కాదండీ!'

'కడుపు నొప్పా'

'లేదండీ'

'మరి?'

వెర్రిగా నవ్వాడు స్వామి మరోసారి నిట్టూర్చి.

తొలిసారి తొణికి తందరించిన గుండెల అలుపు.

'ఏం చేస్తున్నారు మా స్వామీగారూ ఈ రివేళ ?'

'పచ్చిపులుసు — ' అన్నాడు స్వామి త్రుళ్ళిపడి.

'పాపం! ఎన్ని కష్టాలొచ్చాయ్ మాష్టారూ ?'

'ఏముందండీ కష్టం ?'

'కష్టాలుకాక ఏమిటి చెప్పండి? ఈ వంట—ఈ చాకిరీ—ఎప్పటికి తీరతాయంటారు మీ బాధలు ?'

'మీరు చెప్పండి'

'ఏం పాడో. మగాళ్ళు వంటచేయడం చూస్తుంటే నాకండీ...'

నడవలో బియ్యమేరుకుంటున్న శారదమ్మగారు 'ఆడవాళ్ళు దేశాలుచుట్టూ తిరుగుతున్న రోజులొస్తే మగవాళ్ళు వంటింట్లో కాపురంచేయక ఏం చేస్తారు?

డాక్టర్ సలహా

థాలిడోమయిడ్ కొత్త విశేషాలు!

'థాలిడోమయిడ్'ని గురించి ఇదివరకే మళ్ళీ చికిత్స కావాలి. మీరు వినే ఉంటారు. ఈ (సాధారణంగా మత్తుమందులు మందుని పుచ్చుకున్న కొందరు వాడ్తారు) గర్భవతుల పిల్లలు వికలాంగులుగా పుట్టారు. దీనిని గురించి చాలా గొడవ అయింది.

ఎందుకు ఇటువంటి ఘోరం జరిగిందని పరిశోధనలు జరుపుతున్నారు ఈ పరిశోధనలవల్ల ఒక సిద్ధాంతం బయటపడ్తోంది. దీని ప్రకారం, థాలిడోమయిడ్ కొందరు వనితలకి పడేదు.

ఈ మందేకాదు, తక్కిన మందులకీ ఈ గుణం ఉంది.

మరి దీనికి విరుగుడు ఏమిటి?




మామూలుగా వాడే ఎన్నో జంతువులమీద చేసిన పరిశోధనలు ఎందుకోవడవు జలు నలనిపట్టి థాలిడోమయిడ్‌కి బుకే వాడే ఎట్రోపిన్, బెల్లడొనా, బొగాణెని డోనాలవల్ల కొందరిని కలవరం, పెయ్యావచ్చు మూర్ఛ రావచ్చు. ఇవి పోవ

(కాపీరయిటు)

సీ అర్చిన్

జమ్మి కోనేటిరావు



సీ అర్చిన్‌లు సముద్రంలోని ముళ్ళ జంతువులు. 'సముద్ర నక్షత్రాల' విభాగానికి చెందుతాయి. సున్నపు ఫలకాలు దగ్గరగా చేర్చి సుమారు గోళాకారంగా ఏర్పడిన కవచాలు కల్గిన జీవులు. ఈ కవచాలమీద ఎన్నో ముళ్ళుంటాయి. కండరాల సహాయంతో ఈ ముళ్ళు అన్ని దిక్కులకీ కదుల్తాయి. దీనివల్లనే అది సిటి అడుగున నడువ గల్గుతుంది. శత్రువులనించి రక్షించుకో గల్గుతుంది. తలా తోకా లేని జీవి కాబట్టి శరీరం యధాలాపంగా ఏ దిక్కుకైనా పోగల్గుతుంది. నోరు క్రిందికి నేలని ఆనుతూ ఉంటుంది. నోటిలో చిత్రమైన పరికరం ఉంది. దీనినే 'అరిస్టాటిలు లాంతరు'' అంటారు. దీనిలో దంతాలు అమరి ఉంటాయి. అరిస్టాటిలు [గ్రీకు తత్వవేత్త] మొదట ఈ జీవుల్ని వర్ణించాడని ఆతని పేరు దీనికి పెట్టారు. ఈ పరికరం సహాయంతో, నేలమీద మట్టి దానిలో సూక్ష్మ జీవుల్నీ, జీవభాగాన్ని బాగా పిండిగా, నమిలి మింగుతుంది. పాయువు ([illegible]) శరీరంమీద భాగంలో తెరుచుకొంటుంది.

వీటి శరీరం మీద ముళ్ళు వివిధ జాతుల్లో వేరుగా ఉంటాయి. కొన్నిటిలో సన్నగా పొడవుగా ఉంటాయి. మరికొన్నిటిలో మందంగా పొట్టిగా ఉంటాయి. మరికొన్నిటికి వాడిగా ఉంటాయి. గుచ్చుకొంటే బాధకూడా— కొన్ని విషపూరితం కావడంవల్ల. ఇంకా కొన్నిటిలో అడుగున మెత్తటి నేలమీద నడవడానికి వీలుగా, పూడుకొని పోకుండా వెడల్పుగా [గుర్రాల డెక్కలాగా] ఉంటాయి. కొన్నిచోట్ల ఈ ముళ్ళు బలపాలుగా వాడుకొంటారు కూడా.

ప్రకృతిలో విశేషం ఏమంటే ప్రతి సమస్యకీ సమాధానం కనబడుతూనే ఉంటుంది.

ఈ ముళ్ళజీవి దగ్గరకి ఏ జీవి పోదు— దానిని తినడం అసాధ్యం కాబట్టి. కాని ఒక జాతి చేప దీనిని సాధ్యం చేసుకొంది: ముళ్ళ సమస్యని అది చిత్రంగా విప్పింది. ముళ్ళు అన్ని ప్రక్కలకూ తిరుగుతూ ఉంటాయి. సాధ్యంచేసి ఒక ముళ్ళుని పట్టుకొని, జంతువును పైకెత్తి, కిందికి వదుల్తుంది. ఇలా మళ్ళీ మళ్ళీ చెయ్యడంతో ఒక్కొక్కసారి దాని నోటి భాగం పైకి పడుతుంది. ఆ చేప ముట్టెప్రాంతం బలంగా ఉంటుంది. దాంతో ముళ్ళజీవి నోటి ప్రాంతాన్ని ఢీకొడుతుంది. అక్కడమాత్రం ముళ్ళుండవు. ఇలా కొన్నిసార్లు చేస్తే అక్కడి కవచం పగిలి, మెత్తని శరీరం బయటపడి, చేపకి ఆహారం అవుతుంది.

ముళ్ళజంతువుల శరీరంమీద సూక్ష్మమైన త్రిశూలాల్లాంటి అవయవాలు కూడా ఉంటాయి. (పెడిసిల్లేరియా) ఇవి దాని శరీరాన్ని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుతాయి. చిన్న చిన్న జీవులు కాని, ఇసుక రేణువులుకాని పడగానే పట్టుకొని ఒకదాని నుంచి ఇంకొకటి అందుకొని బయటకు విసిరి వేస్తాయి. అలాగే సముద్ర నక్షత్రంలో ఉండే నాళికాపాదాలు కూడా దీనికి ఉంటాయి. అయితే వాటితో అవి చేసే క్రూరకృత్యం ఇవి చెయ్యలేవు. [సముద్ర నక్షత్రం ముత్యపుజీవులు, ఆల్చిప్పల కవచాల్ని నాళికాపాదాల సహాయంతో బలవంతాన విడిపించి సున్నితమైన ఆ జంతువుల్ని ఆహారంగా తీసికొంటాయి.]

సముద్రనాణేలు అని ఇసకమీద బిళ్ళలలాగా కనబడేవి కూడా దీనికి దగ్గర బంధువులే. అయితే అవి గోళంలాకాక, నాణేలులాగా పల్చగా ఉంటాయి. సముద్రపు వడ్డున పిల్లలు వీటిని నాణేలుగా ఏరి ఆడుకుంటారు.

మమత

మవ్వేం గెలిచేయు సవసవలేరులే తల్లీ అంటూ కుమార్తెను మందలించి వాటు పుచ్చుకు లోపలకు వెళ్ళిపోయింది.

'పోనీ పెసొండి పెట్టనా మాష్టారూ?'

'అబ్బే వద్దండీ'—నిజానికి పావని వంట తినడమంటే భయం స్వామికి.

పచ్చిపులుసు కలపటానికి కూడా పనికి రావంటారా?'

'అది కాదండీ'

'నాచేతివంట తినడం తప్పంటారా?'

తలెత్తి చూశాడు స్వామి—

'తింటానండి'

'ఎప్పుడు — ముహూర్తం కావాలం టారా దానికి గూడా?'

'రావాలి కాదండీ మరి దేనికైనా ముహూర్తం?'

'ఓ హోహో! కవిత్వమే. అయ్య బాబో—ఎప్పటి నుంచండోయ్?!'

'చెప్పమంటారా?'

'చెప్పండి'

చెప్పలేదు స్వామి.

'చెప్పండి మాష్టారూ?' గోముగా అడిగింది పావని,

'మిమ్మల్ని చూసినప్పటినుంచి'

అనేశాడు అంతమాటా స్వామి అప్రయత్నంగా.

నివ్వెరపోయింది పావని.

అంతధైర్యంగా అంత మాటగా మాట్లాడగల సాహసం స్వామికుందని ఊహించలేదు పావని.

పావని కళ్ళల్లోకి చూశాడు స్వామి.

'ఉహూ! ఏమిటో అనుకున్నా. అసాధ్యులే నన్నమాట. ఇది మగజాతి లక్షణం మహాప్రభో. మిమ్మల్ని అనాల్సిన పనిలేదు'

'తప్పంటారాండీ?'

'అబ్బే — తప్పేందు కంటానండీ— అంతంత స్ట్రాంగుగా టీ త్రాగడం తప్పంటాను. వెర్రి ముదిరిపోతే ప్రమాదముందోయ్. ఇంక పాఠం చెప్పండి బాబూ'

'పాడు పత్రికామూలం — నా ప్రాణం తీస్తూంది' అంది సీరియస్‌గా పావని.

స్వామి ఉత్సాహం కొంత తగ్గింది. పాఠం చెప్పాలనిపించక పోయినా, పేరి యువక్లా పుస్తకం తెరిచాడు.

(ఇంకా వుంది)


లవ్ లెటర్
బొమ్మలకథ సీరియల్
శంకు 3
సుజాత! అబ్బ! ఎంత అందొ పేరు!
వాళ్ళలో సుజాతొ?!! ఇంత లేటయిందేం?
వెళ్దాంరా! బస్ అందక రిక్షాలో వచ్చా!
మధ్యలో వీళ్ళెవర్రా?! వీళ్ళముందు సుజాతతో మాటాడ్డం ఎలా?
కంగారు పడకు! ఇలాంటప్పుడే నీ తెలివి-తేటలు ప్రదర్శించాలి!...
...కాబట్టి వాళ్ళు ఎటు వెళ్తున్నారో చూసి వాళ్ళు వెళ్ళిన స్టాల్ కి వెళ్ళి పక్కనే నిలబడి నువ్వు కూడా ఏదయినా బేరమాడు-తున్నట్టు నటిస్తూ...
...మెల్లగా సుజాతతో మాటాడి పరిచయం చేసుకోవచ్చు. తెలిసిందా?! అదిగో వాళ్ళు పైనున్న స్టాల్ కి వెళ్తున్నారు! పదపద!
టెక్స్ టైల్స్ సెక్షన్లో
ఈ షర్టింగ్ క్లాత్ మీటర్ ధర ఎంతుంటుందండీ?
అది బ్లౌజ్ పీస్ మాస్టారూ! జెంట్స్ సెక్షన్ అక్కడ!
?!
(ఇంకా ఉంది)



2001 కిల్లిక్స్

7 లీటర్ల ప్రెషర్ కుకర్లు

6 సంవత్సరాల గ్యారంటీకల ప్రజాదరణ పొందిన కుకర్

3 సెపరేటర్లు, ఇతర ఉపకరణాలు, మరియు 70 పేజీల కిల్లిక్స్ ప్రెషర్ కుకరీ పుస్తకంతో సహా.
ముందు వచ్చిన 2001 సరైన ఎంట్రీలకు.

త్వరపడండి!
ముగింపు తేది:
30 వ జూన్ 1970

1 వ బహుమతి: కెల్వినేటర్ రిఫ్రిజిరేటరు లేక. రు. 3,000 రొక్కము!
రెండు 2 వ బహుమతులు: GEC రేడియోగ్రామ్ లేక, రు 2,000 రొక్కము!
మూడు 3 వ బహుమతులు: GEC ఓంకార్ 6 వాల్వుల.
4 వాండుల ఎ.సి. రేడియో. లేక. రు. 600 రొక్కము!


హిమాలయా బొకే టాల్కం

'ఏ పువ్వేది' పోటీలో చేరండి!

A. B. C. D. E అను గుర్తు ఉంచబడిన ఈ 5 పువ్వుల రేఖా చిత్రాలను పరికించండి. ఏది ఏ పువ్వో మీరు ఊహించగలరా? ఈ క్రింద, 12 పువ్వుల పేర్లు ఇవ్వబడినవి. ప్రతి దానికి ఒక అంకె ఇవ్వబడింది. ప్రతి పువ్వు యొక్క సరైన పేరు ఈ పట్టికలో ఉంది. సరియైన పేరు ఎంచుకోండి. దాని అంకెను, ఈ ప్రవేశ పత్రములో ఇవ్వబడిన భాగాలో, ఆ పువ్వుకు సంబంధించిన అక్షరము ప్రక్కన వ్రాయండి. (ఈ ప్రవేశ పత్రము మీద 4 ఎంట్రీలు పంపవచ్చును. నిబంధనలు చదవండి)

ఉదాహరణ : పువ్వు A గసగసాల పువ్వు అనుకుంటే. ప్రవేశ పత్రములో A కి ప్రక్కన 1 వెయ్యండి. ఇట్లాగే మిగతావి కూడా. (పువ్వు A నిజంగా గసగసాల పువ్వు కాక పోవచ్చు. ఇది ఉదాహరణ మాత్రమే)

దీనిని
ప్రవేశ
పత్రముగా
ఉపయోగించండి



1. గనగసా 2. గన్నేరు 3. కలువ 4. చంద్రకాంత 5. రేరాణి 6. గులాబి 7. తామర 8. సంపెంగ 9. మల్లె
10. బంతి 11. గుండు మల్లె 12. మోదుగ

	1వ ఎంట్రీ	2వ ఎంట్రీ	3వ ఎంట్రీ	4వ ఎంట్రీ
A				
B				
C				
D				
E				

పేరు ____________________

చిరునామా ____________________

ఊరు ____________________ రాష్ట్రము ____________________

మీరు పౌడరు కొన్న దుకాణం పేరు ____________________

హిమాలయా బుకే టాల్కం 5 పుష్ప పరిమళాలలో లభిస్తుంది: వసంతము, చందనము, గులాబి, మల్లె, కార్నేషను. మీకు ఏది ఇష్టం? అది మీకు ఎందువల్ల ఇష్టమో, 20 మాటలకు మించకుండా ఒక వాక్యం వ్రాయండి. 'ఎందువల్ల అనగా' అని గాని అదే అర్థము ఇచ్చు ఇతర మాటలు గాని వాడవద్దు. మీ వాక్యము యొక్క మనోజ్ఞత, నవ్యత, సందర్భ శుద్ధి ననుసరించి దాని విశిష్టత నిర్ణయించబడుతుంది. కావున, బాగా ఆలోచించండి.

నిబంధనలు: 1. మీ ఇష్టం వచ్చినన్ని ఎంట్రీలు పంపండి. కాని, ప్రతి ఎంట్రీతో పాటు, ఒక హిమాలయా బుకే టాల్కం (లార్జిటిన్) కొనగా వచ్చిన నగదు రశీదు పంపటం మరిచిపోకండి. ఒకే నగదు రశీదు మీద, ఒకటికన్న ఎక్కువ టిన్నులు కొనవచ్చు. ఎన్ని టిన్నులు కొన్నారో అన్ని ఎంట్రీలు పంపవచ్చును. ఈ ప్రవేశ పత్రం మీదనే 4 ఎంట్రీలు పంపవచ్చును. 2. ప్రవేశ పత్రములో ఇవ్వబడిన జాగాలో, మీ పేరు, పూర్తి చిరునామా, విడివిడి అక్షరములలో, వ్రాయండి. 3. మీ ఎంట్రీ లన్నీ హిమాలయా బుకే టాల్కం 'పిక్-ది-ఫ్లవర్' కాంటెస్ట్, పోస్ట్ బాక్సు నం 11076, బొంబాయి-20 కి, 1వ జూలై 1970 కి పూర్వమే చేరునట్లుగా, పోస్టుద్వారా పంపండి. 4. రిజిస్టరు పోస్టు ద్వారా పంపిన ఎంట్రీలు తీసుకొనబడవు. 5. వ్యక్తుల ద్వారా పంపిన ఎంట్రీలు తీసుకొనబడవు. 6. తప్పిపోయిన, ఆలస్యముగా చేరిన, పాడైపోయిన ఎంట్రీలకు మేము బాధ్యులము కాము. 7. అయిదు పువ్వులూ సరిగా గుర్తించబడిన ఎంట్రీలలోని వినాదముల విశిష్టత, మొదటి, రెండవ, మూడవ బహుమతుల నిచ్చుటకు, పరిశీలించబడును. ఒక ప్రత్యేక న్యాయ నిర్ణేతల కూటమి ఎంట్రీలను పరిశీలిస్తుంది. వారి నిర్ణయమే న్యాయమైనది, మరియు బద్ధమైనది. 8. బహుమతులు పొందిన వినాదములతో సహా, దాఖలు చేయబడిన వినాదము లన్నియు హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి హక్కు భుక్తము. వాటిని ప్రకటనలలో ఉపయోగించు కొనుటకు వారికి సర్వ హక్కులుకలవు 9. అయిదు పువ్వులూ సరిగా గుర్తించబడిన ఎంట్రీలలో, ముందుగా చేరిన 2001 ఎంట్రీలకు, 2001 క్లిక్స్ 7 లిటర్ప్రెషర్ కుకర్లు బహుమతిగా ఇవ్వబడును. ఒకే కుటుంబము నుండి ఎన్ని ఎంట్రీలు పంపినను, ఒక్కొక్క కుటుంబమునకు ఒక్కొక్క బహుమతియే ఇవ్వబడును. కుటుంబమునగా ఎవరెవరో నిర్ణయించు సంపూర్ణాధికారము హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారికి మాత్రమే కలదు. 10. ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు 11. బహుమతులు పంచి ఇవ్వబడవు. 12. పోటీ ముగింపు తేదీ తరువాత, 3 నెలల లోపున, మొదటి, రెండవ, మూడవ బహుమతులు గెల్చుకొన్న వారి పేర్లు ప్రముఖ దిన పత్రికలలో ప్రకటించబడును 13. విజేతలందరికీ పోస్టు ద్వారా తెలుపబడును 14. హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్, మరియు వారి ప్రచార సంస్థల ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మినహాగా, తదితర భారతదేశ వాసులందరు ఈ పోటీలో పాల్గొనుటకు అర్హులు. 15. కంపెనీవారి ఏకైక నిర్ణయానుసారం, ఎంట్రీలు దాఖలు చేయు గడువు తేదీ పొడిగించబడ వచ్చును.



1వ ఏప్రిల్ 1970 కి ముందటి తేదీలు వేయబడియున్న క్యాష్ మెమోలు పోటీకి అనర్హములు

సుబ్బలక్ష్మి సఖుడి కథ



పాలకోడేటి సత్యనారాయణ

'లక్ష్మీ...'

తలెత్తి చూసింది సుబ్బలక్ష్మి. రోడ్డుకు అటు పక్కనున్న పేవ్‌మెంట్‌మీద నిలబడి ఉన్నాడు శేఖరం.

'ఇలారా!'

పిలుపులో మార్దవం ఉంది, ప్రేరణ ఉంది, ఆజ్ఞ ఉంది.

మౌనంగా రోడ్డును క్రాస్‌చేసి, అతన్ని చేరింది సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మికేసి ఒకసారిచూసి అన్నాడు శేఖరం 'క్లాసు ఎన్ని గంటలకు?'

'పదింటికి—'

శేఖరం వాచీ చూసుకొన్నాడు—తొమ్మిది ముప్పయి అయింది.

'ఏం క్లాసు?'

'బోటనీ—'

'వెళ్ళాలా?'

'వెళ్ళాలి మరి—' అంది సుబ్బలక్ష్మి నవ్వుతూ.

'వెళ్ళద్దు, నాతోరా—' అన్నాడు శేఖరం నవ్వుతూ.

'బావా, క్లాసుంది—' ప్రాధేయపూర్వకంగ అడిగింది సుబ్బలక్ష్మి.

'నథింగ్ డూయింగ్, కమాన్—' అన్నాడు శేఖరం నడుస్తూ. మరింకేం అనకుండా అతన్ని అనుసరించింది సుబ్బలక్ష్మి.

సుబ్బలక్ష్మి—అవును, ఆ అమ్మాయే సుబ్బలక్ష్మి. ఖచ్చితంగ పదిహేడేళ్ళు. బి. ఎస్‌సి. మొదటి సంవత్సరం చదువుతున్న ఆ అందంగ ఉంటే ఉండని ఉండని ఆ అమ్మాయి, ఎం.ఎస్‌సి. ఫైనల్ చదువుతున్న శేఖరాన్ని అనుసరించింది. ఇద్దరూ పక్కపక్కనే మౌనంగ నడుచారు.

వై. ఎం. సి. ఎ. దగ్గిర బయలు దేరిన వాళ్ళు దీపక్‌మహల్ దాటారు. చౌరస్తా రాగానే అంది సుబ్బలక్ష్మి 'ఎక్కడికి బావా?'

పక్కకు తిరిగి సుబ్బలక్ష్మికేసి చూశాడు శేఖరం.

నవ్వింది సుబ్బలక్ష్మి—'సరే, పద.'

తాజ్‌మహల్ హోటల్లోకి వచ్చారు. కారిడార్‌లోకి రాగానే అంది సుబ్బలక్ష్మి—'నేను భోంచేసి వచ్చాను. నేనేం తినను.'

'కానీ, నేను భోజనం చేయలేదు మరి—'

'పద—'

ఇద్దరూ ఫ్యామిలీ రూంలో రెండు కుర్చీలు ఆక్రమించారు. తన టిఫిన్ డబ్బానుతీసి, శేఖరం ముందుకు తోసింది సుబ్బలక్ష్మి.

మూత తీస్తూ అడిగాడు 'ఏమిటది?'

సుబ్బలక్ష్మి జవాబుకన్నా ముందుగ మూతే ఉండింది—ఉప్మా!

వెయిటర్ వచ్చాడు మంచినీళ్ళ గ్లాసు

'అలాగే— 'గులాబ్‌జాం—'

'రెండు ప్లేట్లులా సార్?'

'ఒకటే'—సుబ్బలక్ష్మి అంది. శేఖర్ తలెత్తి చూశాడు. వెయిటర్ వెళ్ళిపోయాడు. చెంచా తీసుకుని మెల్లిగ ఉప్మా తినడం ప్రారంభించాడు. కొంత తిన్నాక అన్నాడు శేఖరం—'అన్నట్లు మధ్యాహ్నం ఏం చేస్తావు నువ్వు?'

'అంటే?'

'నీ టిఫిన్ నేను తినేస్తే...'

'ఇప్పుడు జ్ఞాపకం వచ్చిందా? తిను, పర్వాలేదు, ఏదో చేస్తాను—'

శేఖరం తింటూనే ఉన్నాడు.

వెయిటర్ వచ్చాడు—ఒకప్లేటు, రెండు గులాబ్ జాంలతో. ఇద్దరికీమధ్యన ఉంచి, వెళ్ళిపోయాడు. శేఖరం ఆ ప్లేటును సుబ్బలక్ష్మి ముందుకు తోశాడు—'ఊఁ, కానియ్—'

'నావల్ల కాదు—'

'పంచుకుందామా?' అంటూనే శేఖర్ ఒకటితీసి నోట్లో వేసుకున్నాడు.

రెండోది తీసుకుంటూ అంది సుబ్బలక్ష్మి—'ఏమిటి సంగతి? మామూలేగా?'

శేఖర్ తలెత్తి చూశాడొకసారి సుబ్బలక్ష్మి వేపు.

చివరిసారిగ టిఫిన్ డబ్బాలోంచి చెంచాతో ఉప్మా తీసుకుంటూ అన్నాడు—'లక్ష్మీ, పెళ్ళి చేసుకుంటావా?'

'కాఫీ తాగుతావా?' అన్నంత తేలికగ అడిగాడు శేఖరం.

'ఆ, తాగుతాను' అన్నంత తేలికగనే జవాబిచ్చింది సుబ్బలక్ష్మి—'ఆ, చేసుకుంటాను.'

వెయిటర్ వచ్చాడు. ఈసారి సుబ్బలక్ష్మే అంది: 'రెండు కాఫీ—'

వెయిటర్ వెళ్ళిపోయాక అన్నాడు శేఖరం—'థాంక్యూ.'

'సరేగాని, మళ్ళీ ఏమొచ్చింది?'

'అనుమానం, అంతే!'

'ఎప్పుడూ ఉండేదేగా...అయినా బావా, ఆఖరుసారి చెబుతున్నాను—నేను నిన్ను చేసుకోవడానికి ఎంతసిద్ధంగ ఉన్నా, పదేపదే ఆమాట అనుకోవడం ఎందుకు చెప్పు? ఇది అప్పుడే మూడోసారి. ఇంకోసారి ఇలాగ క్లాసు ఎగ్గొట్టి, డబ్బు తగలేసి. ఇదే ప్రశ్నవేస్తే, 'చేసుకోనని' చెప్పేస్తా...'

వెయిటర్ కాఫీలు తెచ్చాడు. కలుపుతూ అన్నాడు శేఖరం—'వేడిగాఉంది'

'నా మాటలా?'

'కాఫీమాటను—' నవ్వాడు శేఖరం.

కాఫీలు తాగడం పూర్తి చేశారు ఇద్దరూ. వెయిటర్ ప్లేటులో బిల్లు తెచ్చాడు. జేబులో డబ్బుకోసం చేయి పెడుతున్న శేఖరాన్ని వారించింది సుబ్బలక్ష్మి—'నేను బిల్ పే చేస్తాన్లే—'

నవ్వుతూ అన్నాడు శేఖరం—'ఇదిగో, రెండోసారి చెబుతున్నాను. తినడం నావంతు, బిల్లు పే చేయడం నీవంటూనా? ఇంకోసారి ఇలాగే బిల్ పే చేస్తానంటే...'

'ఏం చేస్తావేం?'

'ఏం చేస్తానా?' క్షణం ఆగి అన్నాడు శేఖర్—'నీతో ఉన్నపుడు తినడం మానేసి, నీటిఫిన్ డబ్బాకు ఉసూరుమంటూ ఉపవాసం వేస్తా.'

'ఎందుకు బావా అంతకష్టం? ఈసారి నుంచి నువ్వే పే చేద్దువుగాన్లే—' అంటూనే ప్లేటులో ఐదురూపాయల నోటును పడేసింది. వెయిటర్ వచ్చి ప్లేటును తీసుకెళ్ళాడు.

'బావా, ఒకటి అడుగుతా చెబుదూ—అత్తయ్య ఎంత పంపిస్తుంది నీకు?'

'ఏం?'

'ఏంలేదు, ఊరికనే నే విన్నదానికి, జరిగే దానికీ చాల తేడా ఉందనిపిస్తే...'

శేఖరం నీరసంగ నవ్వుతూ అన్నాడు—'లక్ష్మీ, నిజంగనే చాల తేడా ఉంది. అమ్మ పంపేది వంద రూపాయలు—'

'మరి, సరిపోతాయా?'

'అలాటిప్రశ్న నువ్వు అడగకూడదు, నేను చెప్పకూడదు. అయినా, కావాల్సిన దానవు, అడిగావు కనుక చెబుతాను—హాస్టల్‌కు దాదాపుగ ఎనభై, ఎనభై అయిదు. పోతే ఇంక పదిహేను. సరే, ఈ మిగిలినది ఎలాగా నెలకు సరిపోదు గనుక నే...'

'చెప్పు...'

'...సరిపోదు గనుక నే, ఛ—ఇంకోలా చెబుతాను. నా కొక మేనమామ కూతురుంది. తమకున్న డబ్బును వారసత్వపు హక్కుగ కూతురు తగలేస్తుంది. ఆ కూతురు నాకు 'ఆత్మబంధువు; అపద్బంధవి' నెలాఖరున ఇరవయ్యో, పాతికో అప్పుగ తీసుకుంటాం. అదీ కథ—'

'అలాగా, అయితే ఆ అమ్మాయి ఇక నీకు అప్పు ఇవ్వదు.'

'ఏం? ఒళ్ళు పొగరా?'

'ఛీ బావా, ఆ డబ్బును అప్పు అనద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు?'

'నేను రైట్ చెబుతున్నాను—నీదగ్గర తీసుకున్నదంతా, నీకు తిరిగి ఇచ్చేద్దామనే అనుకుంటున్నాను నేను నిన్ను పెళ్ళి చేసుకుంటే చాలుగా—'

'వెరీగుడ్—లేద్దామా ఇంక?'

సుబ్బలక్ష్మి లేవడంతో శేఖరం కూడా లేచాడు. ప్లేటులోంచి నోట్లు తీశాడు. సుబ్బలక్ష్మికి ఇవ్వబోతోంటే అంది: 'ఉంచు బావా!'

'ఏమిటి నెక్స్ట్?' అంది సుబ్బలక్ష్మి.

ఈ క్షణంలో సుబ్బలక్ష్మికి శేఖరం అంటే అపారమైన అభిమానం ఉంది. ఇన్నాళ్ళకి అతడు తనతో నిజం చెప్పాడు. అత్తయ్య పంపేదెంత అని తనెన్నోసార్లు అడిగింది. అతనే కావాలని చెప్పకుండా దాటవేస్తూ వచ్చాడు. ఒకటి రెండుసార్లు వచ్చి, పాతిక రూపాయలదాకా తీసుకెళ్ళాడు. ఆ డబ్బును మళ్ళీ తను అడగడం కానీ, బావ తిరిగి ఇవ్వడం కానీ జరగలేదు, జరగదు కూడాను.

దీపక్ మహల్‌లోకి వచ్చారు ఇద్దరూ.

ఈవేళ శేఖరం ఇంకేమి చెప్పినా వినాలనే అనుకుంది సుబ్బలక్ష్మి. అందుకే మొదట్లో 'క్లాసుంది' అన్న తనే, సినిమాకు వచ్చినా ఊరుకొంది. థియేటర్ ఖాళీగనే ఉండటంతో, ఎంతో పెద్దదిగ కనిపిస్తోంది. పావురాలు అటూ ఇటూ తిరుగుతున్నాయి హాలులో.

'లక్ష్మీ—'

సుబ్బలక్ష్మి ఆలోచనలకు అంతరాయం కలిగింది—'ఊఁ...'

'సినిమాకు అభ్యంతరం లేకపోయిందా?'

'ఎందుకో చెడదామనిపించింది. అందుకే వచ్చాను—'

'మంచిపని చేశావు నిజం చెబుతా లక్ష్మీ—నువ్విలా నాతోకూడ ఉంటే ఏదో ఉత్సాహం, అన్నీ నాకే ఉన్నాయనిపిస్తుంది, ఎంతో హాయిగ, ఎంతో

గొశాంతిగా ఉంటుంది. ఎప్పుడు వస్తావు నా ఇంటికి ?'

సుబ్బలక్ష్మి నవ్వింది.

'నవ్వుతావేం ?'

'నవ్వక ఏం చేయమంటావు?'

ఈ జవాబుకు శేఖరానికి నవ్వొచ్చింది—'నిజమే లక్ష్మీ — నీ కెలాగ చెప్పను? జీవితం అంతా నీలోనే ఉందని పిస్తుంది. నువ్వు లేకపోతే— ఏదో దిగులు...' పరాకుగా వున్న సుబ్బలక్ష్మి చేతిని తన చేతిలోకి తీసుకొన్నాడు.

బావ నొక్కసారి ఒడిలోకి తీసుకొని లాలించా లనిపించింది సుబ్బలక్ష్మికి.

'...చెప్పు లక్ష్మీ—నా ఇంటికేవస్తావు గదూ?'

'బావా, ఎందుకు వస్తుంది నీకీ అనుమానం?'

'ఏమో—ఇది నా బలహీనతే, కాదనను. నిన్నిలా నా ప్రక్కనే వుంచుకొని, నీ చేతిని నా చేతిలో ఉంచుకొని కూడా ఈ ప్రశ్న వేశానంటే......ఏమిటో— ఎందుకో తెలీదు, మనసంతా ఆందోళన—'

సుబ్బలక్ష్మికి ఎంతో హాయిగ ఉంది. మగవాడు తనకోసం పడి చస్తున్నాడంటే ఆ విషయం తెలిస్తే, ఆ ఆడదానికి ఎంతో ఆహ్లాదంగ ఉంటుంది మరి!

ఆత్రుత, ఆందోళన - అన్నీ అవతల వున్న మగవాడికి!

'నిజం లక్ష్మీ—నువ్వు నాదానివేగా?'

'ఆ, నిజంగ నీదాన్నే! చాలా?'

'ఈ ఒక్క పదంకోసం నే నెంతగా తపన పడిపోతున్నానో నీకేం తెలుసు? అప్పుడప్పుడు నాలో అనుమానం పొడ చూపుతుంది. మళ్లీ నీ దగ్గరకు క్లారిఫికేషన్ కోసం రావడం. ఈ ఆందోళనతో చేమ చదవలేక పోతున్నానేమో కూడాను.'

'బాబోయ్, ఆ పని చేయకు. ఖర్మకాలి పెళ్లయితే, ఇంకో ఏడాది...'

'ఫెయిలయితే ఫర్వాలేదుగానీ, ఇంకో ఏడాది నీకు దూరంగ గడపాలంటే నా వల్ల కాదు. అందుకైనా పాసవుతాను.'

సినిమా మొదలయ్యేసరికి, సుబ్బలక్ష్మి ఏదో అనబోయింది, కాని ఊరుకొంది. ఇంటర్వెల్‌లో సుబ్బలక్ష్మి బాగ్ అందుకొన్నాడు. అందులో అయిదు రూపాయల నోట్లు రెండు, చిల్లర వున్నాయి.

సుబ్బలక్ష్మి...

'ఇదుగో, రేపో పాతిక...'

'సరేలే—కానీ యింటికి రా బావా! అక్కడే యిస్తా నీకు.'

'వద్దు లక్ష్మీ, నువు తీసుకురా!... రేపు కనిపించి వసూలు చేసుకుంటా నేను.'

'మర్చిపోను—'

సినిమా అయిపోయాక థియేటర్‌లోంచి బయటకు వస్తూ అన్నాడు శేఖరం— 'లక్ష్మీ మామయ్యతో ఎప్పుడు చెప్తావ్?'

'అది నీ పని—'

'అయితే పద, ఈవేళే...'

సుబ్బలక్ష్మి కంగారుగ అంది: 'నో,నో నేను చెబుతాలే—సమయం చూసి—'

నిజమే, సమయం చూసుకొని మరీ చెప్పు. మూడ్ బాగలేకపోతే, ఏదో సినిమాలోలాగ 'ఆ దరిద్రుడికీ, నీకూ పెళ్లా పొమ్మయ్' అన్నా అంటాడు.'

సుబ్బలక్ష్మి మనసెంతో కుంచించుకు పోయింది. బాధతో అంది—'బావా, నిజం చెప్పు—ఈ ఊహతోనే నువ్వు ఇంటికి రావటం మానేసావా ?'

'అఫ్‌కోర్స్...'

'ఇదుగో అబ్బాయ్, సీరియస్‌గ చెబుతున్నాను. ఏవేవో సందేహాలతో మనసు చెడగొట్టుకోకు. పేదా, గొప్పా — ఇవన్నీ ఒక ఇంట్లోనా? ఇంకెప్పుడూ అలా అనకూడదు, సరేనా ?—'

'జీ హుకుమ్—' అన్నాడు శేఖరం బుద్ధిమంతుడిలాగ.

'అంత బుద్ధిమంతుడిలాగనే ఇంటికిరా రేపు—'

'ఓకే—' వీడ్కోలుచెబుతూ అన్నాడు శేఖరం.

సుబ్బలక్ష్మి వెళ్లిపోతూ, మలుపు తిరుగుతున్నప్పుడు ఒకసారి వెనక్కు తిరిగింది. అదే ప్రదేశంలో అలాగే నిలబడి ఉన్నాడు శేఖరం. మనసు మళ్లీ అతన్ని చేరమంది — సుబ్బలక్ష్మిమాత్రం కూడదంది.

* * *

మర్నాడు సాయంత్రమే శేఖరం సుబ్బలక్ష్మి ఇంటికివెళ్లాడు. తలుపు తట్టగా తట్టగా వచ్చి తలుపుతీసింది సుబ్బలక్ష్మి.

'ఏం చేస్తున్నావు ఇంట్లో ?'

'వంటింట్లో ఉన్నాను బావా! విని పించలేదు. ఎంత సేపయింది వచ్చి? రా లోపలికి—' సుబ్బలక్ష్మి ప్రశ్నలకు జవాబేమీ ఇవ్వకుండా లోపలికి వచ్చాడు శేఖరం.

'ఎవరూ లేరా ఇంట్లో ?'

సుబ్బలక్ష్మి నవ్వుతూ అంది—'లేడు బజార్‌కు వెళ్లాడు. ఇక అమ్మ—శంకర మఠానికి వెళ్లింది. ఏకచ్ఛత్రాధిపత్యం.'

వంటఇంట్లోకి రాగానే కూర్చోమంటూ పీటవేసింది, ఒక ప్లేటులో వేడిగా వున్న పకోడీలు అందించింది. మెల్లిగ ఆరగించ నారంభించాడు శేఖరం. గదిలోకివెళ్లి రెండు పదిరూపాయలు తీసుకొచ్చింది సుబ్బలక్ష్మి అందుకొన్నాడు.

'ఏమిటి విశేషాలు?'

'ఏమున్నాయి, నువ్వేచెప్పాలి — మా యింటికి ఏరోజువస్తావో ?'

'ఆ ధ్యానతప్ప ఇంకేమీలేదా ఏం నీకు?' — కొంచెం సిగ్గుతో, కొంచెం ఆనందంతో అంది సుబ్బలక్ష్మి.

'ఉహూ, ఉండలేక పోతున్నాను.'

'ఉండలేకపోతే ఒక పని చేద్దాం — ఇంకొన్నాళ్లు ఆగితే మానాన్న వస్తాడు, గప్‌చిప్‌గ వెళ్లి దణ్ణం పెట్టేద్దాం. వేసే అక్షింతలు వేసే తీరతాడు—'

నవ్వుకొన్నాడు శేఖరం. ఈ క్షణంలో ఇలా అనగలిగిందిగానీ, అదేపనిని చేతలలోకి మార్చమంటే చాలు...

తలుపు తట్టిన చప్పుడయింది — మామయ్య!

వెళ్లి తలుపు తీసింది సుబ్బలక్ష్మి. తిన్నగ వంటఇంట్లోకి వచ్చాడు శేఖరం మామయ్య.

'ఏరా, ఇలా దయచేశావ్?'

'దయచేద్దామనుకుంటుంటేనే, నువ్వు వచ్చావ్—' శేఖరం వ్యంగ్యంగ అన్నాడు.

సుబ్బలక్ష్మి శేఖరంకేసి తీవ్రంగా చూసింది.

'పెద్దవాడివయ్యావన్నమాట!'

'ఆ, గమనించాలేగానీ, చాల తేడా ఉంటుంది—'

'ఏమిటి విశేషం?'

అతుకు బొతుకూ లేకుండా జరిగే సంభాషణ ఎవరికీ మనస్కరించడం లేదు.

ముఖ్యంగ సుబ్బలక్ష్మికి.

సంభాషణను మళ్ళించాలనే ప్రయత్నంతో అంది సుబ్బలక్ష్మి—'కాఫీ తాగుతావా నాన్నా?'

'వద్దమ్మా, పర్సు మర్చిపోయాను, అందుకే వచ్చాను—' అని పర్సు తీసుకొని వెళ్ళిపోయాడు.

తండ్రికి సాగనంపి తిరిగి రాగానే సుబ్బలక్ష్మిని చూసి అన్నాడు శేఖరం—'ఇక నేనూ వెడతాను—'

'కాసేపు కూర్చో బావా!'

'ఎద్దులెద్దూ, రేప్పొద్దున్న కనిపిస్తాతే మళ్ళీ, అసలిందుకే రానన్నది నేను...'

సుబ్బలక్ష్మికి అర్థమయింది 'ఎందుకు బావా, అనవసరంగ మాటజారి పోవటం?'

'అయితే తప్పు మాదనే నీ ఊహా?'

'పోనీ లెద్దూ, ఎందుకు గొడవ చెప్పు?—నాన్న అడిగినపుడు సరిగా సమాధానం చెప్పి ఉంటే సరిపోయేది—'

'లక్ష్మీ, నిజం చెప్పు — తప్పు వాదనా?,

సుబ్బలక్ష్మి మౌనంగా ఊరుకొంది.

'మాట్లాడవేం? — మాట జారవద్దని నువ్వే అని, మాటజారి, మళ్ళీ మౌనంగా ఉంటే, ఏం సమంజసం? — మా నాన్న పోవటానికి కారణం మీనాన్న కాదూ?'

సుబ్బలక్ష్మి బాధతో అంది: 'బావా! ఏమిటిది బావా!'

'ఏమిటా? నిజం. కొంచెం ఘాటుగానే ఉంటుంది. ఆవేళ ఆ వేదన డబ్బు, మనిషికన్న అధికమయింది. మళ్ళీ నోరెత్తి యాచించాను ... మనుషులు దూరంగా ఉంటే కానీ విలువ తెలీదు లక్ష్మీ—నిజం అది—'

శేఖరం క్షణం ఆగి మళ్ళీ అన్నాడు: ఖచ్చితంగ అడుగుతున్నాను — మీ నాన్న ఆనాడు ఏమాత్రం జాలి చేటలున్నా, అసలు మీ నాన్న మానవుడే అయి ఉంటే, మా నాన్న అంత దిక్కుమాలిన చావు చచ్చిపోయేవాడు కాదు. మనిషై పుట్టిన నాడే సరిపోదు, మంచి, మమతా కూడా కొంత ఉండి తీరాల...'

సుబ్బలక్ష్మి మౌనంగా వింటోంది—గతమేం అంత మర్చిపోదగ్గది కాదు. ఆ గతం ఇంకా గతం కాలేదు. బహుశా కాదు. ఈ గతానికెంతో భవిష్యత్తు ఉంది. సుబ్బలక్ష్మికి అంతా ఒకసారి సాహసపేర్లు జరిగిందనా గుర్తుకొచ్చింది.

*　*　*

విశ్వేశ్వరం, ఆదిలక్ష్మి అన్నాచెల్లెళ్ళు. అన్నా చెల్లెళ్ళన్న పేరేగానీ, వాళ్ళిద్దరి మధ్యా ఆ విధమైన అనుబంధం ఏదీ ఉండేదికాదు. ఎవరికెవరూ పట్టనట్లు, ఏవో ఉత్తర దక్షిణ ధృవాలలాగ కాలం గడిపేవారు. వాళ్ళు ఏకోదరులేకానీ, ఆగర్భ శత్రువులుగ ఎరిగించేవారు. ఒకరంటే ఒకరికి పడదు. కాలం ఖర్మకలిసి వస్తే, ఒకటవకపోతారా అనే అనుకునే వారు వాళ్ళ అమ్మా, నాన్నాలు.

కానీ అదేం ఖర్మమోగానీ, ఆ కాలం కర్మమాత్రం కలిసిరాలేదు, ఆ అన్నా చెల్లెళ్ళకు.

ఆదిలక్ష్మికి పెళ్ళవటం, శేఖరం పుట్టటంకూడ జరిగాయి. శేఖరం పుట్టిన కొన్ని సంవత్సరాలకే శేఖరం తండ్రి వ్యాపారంలో బాగా నష్టపోయాడు. కోలుకోనంతగ నష్టం అవటంతో మానసికంగ గాయపడినా కూడ, చెల్లెలును, చెల్లెలి భర్తను కనీసం పలకరించి వెళ్ళాలనే ధ్యాసలేకపోయింది విశ్వేశ్వరానికి.

తనమీద అన్న కెందుకంత కక్షో అర్థంగాక నానాబాధపడేది ఆమె. చివరికి, ఇల్లు గడవని పరిస్థితులు సైతం రావటం సంభవించాయి. ఆత్మాభిమానం చంపుకోలేకపోయినా, చంపుకుని మరీ వెళ్ళింది విశ్వేశ్వరం వద్దకు.

అభిమానం లేదనిపించినా, ఆ రక్త సంబంధమే బహుశా అతనిచేత ఆమెకు ధనసహాయం చేయించింది. అలాగే మూడు నాలుగుసార్లు జరిగిందనా

కానీ—

చేసిన సహాయం చేసినట్లే ఉన్నా ఒకసారి గనుక చేయకపోతే, అంతకుముందు చేసిన సాయం అంతా గంగలో కలిసిపోతుంది. అచ్చం ఇదే జరిగింది విశ్వేశ్వరం విషయంలో.

ఆవేళకూడ ఆదిలక్ష్మి వచ్చి అన్నయ్యను డబ్బు అడిగింది. విశ్వేశ్వరం అటూ ఇటుగ లేదనే చెప్పాడు. అవమానంతో క్రుంగిపోయి, ఇంటికి తిరిగి వచ్చింది ఆదిలక్ష్మి.

*　*　*

శేఖరానికిది తెలియనికాదు—అయినా, తన తండ్రి చావుకు కారణం కేవలం మామయ్యే అనేది దృఢంగ నాటుకుంది మనసులో.

కానీ—శేఖరానికి సుబ్బలక్ష్మి అంటే ప్రేమ, అభిమానం పోలేదు. పెళ్ళి చేసుకోవాలనే ఊహ. ఆదిలక్ష్మికిది తెలుసు—అయినా అదంతగ అభ్యంతర పెట్టతగిందిగ కనబడలేదామెకు. వద్దంటే విశ్వేశ్వరమే వద్దనాలి—అందుకే పిల్లలు ముద్దుగ విశ్వేశ్వరాన్ని 'విలన్' అంటారు.


సామాన్యంగ అదే జరిగింది—

'ఏయ్, పిల్లా వింటున్నావా?' శేఖరం హాస్యంగ అడిగాడు.

సుబ్బలక్ష్మి ఉలికిపడింది. శేఖరం మాటలు వినడం మానేసి చాలసేపయింది. నవ్వుతూ అంది—'ఊహూ, లేదు.'

'ఎందుకు వింటావులే, మీ నాన్నను పొగిడితే వినేదానవు. కానీ నేనూ...'

'ఊహో బావా, సరేను. జరిగిందానికి ఇపుడనుకొని మాత్రం లాభం ఏమిటి?'



శేఖరం ఒకక్షణం ఆగి అన్నాడు—
'జరిగినది ఆలోచించక ఏమీ చెయ్యలేము. మానాన్న పోవడం మాకెంత నష్టమో నీకు తెలుసుగా—దీనికి మీ నాన్నే కారణం అంటాను నేను—'

'కాదేమోనని నేనంటాను మరి—' సుబ్బలక్ష్మి కంఠంలో కొత్తదనం ఏదో కనిపించింది. అందుకే తల ఎత్తి చూశాడు.

'అవును బావా, నువ్వు చెప్పు. ఆనాడు ఏదో చేశాడు, దానికి కారణం నువ్వన్నట్లు మా నాన్న కాకపోయినా— కొంత బాధ్యత వుంది మా నాన్నకు. అది మా నాన్నకు తెలిసి కాదు...నీకు తెలీదు గానీ, జరిగినదానికి నాన్న ఎంత బాధ పడుతున్నాడో నీకేం తెలుసు?'

'మీ నాన్న బాధ పడటమా? నేను నమ్మను.'

సుబ్బలక్ష్మి నవ్వింది—'నువ్వు నిత్య శంకితుడివి బావా!—నేను ఎన్నిసార్లు చెప్పాను, నిన్ను చేసుకు తీరతాను అని. అయినా అనుమానమే నీకు. ప్రతి పది హేను రోజులకొకసారి వచ్చి క్లారిఫికేషన్ పొందితే నీ తృప్తి. లేదంటావా?'

'అవుననుకో, అయినా...'

'ఇంకేమి అనకు బావా! నామీద నమ్మకం వుంచు. మా నాన్న చాల బాధ పడుతూనే వున్నాడు. నీకు తెలీదు.'

శేఖరం అసంతృప్తిగా తల ఊపాడు.

'పోనీ, ఇది నమ్ము—నేను నీ కిచ్చే డబ్బెవరిదంటావ్?'

'అఫ్‌కోర్స్...'

'కాదా? నేను నెల నెలా యాభై తీసుకొని, పాతిక నీకిస్తున్నానా? అది మా నాన్న ఊహించి వుండడనా—నీ ఊహ?'

'నే నాలోచించలేదు.'

'నేను ఆలోచించాను. నాన్నకు నువ్వంటే చాలా సానుభూతి ఉంది. నిన్న నాన్న మనల్ని లాన్‌లో చూశాట్ట—తెలుసా?'

శేఖరం గతుక్కుమన్నాడు.

'వెయిటర్‌ను పిలిచి, బిల్లెవరిస్తారని అడిగాట్ట. పొద్దున్నే నాన్నే అన్నాడు నాతో—'శేఖరం ఎప్పుడయినా డబ్బడిగితే లేదనకు' అని, తెలిపింది!'

సుబ్బలక్ష్మి...

శేఖరం తేరుకుంటూ అన్నాడు—
'కారణం అడిగావేమో—'

'నీకు అన్నీ అనుమానాలే—' సుబ్బలక్ష్మి నవ్వింది.

'అన్నను—ఎం. ఎస్‌సి అయిపోతోంది గదూ, నీకే ఇచ్చేస్తే సరి, కట్నం బాధ ఉండదనే—'

'అనుమానం బాగనే ఉంది. నాకో అనుమానం మరి...'

శేఖరం తలెత్తాడు ఏమిటన్నట్టు.

'ఏమీలేదు కానీ, నాకన్న, కట్నంమీదే ఆశ ఉన్నట్టుందే నీకు—' నవ్వింది సుబ్బలక్ష్మి.

'ఈ విషయంలో అనుమానంలేదు నాకు. —నాకు నువ్వే ఎక్కువ ఎంత ఎక్కువ అంటే ప్రాణానికన్నా...'

సుబ్బలక్ష్మి సంతోషంతో నవ్వుకొంది.

* * *

ఇదంతా జరిగిన వారంరోజులకు సుబ్బలక్ష్మికి ఉత్తరం వచ్చింది. ఆశ్చర్య

ఏదైనా పాత్రలో వంట ప్రారంభించేటప్పుడు దానిలోపల కొంచెం నూనె మెరుగు రాస్తే — తరువాత తోముకోవడం సులభం. వండే వంట గిన్నెకి అంటుకుపోదు. ఏ వింతోనో యిట్టే శుభ్రంగా తోమేయవచ్చు. అలా కాకుంటే—అడుగంటిన వంట కాలని ఏ అట్లకాడో, యిటికముక్కో పెట్టి రాసి తోమాలి. కష్టానికి కష్టం, గిన్నెలూ గీతలు పడిపోతాయి.

* * *

ఉద్యోగిని అయిన యిల్లాలికి రోజుల్లో పని సులభం గావాలంటే ప్రెషర్ కుక్కర్ కావాలి. గంటా గంటన్నర పట్టే వంట అరగంటలో అయిపోతుంది. అన్నీ రెండుపూటలకీ కలిపి వండేసుకుని ఇబ్బంది పడక్కర లేకుండా సాయంత్రం ఆఫీసునుంచి వచ్చాక విశ్రాంతిగా త్వరగా కుక్కర్ మీద వండేసుకోవచ్చు. శ్రమ పడక్కరలేకుండా వేడి భోజనంకంటె ఏం కావాలి?

పోతూ చదువుకొంది—

'నా ప్రాణానికి—

నీకిది ఎలా చెప్పాలో తెలీక సతమతమయి, చివరకు ఈ మార్గం అవలంబించాను—ఎందుకు సతమత మయ్యానంటే—నువ్వు నన్ను అనుమానంగాడినని, దుఃఖభాగుడనని అంటావు గనుక!

పోనీ—నువ్వు సోధన చేసినా సరే, నిజం చెప్పు — మీ నాన్నకు నేనంటే సానుభూతి తప్ప ఇంకేం లేదా?

ఎదుటి వాడి నుంచి, ముఖ్యంగ మామయ్యతోటి ఆత్మీయునినుండి నేకాశించేది సానుభూతి మాత్రం గాదు, ప్రేమ! నాక్కావాల్సింది సానుభూతిగదు, నాకు అనుమానం లేదీ విషయంలో.

పోతే—నువ్వు నా ప్రాణానివని ముందే అన్నాను. కాని—ఒక అనుమానం.

నువు నన్ను పెళ్ళి చేసుకుంటావు— అనుమానంలేదు.

ఇంతకీ, నీకూ నేనంటే సానుభూతి తప్ప మరేంలేదా!—సానుభూతి నాకక్కర్లేదు.

నీకు నేనంటే సానుభూతి ఉంటే, దాన్ని చంపుకో!

మనిషి మనిషినుండి ఆశించేది ప్రేమ అంతే!

ప్రేమ కలకాలం ఉండేది. సానుభూతి కరిగిపోయేది.

నువ్వు నన్ను ప్రేమిస్తూనే ఉంటే—రేపు, బుధవారంనాడు, నువ్వు నన్ను వై. ఎం. సి. ఏ. లో నీ అంతట నువ్వే పలుకరించు. లేకపోతే సరి—నువ్విచ్చిన డబ్బును సాధ్యమైనంత త్వరలో తీరుస్తా. మాట ఇస్తూ ఇది నేను నీకు రాస్తున్న 'ప్రేమపత్రి' నోటు.

శేఖరం—'

సుబ్బలక్ష్మి ఆ ఉత్తరాన్ని పదిలంగ దాచుకుంది.

* * *

బుధవారంనాడు—వై. ఎం. సి. ఏ. బస్‌స్టాప్‌లో—

సుబ్బలక్ష్మి శేఖరంకేసి నడుస్తోంది—అదిగో పలుకరించింది.

అతనూ పలికాడు.

ఇక వాళ్ళను పలకరించడం నాకు తగినపని.

(ధర్మపథం)

మాలిన్యం లేని మనస్సు



బులుసు వేంకటరమణయ్య

■ మురికిగుడ్డకు ఏ రంగు వేసినా అది సరిగా అతకదు. పరిశుద్ధమై తెల్లగా వున్న బట్టమీద ఏరంగయినా బాగా అత్తుకుంటుంది. ఆ విధంగానే మాలిన్యం లేని మనస్సులో ఏది తలచుకున్నా అది జరుగుతుంది. అట్టి మనస్సులోనే భగవంతుడు స్థానం కల్పించుకుంటాడు.

వయస్సు ఎక్కువ అయిన కొద్దీ మనస్సులో ఏవేవో ఆలోచనలు కలుగుతూ ఉంటాయి. అందువల్ల లోకంసంగతి గ్రహించే వయస్సు వచ్చేనాటికి మనస్సులో కలతపాటు వుంటుంది కాని నైర్మల్యంవుండదు.

మనస్సు నిర్మలంగా వుండే వయస్సు అమాయకంగా వుండే శైశవమే! ఆ వయస్సులో వున్న శిశువులకు ఎవరు ఏమి చెప్పినా నిజమే అనే నమ్మకం కలుగుతుంది. 'గురువులను దైవంగా అనుకోవాలి' అని ఇంట్లో తల్లిదండ్రులు చెబితే, శిశువులు బడిలో చదువు చెప్పే అయ్యవార్లు మామూలు మనుష్యులకంటె వేరైన వారనే అనుకుంటారు... వాళ్లకు గురువుల యెడల భక్తి విశ్వాసాలు అలవడతాయి. అంచేతే ఇప్పటికీకూడా సమ్మెలూ, సత్యాగ్రహాలూ, ఎదిరింపులూ ఇతర విద్యాలయాలకు బాగుగా ప్రాకినా—ప్రాథమిక పాఠశాలలవరకూ రాలేదు.


తమ మనస్సు నిర్మలినంగా ఉండడంవల్ల—అందరూ ఆవిధంగానే ఉంటారనే గట్టినమ్మకం శిశువులకు ఉంటుంది.

స్వామి వివేకానందుడు శైశవంలో నరేన్ బాబుగా వుంటున్నప్పుడు తరచు పురాణాలువింటూ—పురాణాల్లోని వ్యక్తులవల్ల గొప్ప గౌరవంతో ఉండేవాడు! రామాయణం అంటే అతనికి ఎంతో ప్రీతి. హనుమంతుడిమీద ఎంతో భక్తి. హనుమంతుడు ఇప్పటికీ బతికి ఉన్నాడనీ, ఆయనే భవిష్యత్ బ్రహ్మ అనీ ఎవరో చెప్పితే—రామాయణం నాటి హనుమ ఇప్పటికీఉన్నాడనే నమ్మకం అతనికి కలిగింది. ఒకప్పుడు అమాయకంగా 'హనుమంతుడు ఎక్కడ వుంటాడు?' అని ఆయన ప్రశ్నిస్తే—ఒకాయన—'హనుమంతుడు వానరం గదా! వానరాలకు అరటిపళ్లంటే ఎంతో యిష్టం. ఆయన అరటి తోటల్లోనే వుంటాడు' అని చెప్పాడట. బాలనరేంద్రుడు ఆ మాటను నమ్మాడు. తమ యింటి పెరట్లో కొన్ని అరటిచెట్లు ఉన్నందువల్ల—ఆ చెట్లపైనే హనుమంతు డుంటాడని తలచి, ఆ హనుమను చూడవలెననే కుతూహలంతో కొన్ని గంటలసేపు నిరీక్షిస్తూ కూర్చున్నాడు. పిల్లవాడు యింట్లో కానరాకపోగా—తల్లి ఆందోళనచెంది వెతుకుతూ, వెతుకుతూ పెరటి లోనికివచ్చి చూడగా—అరటిచెట్ల దగ్గర అతడు కనిపించాడు. కుమారునివల్ల సంగతి తెలుసుకున్న తల్లి నరేంద్రుణ్ణి నిరుత్సాహ పరచక "నాయనా! ఇప్పుడు ఇంట్లోకి రా. హనుమంతుడు శ్రీరాముని కార్యం మీద ఎక్కడికో వెళ్లివుంటాడు. లేకపోతే యిక్కడ ఉండవలసినదే! మరొక సమయంలో ఆయనను దర్శించుకోవచ్చునులే' అంటూ నెమ్మదిగా సమాధానం ఇచ్చి నచ్చజెప్పి, తనతో యింటి లోపలికి తీసుకుని వెళ్లింది.

మాయ, మర్మంలేని మనస్సు గల శిశువులకు భగవంతుడు లొంగి వుంటాడు. అవసరమైనప్పుడు—వారి భయాన్ని, ఆందోళననీ పోగొట్టడానికి ప్రత్యక్షమవుతూ వుంటాడు—ఏదో రూపంలో, దీనికెన్నో ఉదాహరణలున్నవి.

మహర్షులకుకూడా ఎంతో గొప్ప సాధనవల్లగాని ప్రత్యక్షం కాని భగవంతుడు అమాయకులయిన శిశువులకు ప్రత్యక్షం కావడానికి వాళ్ళ మాలిన్య రహితమైన మనస్సే కారణం! ●

గొలుసు నవల



నలుగురు రచయిత్రుల సంయుక్త రచన

మూడవ భాగం

వాసిరెడ్డి సీతాదేవి

జరిగిన కథ

శ్యామల రాధలతో పాటు మాధవిని కూడా స్వంత కూతుర్లాగే పెంచింది పరమేశ్వరి. శివ ప్రసాద్‌కి మాధవి మీద కంటే మాధవి తెచ్చే జీతం మీద అభిమానం ఎక్కువ. శ్యామలకి రాజారావుతో పెళ్ళయింది. శ్యామల బిడ్డనికని కన్ను మూసింది. ఆ బిడ్డభారం మాధవిపై పడింది. ఆ యింట్లోనే అద్దెకుంటున్న మధు మాధవిని ప్రేమించాడు. మాధవిని రాజారావు పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడని తెలుసుకుని మధు కలత చెందాడు. రాధ తిరుగుళ్ళ గురించి మాధవి హెచ్చరించవలసి వస్తుంది. రాజారావు ఉత్తరానికి మాధవి హతాశురాలవుతుంది. పాపని అతనికి అప్పగించడానికి పరమేశ్వరి ప్రయాణమవుతుంది. మాధవి మధుని వెతుక్కుంటూ వెళ్తుంది. నిరాశతో తిరిగివస్తుంది.

13

యాంత్రికంగా రోజులు గడుస్తున్నాయి. మాధవికి ఎవరి గురించీ ఆలోచించాలనిలేదు. యంత్రంలా కాలేజీకి వెళుతుంది. తింటుంది. తిరుగుతుంది. రాధ విషయం కూడా పట్టించుకోవాలనిలేదు. ఇలాగే రెండునెలలు దొర్లి పోయాయి. అరోజు సాయంత్రం ఇంటికి వచ్చేప్పటికి మాధవికి ఉత్తరం వచ్చినదని చెప్పింది పరమేశ్వరి. టేబిలుమీద పెట్టివున్న కవరు తీసిచూస్తే రాధ పేరు మీద వున్న కవరు ఒకటి, తన పేరు మీదవున్న కవరు ఒకటే కనిపించాయి. మాధవికి ఒక క్షణం రెండు కవర్లమీద వున్న దస్తూరిని మార్చి మార్చి చూసింది. అది మధు దస్తూరి అని ఆమెకు తెలుసు. మాధవి మనస్సంతా జుగుప్సతో నిండిపోయింది. చదవకుండానే చింపి అవతల పారేయాలని పించింది. తన పేరుమీద వున్న కవరుతీసుకొని గదిలోకి వెళ్ళింది. విరక్తిగా వున్న మనస్సును సమాధాన పర్చుకుంటూ కవరు చింపింది. ఉత్తరం కిందవున్న సంతకం చూస్తూ ఓ క్షణం వుండిపోయింది. ఉత్తరం చదవకుండానే మడతపెట్టి చింపబోయింది. అంతలోనే ఎవరో చెయ్యి పట్టుకొని ఆపినట్లు చింపకుండా ఆగిపోయింది. మడత విప్పి అయిష్టంగానే చదవసాగింది.

మాధవీ !

అప్పు తీర్చేశావు. బరువు దించేసినట్లు హాయిగా వున్నావనుకొంటాను. అప్పు తీర్చి నాకు అవసరానికి, మంచి సమయానికి డబ్బు అందించావు. కృతజ్ఞతలు. నన్ను ఋణ విముక్తను చేసి, తన దానిగా. చేసుకోగలిగిన మీ బావ, ధన్యుడు. మీ ఇద్దరికీ నా శుభాకాంక్షలు.

నువ్వొచ్చి వెళ్ళావని తెలియగానే నిన్ను కలుసుకోవాలని ఆరాటపడిన మనస్సును అదుపులో పెట్టుకోవటానికి ఎంత అవస్థపడ్డానో నీకురాయటంఅనవసరం. నావివాహం చెయ్యాలని మా తల్లిదండ్రులు ప్రయత్నిస్తున్న విషయం నీకు తెలుసు. రేపే ముహూర్తాలు పెట్టుకోవటానికి వస్తున్నారు. రాత్రంతా ఆలోచించాను. ఎందుకో నన్ను చూసి నాకే నవ్వొచ్చింది. అసహ్యం వేసింది. అందుకే ఎవరితోనూ చెప్పకుండా వెళ్ళిపోతున్నాను. ఎక్కడకు వెళతానో, ఏం చేస్తానో నాకే తెలియదు. నాకు నువ్వు ఇవ్వాల్సింది మూడు వేల రెండు వందలు మాత్రమే. నాలుగు వేలు ఇచ్చి వెళ్ళావు. నీ ఎనిమిది వందలూ తిప్పి పంపిస్తున్నాను.

ఎక్కడవున్నా, ఎలావున్నా, ఎల్లప్పుడూ నీ సుఖాన్నే కోరే. . .

మధు,

ఉత్తరం చదివి ముగించిన మాధవి మనస్సులో దుఃఖం, కోపం నేను ముందంటే నేను ముందని పోటీపడ్డాయి. ఉత్తరాన్ని ముక్కలు ముక్కలు చేసింది. అశాంతిగా గదిలో అటూ ఇటూ తిరిగింది.

రాధకు ఏం రాసివుంటాడు. ఆడవాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడి ప్రపంచానికి దూరంగా పారిపోయిన పిరికిపంద! మాధవి ఆలోచనా రహితంగానే రాధ గది వైపు నడిచింది. ఓరగా వాకిలిగా వేసివున్న తలుపుల్ని తోసుకొని లోపలకు వచ్చింది. రాధ మంచంపట్టె మీద కూర్చొని వుంది. చేతిలో ఉత్తరం వుంది. రాధ చదవటం లేదు. ఏమీ చెయ్యటంలేదు. ఏడవటం లేదు. బాధపడటం కూడా లేదు. నిర్జీవ ప్రతిమలా, రాగ ద్వేషాలకు అతీతమైన

దోపులు, మాధవికి రాధ రూపం భయాన్నే కలిగించింది. దగ్గరకు చేరింది. రాధ తలను తనగుండెలకు ఆనించుకొని, మృదువుగా నిమురసాగింది. రాధ మౌనంగా వుండి పోయింది.

'రాధా! మనిద్దరం మోసపోయాం చెల్లీ!' అంది మాధవి రుద్ధ కంఠంతో.

రాధ పెదవుల మీద విరిగిన పాలలాంటి వో చిరునవ్వు కదిలింది.

'అలా నవ్వకు రాధా! మాట్లాడు. నాకేదో భయంగా వుంది.' మాధవి కంఠం వణికింది. దుఃఖం, భయం రెండూ ఖంగుమన్నాయి ఆమె కంఠంలో.

రాధ తలఎత్తి మాధవి ముఖంలోకి చూసింది.

'ఎందుకక్కా అంత భయం?' అంది నిర్లిప్తంగా.

అక్కా!

రాధ ఎంతకాలం అయింది తనను అలా పిలిచి? తనను చూస్తేనే ద్వేషంతో, బుసలు కొట్టే రాధేనా ఇంత ఆర్ద్రంగా పిలిచింది? రాధకు ఏదో చాలా లోతైన గాయమే తగిలి వుంటుంది. మధు ఉత్తరమే ఆమెకు అంత బాధను కలిగించి వుంటుంది. మాధవి తన బాధను పూర్తిగా మర్చిపోయింది. రాధ చేతిలోని ఉత్తరం కోసం చెయ్యి చాచింది. వెంటనే రాధ ఉత్తరం కోసం తను చెయ్యి చాచటం అంత మంచిదికాదేమోనని తోచి, చెయ్యి వెనక్కు తీసుకుంది.


'తీసుకో! చదువు!' అంటూ రాధ ఉత్తరాన్ని మాధవికి అందించింది.

మాధవి ఆత్రంగా ఉత్తరం చదవసాగింది.

"డియర్ నా రాధా!"

తన రాధ! పచ్చిమోసం! మాధవి ఉత్తరం ముందుకు చదవలేకపోయింది. తనను 'కేవలం 'మాధవి' అని మాత్రమే సంబోధించాడు. రాధ తనకంటే ఎక్కువయిందా? మాధవి మనస్సును అదుపులో పెట్టుకుంటూ ఉత్తరం పైకి దృష్టిని సారించింది.

"నీకు ఈ ఉత్తరం అందే సమయానికి నీనుంచి...కాదు' ఈ ప్రాంతంనుంచే చాలా దూరంలో ఉంటాను. ఆనాడు...అదే,పోయిన ఆదివారం నిన్ను ఇంటిదాకా పంపించి గదికి వచ్చేప్పటికి, మా నాన్న ఇచ్చిన టెలిగ్రాం వచ్చివుంది. కారణం రాయలేదు. నన్నువెంటనే



ఇంటికి బయలుదేరి రమ్మనివుంది తీరా ఇంటికివెళ్ళాక తెలిసిన విషయం. నా వివాహం నిశ్చయించబడింది. ముహూర్తాలు పెట్టు కోవటానికి పెళ్ళివారు వస్తున్నారు...... అని. అమ్మకూ, నాన్నకూ ఎంత చెప్పినా అర్థంకాదని నాకు తెలుసు. ఆ రాత్రంతా ఆలోచించాను. నేను కావాలనుకున్న వ్యక్తి నాకు దూరం అయిందనే బాధలో పిచ్చి వాడ్నే అయిపోయిన నన్ను నీవు మళ్ళీ మని షిని చేశావు. గుండె లోతుల్లోని గాయాన్ని, నీ స్నేహబిందువులను చిలకరించి ఉపశమింప జేశావు. నన్ను మళ్ళీ మనిషిని చెయ్యటానికి నీవు చాలా పెద్ద త్యాగమే చేశావు. నీ సర్వ స్వాన్నీ ప్రతిఫలం ఆశించకుండానే సమ ర్పించుకున్నావ్. ఎందుకు రాధా! ఈ అల్పుడి కోసం అంత విలువైన వస్తువును పణంగా పెట్టావు? కేవలం నేను బాధపడటం నువ్వు చూడలేకనేగదూ? నేను ఏమైపోతానో అనే భయంతోనేకదూ? ప్రేమకు అర్థం ఇప్పుడే తెలిసింది రాధా! నేను నీకు అర్హుణ్ణి కాను. ఆ అర్హత సంపాదించుకోవటానికి, నీ అంత ఎత్తు పెరగటానికి ప్రయత్నిస్తాను. నా మనస్సులో సంఘర్షణకు నామరూపాలు లేకుండా చెయ్యడానికే వెళ్ళిపోతున్నాను.

ఏనాటికైనా నేను తిరిగి రావటంఅంటూ సంభవిస్తే......అది నన్ను కావాలనుకొనే ఆ ఒక్క వ్యక్తి కోసమే.....అది నీ కోసమే...... కేవలం నీకోసమే రాధా! నా కోసం నీ జీవి తాన్ని నాశనం చేసుకొని ఎదురు చూడ

అపరాజిత

మని కోరేంతటి స్వార్థపరుణ్ణి కాను రాధా. అయినా నేను ఈ జీవితాన్ని చాలించకముందు ఒక్కసారి నీ ముందు మోకరించి నీ క్షమా భిక్షను అర్థిస్తాను. నీ

మధు."

మాధవి రాధ ముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసింది. రాధ నిర్లిప్తంగావుంది. ఎలాంటి భావోద్వేగలూ ఆమె ముఖంలో కన్పించ లేదు.

"నీచుడు నిన్ను కూడా మోసం చేశాడు" కచ్చగా అంది మాధవి.

"మధును నిందించకు. అతను నన్ను మోసం చెయ్యలేదు. నన్నేకాదు ఎవర్నీ మోసం చెయ్యలేదంటాను" అనది రాధ.

మాధవి రాధను చిత్రంగా చూస్తూ వుండిపోయింది. రాధ ఒక్కొక్కమాటనే నిదా నంగా పలుకుతూ అంది.

"ఒకోసారి మగవాడు పసివానిలా అయి పోతాడు. అప్పుడు అతన్ని స్త్రీ తన చల్లని హస్తంతో నిమిరి వోదార్చకపోతే ఏమయ్యి పోతాడో చెప్పలేం. నీకు దూరం అయిన మధు పూర్తిగా పిచ్చివాడే అయినాడు. పసివాడిలా బావురుమని ఏడ్చేవాడు.మధును లాలించి, మురిపించి, మరపించి మళ్ళీ మని షిని చేశాను."

మాధవి తెల్లపోయి చూస్తూ వుంది. రాధే మళ్ళీ చెప్పుకుపోసాగింది.

"నా మాటలు నీకు ఆశ్చర్యాన్ని కలుగ జేస్తున్నాయిగదూ? మధును నేను ప్రేమిం చాను. మధు బాధ పడడం చూడలేక పోయాను. నో క్షణమైనా అతన్ని బాధ నుంచి మరిపించటంలోనే నా ప్రేమకు అర్థం ఉందనిపించింది."

"ఎంత త్యాగం చేశావు రాధా? కానీ?" ఏమనాలో తోచని మాధవి ముందుకు మా మాట్లాడలేకపోయింది.

"హు త్యాగం! నేను దీన్ని త్యాగం అనుకో వటంలేదు. తను ప్రేమించిన వ్యక్తి సుఖంగా ఉండాలని కోరుకోవడంలో స్వార్థ్యం వుంది. నా మాటలు నీకు అర్థం కావటం లేదు కదూ?"

"అవును రాధా! నువ్వేదో కథలోని పాత్రలా మాట్లాడుతున్నావు" అంది మాధవి


మాధవి మాటలకు జవాబుగా రాధ బోలుగా నవ్వింది.

"చెల్లీ! నిజంగా నువ్వు చాలా ఎది గావు! నువ్వు రత్నయిత్రివనిపించావు. పరి స్థితులను ఎదుర్కొనే సాహసం నిలా నాకు లేదు" అంటూ మాధవి రాధ రెండుచేతులూ పట్టుకొంది. రాధ మాధవి ముఖంలోకి చూసింది. మాధవి చెంపలు కన్నీటితో తడిచివున్నాయి.

"ఛ! ఏడుస్తున్నావా? ఏడ్చేవాళ్ళంటే నాకు అసహ్యం!' అంది రాధ.

మాధవి మౌనంగా కళ్ళు తుడుచు కుంది. "నువ్వు మధును ప్రేమిస్తున్నట్లు నాకు తెలియదమ్మా!" అంది రుద్ధకంఠంతో మాధవి.

"నీకేకాదు మధుకి కూడా తెలియదు మీ ఇద్దరూ నన్ను చిన్నపిల్లలా చూసే వారు. అందుకే నాకు కోపంగా ఉండేది. నాలో రేగుతున్న అలజడినీ, అశాంతినీ మర్చిపోవటానికే సినిమాలకూ, వాటికీ తిరిగే దాన్ని. కాని నేను ఎప్పుడూ హద్దులుదాటి ప్రవర్తించలేదు. నేనంటే ప్రేమ నటిక బోస్తూ, కామానికీ, ప్రేమకూ భేదం తెలియని ప్రబుద్ధుల్ని నా చుట్టూ తిప్పు కొని ఏడిపించేదాన్ని. నువ్వు నన్ను మంద లించటాన్ని నేను సహించలేకపోయేదాన్ని. మగవాళ్ళతో స్వతంత్రంగా ఉన్నంతమాత్రం చేత ఆడపిల్లలు చెడిపోయారనుకొనేవాళ్ళను చూస్తే నాకు అసహ్యం. అందుకే నిన్ను అసహ్యించుకొనేదాన్ని."రాధ ఆప్తైన మాట్లా



తేదు. ఏదో ఆలోచిస్తూ కూర్చుండి పోయింది.

పరమేశ్వరి భోజనానికి పిలవటంతో ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు.

* * *

మరో మూడు నెలలు గడిచాయి. మాధవికి ఆ మూడు నెలలకాలం నడకా, బరువు వెళ్తి కెత్తుకున్నా చీమ నడకలా అనిపించింది. రాత్రింబవళ్లు రచనా వ్యాసంగంలో నిమగ్నమైన రాధకు 'ఇంత త్వరగా రోజులు దొర్లిపోతున్నాయ్' అనిపించింది.

ఆరోజు ఆదివారం. మాధవీ, రాధా, ఒకే సారి భోజనానికి కూర్చున్నారు. భోజనం చేస్తూ చేస్తూ ఒక్కసారిగా రాధ లేచి బాత్‌రూంలోకి పరుగెత్తింది. ఆమె వెనకే అర్థంకాని మాధవీ ఆదుర్దాగా వెళ్లింది. వాంతి చేసుకుంటున్న రాధ తలను మాధవి రెండు చేతులతో పట్టుకొంది.

"ఏమయిందమ్మా!" మాధవి రాధను లోపలకు తీసుకు వస్తూ వుండే పరమేశ్వరి ప్రశ్నించింది ఆదుర్దాగా.

"భయం లేదులే. రాత్రంతా నిద్ర లేకుండా రాస్తూ కూర్చొని ఉండిఉండేది. పైత్యం ఉంటుంది. వాంతి చేసుకొంది." అంది మాధవి.

రాధ మంచంమీద పడుతూనే కొట్టేసి నట్లు సొమ్మసిల్లి పడుకుంది. మాధవి రాధను పరిశీలించి చూసింది. ఏదో భావం లీలగా

అపరాజిత

తోచి కంపించిపోయింది మాధవి.

ఏమిటి తను వూహిస్తుంది నిజమేనా? రాధ అందువల్లనే అంత ముభావంగా. బయట ముఖం కూడా చూడకుండా ఉంటోంది! అవును! రాధ రూపంలో కూడా మార్పు వుంది. ఇంతవరకూ ఎవరూ గమనించనేలేదు.

మాధవి మనస్సు చీదర చీదరగా వుంది. ఎలాగో రెండు ముద్దలు తిని రాధ గదిలోకి వచ్చింది. గాఢనిద్రలోవున్న రాధను లేపటం ఇష్టంలేక అక్కడనుంచి వెళ్లిపోయింది.

ఆ పడుకోవటం రాధసాయంత్రం అయిదు గంటలకుకాని లేవలేదు. ముఖం కడుక్కొని చల్లగాలికి రాధ డాబా మీదకు వెళ్లింది. ఆ అవకాశం కోసమే ఎదురు చూస్తున్న మాధవి కూడా రాధ వెనకే డాబామీదకు వెళ్లింది.

మాధవి వెళ్ళేప్పటికే రాధ డాబా పిట్ట గోడమీద కూర్చునివుంది. ఆమె చూపులు కళ్లముందున్న గాండాంధకారాన్ని చీల్చుకుంటూ ఏదో వెలుగును చూట్టానికి ప్రయత్నిస్తున్నట్టున్నాయి. మాధవి రాధకు ఎదురుగా పిట్టగోడమీద కూర్చొని ఆమె ముఖంలోకి పరిశీలనగా చూసింది. రాధ ముఖం కొంచెంగా ఉబ్బివుంది. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. తన ముఖంలోకి జాలిగాచూస్తున్న మాధవిని చూసి "ఏమిటక్కా అలా చూస్తున్నావు?" అంది రాధ. రాధ స్వరంలో ఎంతో అలసట కనిపిస్తుంది.

"ఎన్నో నెల?" మాధవి రాధ ముఖంలోకి గుచ్చి చూస్తూ దృఢంగా అడిగింది.

అనుకోకుండా వచ్చిన ప్రశ్నకి రాధ తడబాటు చెందలేదు. "మూడు" అంటూ తాపీగా జవాబిచ్చింది. మాధవి కళ్ళు పెద్దవి చేసుకొని రాధ ముఖంలోకి చూసింది. రాధ అంత సూటిగా, అంత త్వరగా తన ప్రశ్నకు జవాబిస్తుందని మాధవి ఆశించలేదు. రాధమీద కోపం వచ్చింది. ఇంతకు తెగించి, ఎంత నిబ్బరంగా ఉందో! కుటుంబం ఎలా తలెత్తుకొని నిలుబడుతుందనుకుంటుందో! ఇంత కళంకాన్ని ముఖానికి పులుముకొని లోకంలో ఎలా తలెత్తుకొని తిరగగలదో! ఏమిటాధీమా! ధైర్యం!

"ఎంత పనిచేశావు రాధా!" అనిమాత్రమే అనగల్గింది మాధవి.

రాధ మౌనంగా ఉండిపోయింది.

"ఇంతకాలం ఎందుకు వూరుకున్నావ్? నాకైనా చెప్పి ఉండవచ్చుగా? పద బయలు దేరి వెళదాం" అంటూ లేచి నిలబడింది మాధవి.

"ఎక్కడకు?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది రాధ.

"లేడీ డాక్టరుదగ్గరకి!" కాస్త విసుగ్గా వుంది మాధవి స్వరం.

"ఎందుకూ?" నిర్లక్ష్యంగా అడిగింది రాధ. మాధవికి నిజంగానే కోపం వచ్చింది. "ఎందుకేమిటి! ఆమాత్రం వూహించలేవూ!" అంది విసురుగా.

"వూహించాను కనుకనే ఎందు కంటున్నాను."

మాధవికి మతిపోయినంత పనయింది. వెర్రిగా చూస్తూ వుండిపోయింది. రాధ తల తిప్పుకొని వీధిలోకి చూడసాగింది.

"మధు తిరిగి వస్తున్నాడా?"


"తెలియదు."

"మరి! నువ్వు ఇలాగే ఉండి ఏం చెయ్యాలని?" మాధవి అయోమయంగా ప్రశ్నించింది.

"ఆ విషయం ఇంకా ఆలోచించలేదు"

"అందుకే డాక్టరు దగ్గరకు రమ్మంటున్నాను."

"లోకానికి భయపడి భ్రూణ హత్య



జోసింతటి పిరికివందనుకోను" అంది రాధ విసురుగా.

"అందుకని. ..అమ్మా నాన్నకు తెలిస్తే ఇంకేమయినా వుందా?"

"నన్ను ఇంట్లోనుంచి తరిమేస్తారు అంతేగా. నెలరోజులనుంచీ ఆ అనుమానం మెదిలి, నేను ఉద్యోగం చూసుకున్నాను. రేపే జాయిన్ కాబోతున్నాను."

'ఎక్కడ? ఏ ఉద్యోగం!'

"ఈ వూళ్లోనే. ఒక పత్రికాఫీసులో."

"రాధా! పిచ్చిదానిలా ప్రవర్తించకు. సంఘం నిన్ను ఈ పరిస్థితిలో గౌరవంగా బ్రతకనివ్వదు. నీవల్ల మే మందరం తలలు వంచుకొని నడిచే దుస్థితికి కుటుంబాన్ని తీసుకెళ్లకు."

"నేను చేసిన పనికి మీకు తలెత్తుకు తిరిగే ధైర్యం లేకపోతే అది మీ కర్మ. నేను తలెత్తుకొని తిరగ్గలను. నేను చేసింది ప్రకృతికి విరుద్ధమైన పనికాదు. మధును నేను ప్రేమించాను. మధు ప్రతి రూపం నాతో జీవం పోసుకొంటోంది. దాన్ని నేను చేజేతులా నాశనం చేసుకోలేను" అంది రాధ కొంచెంగా వణుకుతున్న కంఠంతో.

'పోనీయ్ ఒకటి చేద్దాం. మధు వాళ్ల ఇంటికి వెళదాం. విషయం చెబుదాం. వాళ్లు నిన్ను కోడలుగా స్వీకరిస్తే..."

"ఎంత పిచ్చిదానివి మాధవీ! వాళ్లు స్వీకరిస్తారా? అయినా అలా వెళ్లి వాళ్లను ప్రాధేయపడటం, వాళ్లచేత నానా మాటలూ పడి బయటకు నెట్టించుకోవటం నేను చెయ్యలేని పని. నా ఇష్టంతోనే నన్ను నేను మధుకు సమర్పించు కున్నాను. మధు నన్ను ప్రేమించటం లేదు. ఈ సాకుతో బలవంతంగా మధు ఇంట్లో స్థానాన్ని సంపాదించుకోవటం నాకు ఇష్టంలేదు." అంది రాధ దృఢంగా.

"అన్నిటికీ అన్నీ చెబుతావు? పెళ్లి కాని తల్లుల్ని ఈ సంఘం స్వీకరించదు. ఎన్ని కష్టాలు ఎంత తిరస్కారాన్ని ఎదుర్కోవాల్సి వుంటుందో నీకు అర్థంకావడంలేదు." అంది మాధవి దిగులుగా.

"నాకు తెలియక కాదు. తెలిసే ఈ నిర్ణయానికి వచ్చాను. సంఘం అంటే నాకు భయంలేదు. వ్యక్తుల సుఖాన్ని దృష్టిలో వుంచుకొనే సంఘం ఏర్పడింది. అలాంటి సంఘం వ్యక్తుల జీవితాల్ని,

సంఘాన్ని ఎదిరిస్తుంటే, ఆ సంఘంతో నాకు పనిలేదు. ఒకనాడు విధవావివాహాలను కూడా సంఘం ఇంతగానూ ప్రతిఘటించింది. మొదట విధవావివాహాలు చేసుకున్న వాళ్ళు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. ఈనాడు అలాంటివి చూట్టానికి అలవాటు పడ్డ సంఘం విధవా వివాహాలను గురించి అట్టే పట్టించుకోవటం లేదు. ఎవరో కొందరు ధైర్యం చేసి, సంఘం అందించే హాలాహలాన్ని మ్రింగితేనే కాని ముందు ముందు వివాహంకాని తల్లుల్ని అంగీకరించదు. వివాహం అంటే ఏమిటి? నాకు మధుతో వివాహం అయిందని నేను అనుకొంటున్నాను. మధునే నా భర్తగా స్వీకరించాను. జీవితాంతం మధునే నా భర్తగా, అతను నన్ను స్వీకరించినా, లేకపోయినా, ఆరాధిస్తాను. దానికి సంఘం ఇచ్చే సర్టిఫికేట్ నాకు అక్కర్లేదు" ఉద్రేకం రాధ కంఠం నుంచి మాటల్ని పెగల నివ్వలేదు.

అపరాజిత

"నువ్వు.... అంటే.... బిడ్డను కని పెంచుకుంటావా?" మాధవి ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"ఎందుకంత ఆశ్చర్యం? నేను బిడ్డను కని ధైర్యంగా పెంచుకుంటాను. మాతృత్వం ధరించడం స్త్రీకి గర్వకారణం. అందులో సిగ్గు పడాల్సిందేమీ నాకు కనిపించలేదు.' అంది రాధ నిశ్చలంగా.

"ఎంత సిగ్గు లేకుండా మాట్లాడుతున్నావు రాధా?"

"సిగ్గా! ఎందుకు? సిగ్గుపడే పనులు నేనేమీ చెయ్యలేదు. ఒకర్ని ప్రేమించి మరొకర్ని వివాహం ఆడటానికి సిద్ధపడలేదే! నేను మనసారా ప్రేమించిన వ్యక్తిని నేను భర్తగా స్వీకరించాను. అందుకు నేను గర్విస్తున్నాను. ఏనాటికయినా మధు తిరిగి వస్తాడని నాకు నమ్మకం వుంది రాకపోయినా అతడే నా భర్త అనుకోవడానికి నా అంతరంగం సంశయించదు'

"రాధా! నా మాట విను! కుటుంబానికి కళంకం తేకు. పోనీ ఒకటి చేద్దాం! ఇలాంటి వాళ్ళకోసం కొన్ని గృహాలు ఏర్పడుతున్నాయి! హైదరాబాదులోనేవున్నాయి! రహస్యంగా కొంతకాలం అందులో వుండు. ఏదో 'ట్రైనింగ్‌కి' ఏ మద్రాసో వెళ్ళినట్లు చెప్పవచ్చు."

"బాగుంది. తర్వాత?"

రాధ స్వరంలోని వ్యంగ్యాన్ని అర్థం చేసుకొని మాధవి చెప్పుకు పోసాగింది.

"బిడ్డ పుట్టాక ఏ అనాధ శరణాలయంలోనో ఉంచుదాం. ఈ రహస్యం మనిద్దరిమధ్యనే ఉండిపోవాలి. అప్పుడప్పుడు పిల్లవాణ్ణి వెళ్ళి చూస్తూ ఉండవచ్చు. మధు తిరిగివచ్చి, నిన్ను స్వీకరిస్తే పిల్లవాణ్ణి తెచ్చుకోవచ్చును."

"ఒకవేళ మధు తిరిగి రాకపోతే?" రాధ రెట్టించింది.

"తిరిగి రాకపోతే కొంతకాలం పోయాక అనాథాశ్రమంనుంచి ఎవర్నో పెంచుకోటానికి తెచ్చుకున్నట్లు చెప్పి వాడినే తెచ్చి పెంచుకోవచ్చు."

"నా పిల్లవాణ్ణి నేను అనాథ పిల్లవాడని చెప్పి పెంచుకోవటమా? అప్పుడు మాత్రం లోకం వదిలేస్తుందా. ఎన్నో రకాల పుకార్లు పుట్టవా?"

"నా మాట విను రాధా!" మాధవి రాధ రెండు చేతులూ పట్టుకొంది.

రాధ అదోలా, విజ్ఞాని అజ్ఞానిని చూసి నవ్వినట్లు నవ్వింది.

"నన్నూ, నా ఆశయాలను అర్థం చేసుకోలేకంటే నువ్వు ఇంకా పెరగాలి మాధవీ! నా నిర్ణయానికి తిరుగులేదు. ఇల్లు కూడా దొరికింది. రేపే వెళ్ళిపోతున్నాను. అమ్మా, నాన్నా, ఎటూ ఇక నా ముఖం చూడరు. నీకు ధైర్యముంటే, నన్ను నీ చెల్లెలుగా చెప్పుకొనే సాహసముంటే ఎప్పుడైనా వస్తూ వుండు!" అంటూ మాధవి జవాబుకి ఎదురు చూడకుండా లేచి క్రిందకు వెళ్ళిపోయింది రాధ.

మాధవి రాధ వెళ్ళిన వైపే పిచ్చిచూపులు చూస్తూ కూర్చుండిపోయింది.

(ఇంకా ఉంది)

(వైశాఖం: నాలుగవ భాగం ప్రారంభం. రచయిత్రి శ్రీమతి నాయని కృష్ణకుమారి)

అన్నానికే బదులు

బంగాళాదుంప పట్టీలు

ఒక కిలో బంగాళాదుంపలు. అర రొట్టె. ఇవికాక పట్టీలలోపల పెట్టడానికి ఏ కూరైనా వాడవచ్చు—బటాణీలు కారెట్‌కూర, ఏదైనా సరే. ఇప్పుడు బటాణీలతో చూద్దాం. పావు కేజీ బటాణీలు, ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు, అల్లం, కొత్తమీర, కరివేపాకు, తగినంత ఉప్పు, ఒక నిమ్మకాయ.

బంగాళాదుంపలు-బాగా ఉడికించి తొక్క తీసుకోవాలి. రొట్టెని కొంచెం నీళ్ళలో ఊరవేయాలి. ఒక్క బొట్టు నీరుండకుండా బాగా పిండేసి ఈ రొట్టెని బంగాళా దుంపలని, తగినంత ఉప్పు వేసి బాగా రొట్టెల పిండిలాగా ముద్ద చేసుకోవాలి. బటాణీలు ఉడికించాలి. అల్లం పచ్చిమిరపకాయలు ముద్దగా నూరుకోవాలి. కొంచెం నూనె మూకుడులో వేడి చేసి ఉల్లిపాయ ముక్కలు దోరగా వేయించాలి. దీనిలో నూరిన పచ్చిమిరప అల్లం ముద్దను జత చేయాలి. తరువాత ఉడికిన బటాణీలు కొంచెం ఉప్పు వేసి బాగా కలియపెట్టాలి. అన్నీ బాగా ఉడికాక, ఉంటే గరంమసాలా పొడివేసుకోవచ్చు.

బంగాళాదుంప ముద్దని చిన్న చిన్న ఉండలు చేసి ఒక్కొక్క ఉండని ఒక్కొక్క దొన్నెలా చేయాలి. దొన్నెల్లో ఈ బటాణీలు మీద వేసి మూసేయాలి. మూకుడులో బాగా నూనె పెట్టి కాగనిచ్చి ఈ ఉండలని వేయించాలి. దోరగా వేగాక తీసేయాలి.

ఈ పట్టీలు రెండు మూడు తింటే భోజనం చేసినట్టు లెక్క. ఇవి కొసరు వంట కానేకావు.

వారఫలం

29-5-1970 శుక్రవారం మొదలు

4-6-1970 గురువారం వరకు

మేషం: లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

వృషభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ప్రయోజనంలేని శ్రమకు గురికాగలరు. వ్యాపారంలో నష్టం రావచ్చును. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగుతుంది. ఆందోళనకు గురికాగలరు. వారం మధ్యలకి వృత్తిలకి అనుకూలవార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య: ప్రయత్నించిన ప్రతిపని సులువుగా నెరవేరుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. విలాస వస్తువులు కొంటారు.

తుల: వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. పోటీవారితో మాటపట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. పోటీవారిలో గౌరవం బాగా ఉంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. మీకుమున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కుంభం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

—మహేష్

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపకోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్ళలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరించబడని వ్రాతప్రతుల విషయంలో యెటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరించబడని నవలల వ్రాతప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంపవలసిన అవసరం లేదు. 100 అరఠావు పేజీలు పయిన ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణించబడుతాయి.

కార్టూన్లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్లు తిప్పి పంపకోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులని, కార్టూన్లని వీలయినంత శ్రద్ధగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమంలో ఎటువంటి బాధ్యతని స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్లు పంపగలరు.

సంపాదకుడు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

అడవి

మా హనుమంతరావు



అదొక అడవి. అందమైన అడవి. అందులో బంగారు సువర్ణపు జింక చెంగు చెంగున గెంతులేస్తూ అడవినంతా కలయ జూస్తున్నది. ఆకుపచ్చని పచ్చికమీద మంచు సూర్యుని కాంతిలో మెరుస్తున్నది. ఆకాశాన్ని అందుకునే వృక్షాలూ, ఏపుగా పెరిగిన చెట్లు, గుబుర్లు, అల్లిబిల్లిగా అల్లుకున్న లతల్ని తప్పించుకుంటూ ఆనందంతో పరవశించిపోతూ, జిల్లి లేడి కొలను చెంతచేరింది. నీటిలో ఆకాశపు నీలిమేఘాల నీడలూ ఆకుపచ్చని చెట్ల నీడలూ, చూస్తూ పరవశించి పోతున్నది. నిశ్చలమైన ఆ నీటిలోని అందమైన చిత్రం ఎవరో రాయివేసినట్లు చెదిరింది. ఉలిక్కిపడి కళ్ళు విస్ఫారితం చేసింది లేడి. ఆకలిగొన్న పులి అవురావురుమంటూ వస్తున్నది ఒకవైపునుండి, గాండ్రిస్తూ వస్తున్నది సింహం యింకో వైపునుండి. దూరంగా కొండచిలవ బుసలు వినబడు తున్నాయి.

* * *

భీతిహిందిన హరిణనేత్రాలతో చూసింది చుక్కమ్మ. రంగారావుచేతిలో సిగరెట్ వెలుగుతోంది. అతని గొలుసు కట్టు స్నేహితులు చప్పట్లు చరుస్తున్నారు. సముద్ర కెరటాల్లా వాళ్ళు వస్తున్నారు. అది అడవికాదు. అడవిని నాశనంచేసి నిర్మించిన నగరమది. నాగరికతకు కేంద్రమైన ఆ అందమైన నగరంలో దేవునిపేరిట జరిగే ఉత్సవాలు తిరునాళ్ళు, కోలాహలం, అంతా సందడి. కొంపలు మునిగిపోతున్నట్లు ఒకరి నొకరు తోసుకుంటూ పరుగెడుతున్నారు నడుస్తున్నారు రంగు రంగు దీపాల వెలుగులు. రకరకాలమనష్యులు చుక్కలాంటి అందమైన లేడులు (లేడీస్) పెద్ద పెద్ద కళ్ళతో చూస్తున్నారు. నవ్వుల్ని. వింతల్ని. వేడుకల్ని. రంగారావు లాంటి వన్య మృగలు, క్రూర మృగాలు, ఈ లేడీలను వేటాడుతున్నారు. వినోదిస్తున్నారు. 'ఇక్కడ వేటాడరాదు' అని బోర్డులు తగిలించినట్లు అక్కడక్కడ ఎర్రటోపీల పోలీసులు.

రంగారావు అతని బృందం చుక్కమ్మ దగ్గరికి రాపోగారు. చుక్కమ్మ చురుగ్గా ఇనుప టోపీలు ధరించిన పోలీసుల వెనుక

మున్నే మిఠాయి అంగడిదగ్గరికి చేరింది. సముద్ర కెరటాలు పెద్ద కొండరాయిని ఢీకొని చిన్నాభిన్నమైనట్లు, రంగారావు అండ్ కో ఇనుప టోపీలను చూసి చెదిరి పోయాడు.

* * *

రంగారావు చేష్టలకి బెదిరిపోతూ, తన చేతిని నెమ్మదిగా అతని చేతుల నుండి తొలగిస్తూ అంది చుక్కమ్మ. 'ఇది అయ్యేపనికాదు చినబాబూ.'

'అయితే వాడ్ని ... ఆ డాఫర్ని సెంట య్యని పెండ్లిచేసుకుంటావా?' రంగారావు సిగరెట్ వెలిగించాడు చుక్కమ్మ దగ్గర సమాధానం సిద్ధంగాలేదు.

'నీకేం భయంలేదు చుక్కా నేనున్నాను రేపు సరిగ్గా ఉదయం మా రూం దగ్గరికి రా పట్నంలో మా రూం తెలుసుగా' పొగ విలాసంగా వదిలాడు.

సాలోచనగా అంది చుక్కమ్మ 'అది కాదు చినబాబు.'

'ఏదికాదు...యిప్పుడు నేను చుక్కని పెండ్లిచేసుకుంటానని యింట్లో చెబితే ఎవరూ ఒప్పుకోరు. పెండ్లయిన తరు వాత తెలిస్తే ఏం చేస్తారు? చచ్చినట్లు ఒప్పుకుంటారు.'

'నా కెందుకో భయంగావుంది'

'నీకేం భయంలేదు. రేపు తప్పకుండా మా రూం దగ్గరికి రా... సరేనా' ఆమె కళ్లల్లోకి చూశాడు రంగారావు.

'అయితే మా నూకాలమ్మకి చెప్పి రేపు వస్తాను—' అంది అమాయకంగా చుక్కమ్మ.

'నూకాలమ్మకేనా... మన పల్లెంతా చెప్పి రాకూడదూ— పిచ్చిమొద్దా ఎవ రికీ తెలీకుండా రావాలి. రహస్యంగా రావాలి తెలిసిందా?'

'అయితే మనం తిరిగి ఎప్పుడు వద్దాం?'

'పెండ్లి బట్టలతో — ఊరి వాళ్లని ఆశ్చర్య పరచాలి' మాటల్ని ఎక్కడికక్కడ త్రుంచి వేస్తున్నాడు.

అతను భయపడుతున్నాడు.

'ఏదీ క్రొత్త కాపురం సినిమా లాగనా.'

'అవునవును ... ఎవరో వస్తున్నట్లు న్నారు' అంటూ ఇంగ్లీషు పేపరు మొహా నికి అడ్డం పెట్టుకున్నాడు తలవంచి గదిని చిమ్ముతున్నది చుక్కమ్మ.

'చినబాబుగారూ—' అంటూ వచ్చింది నూకాలమ్మ.

'ఏమిటన్నట్లు—' నూకాలమ్మకేసి చూశాడు రంగారావు.

'వచ్చే సోమవారం చుక్కమ్మ పెండ్లి'

'చుక్కమ్మ పెండ్లా...అందుకే అంత హుషారుగా వుంది—' కృత్రిమ మంద హాసం చేశాడు.

'అవును బాబు ... సెంటయ్యనిచ్చి పెండ్లి చేస్తున్నాం. మీరు తప్పకుండా రావాలి'

'తప్పకుండా వస్తాను' అంటూ చుక్కమ్మకేసి తిరిగి 'చుక్కా ... యిటు రా' అని పిలిచాడు.

నెమ్మదిగా అతనిని సమీపించింది చుక్కమ్మ.

'ఈ పదిరూపాయలతో నీ యిష్టం వచ్చినది కొనుక్కో' అంటూ పది రూపాయలనోటు చుక్కమ్మకిచ్చాడు. వణికే చేతులతో అందుకుంటూ మౌనంగా అతని కళ్లల్లోకి చూసింది. రంగారావు కళ్లు ఏదో ఆజ్ఞాపిస్తున్నాయి. అంగీకార సూచనగా తల ఊపింది.

* * *

చుక్కమ్మ తప్పకుండా వస్తుందని ముందుగానే తన రూం మేట్స్‌కి డబ్బులిచ్చి మార్నింగ్ షోకి పంపించాడు. తనకి తల నొప్పిగా వుందని పడుకున్నాడు విశ్వ విద్యాలయాల మహారాజ పోషకు డయిన రంగారావు.

వెర్రిబాగుల చుక్కమ్మ అమాయి కంగా రంగారావు గదిలోకి వచ్చింది పల్లె నుంచి. ఆమెను చూడగానే—

'రా...రా...నీ కోసమే చూస్తున్నాను' అంటూ గదిలోకి ఆహ్వానించాడు రంగా రావు.

భయపడుతూ గదిలోకి వచ్చిందది చుక్కమ్మ.

పరుపుచుట్టలో జాగ్రత్తగా దాచిన నాలుగు చెక్రకేళీలూ, పకోడీల పొట్లం ఆమె తీస్తూ 'బాగా అలిసిపోయినట్లు న్నావు...తిను—' అన్నాడు.

'ఇప్పుడెందుకు చినబాబూ.'

'కుర్చీలో కూచో—' అంటూ ఆమె భుజం నెమ్మదిగా తాకీ తాకనంత పని చేశాడు.

కరంట్ షాకు తగిలినట్లు బాధ పడింది చుక్కమ్మ.

'అన్యాయం గురో...అన్యాయంగురో' అని కేకలు వినబడగానే ఉలిక్కి పడ్డాడు రంగారావు. రూం తలుపులు వేయనందుకు తనలోనే తనని నిందించుకుంటూ రెండు అంగల్లో గది బయటకు వచ్చి తలుపు వేసి వరండాలో నించున్న తన రూం మేట్ నీలకంఠం నోరు మూశాడు. కాని ఆ కంచుకంఠం మ్రోగుతూనే వుంది.

'ఇది అన్యాయం గురూ...చాలా అన్యా యం...ఈ రూంలో గత ఆరు సంవత్స రాలనుండి పంచపాండవుల్లా మనం ఐదు గురం వుంటున్నాం...మన దగ్గర రహ స్యాలు లేవు.'

'అబ్బా ఆపరా నీ సోది...' అన్నాడు రంగారావు విసుగ్గా.

'పరీక్ష హాల్లో కాపీ బయట నుంచి వస్తే మనం అయిదుగురం కాపీ కొన్నా యింకెవరికీ యిచ్చేవాళ్లం కాదు ఇప్పుడు...యిప్పుడు—'

నీలకంఠం ఆయాసపడుతున్నాడు.

'హాల్లో క్రొత్త పిక్చరా. స్వీట్... వెరీ స్వీట్ ... అందుకా స్వామి స్వంత ఖర్చులతో సినిమాకి పంపించావు...' అంటూ కిటికీలోంచి చుక్కని చూస్తూ కళ్లజోడు సవరించుకున్నాడు ఆచారి.

'అరేయ్...అరేయ్...యిటు రారా... అది అసలే బెదిరిపోతున్నది.' రంగారావ్ అన్నాడు నెమ్మదిగా.

'బెదిరినప్పుడే మా డా ల...చి త్తర చూపులు చూడాలి.'

ఆచారి రాగ తాళయుక్తంగా రంగా రావు దగ్గరికి వచ్చాడు.

'పిట్ట ఎక్కడిది గురూ—'

'ఈ రోజు కరంట్ లేకపోవడంకూడ మన అదృష్టమే.'

'అరేయ్...ఏమిట్రా గోల...నెమ్మ దిగా మాట్లాడండి.'

'అప్పుడే ఏమయింది? సోముడూ భీమయ్య రానీ.'

'ఎంత గురూ...' నీలకంఠం ప్రశ్న

'నెమ్మదిగా మాట్లాడు గురూ... మా పనిమనిషిలే—రేపు తిరునాళ్లగాం...

వచ్చింది...' రంగారావు అన్నాడు నమ్మ్మిగా.

'అయితే రెండు రోజులు యిక్కడే వుంటుందా?' ఆచారి ఆశ.

'ఉండు గురూ...అసలింతవరకు దారిలోకి తీసుకురావడమే కష్టంగా వుంది.'

'మా సంగతి మరువకు గురూ.'

'రెమ్మ...పక్వాని కొచ్చిన పండు...' ఆచారి నోరు చప్పరిస్తున్నాడు.

* * *

విరక్తియ్యే వినసాగింది చుక్కమ్మ. ఆమె తన పదిహేడు సంవత్సరాల జీవితంలో మొదటిసారిగా కంటతడి పెట్టింది. తల్లిదండ్రు లెవరో తెలీని చుక్కమ్మ, నూకాలమ్మ నీడలో నవ్వుతూ, అందరినీ తన అమాయకత్వంతో ఆకర్షించి ఆనందంగా బతికింది. బాధా, దుఃఖం యెలా వుంటాయో తెలీదు. నూకాలమ్మ ఆ పల్లెటూరిలో నలుగురి యిళ్లల్లో పని చేసేది. చుక్కని కూడా తన వెంట తీసుకుని వెళ్ళేది. రంగరావు తండ్రిగారు పెద్ద మోతుబరి రైతు ఆ పల్లెలో. వాళ్ళింట్లోనే పని ఎక్కువగా వుండేది. రంగారావుకన్నా చుక్కమ్మ పది సంవత్సరాలు చిన్న. రంగారావు చుక్కకి బొమ్మల పుస్తకాలు చూపించేవాడు. చదువు నేర్పాడు. అతను హైస్కూలు చదువుని పది సంవత్సరాలు పోషించాడు. చుక్కకి మొదటినుండి రంగారావంటే అభిమానం, ప్రేమ.

రంగారావు పి. యు. సి. చదువు నిమిత్తం పట్నం వచ్చి నాలుగు సంవత్సరాలైనా డిగ్రీ క్లాసులోకి అడుగు పెట్టలేకపోయాడు. అందుకు కారణం లేకపోలేదు. పట్నవాస జీవితం ఆతనిని పూర్తిగా చెడగొట్టింది. అందుకే అతను అమాయకురాలైన చుక్కమ్మని వంచించాలని పట్నం రప్పించాడు అతను ప్రేమించడం లేదు. కామిస్తున్నాడు.

అతనిని అమితంగా ప్రేమిస్తున్న చుక్కమ్మ. ఎవరికీ చెప్పకుండా వచ్చేసింది. పెంటయ్య తనని ప్రేమిస్తున్నాడని తెలుసు. పొలం పనులు చేసుకునే పెంటయ్యని తన మనసులో నిలుపుకోలేకపోయింది. రంగారావు మాటలూ, వానకాలం చదువు ఆమెని మోసగించాయి. కింకర్తవ్యమూఢనిలా నించుంది చుక్కమ్మ.

రంగారావు గది తలుపులు తెరిచి లోపలికి వచ్చాడు. గదిలో నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. సిగరెట్ వెలిగించాడు. ఉలిక్కిపడింది చుక్కమ్మ.

'వెళదామా చినబాబూ' అందామె హీనస్వరంతో

'ఎక్కడకి ?' అతని కంఠంలో హేళన !

'పెండ్లి ఆఫీస్‌కి వెళ్దామన్నావుగా?'

'రేపు వెళదాం...చెక్రకశీలు తీసుకోలేదేం ?'

'మరి యినాళే ఎందుకు రమ్మన్నావు.'

'ఎందుకా ... ఎందుకా...' అంటూ రెండుక్షణాలు తటపటాయించి తన రెండు చేతులతో ఆమెని బంధించాలని ముందుకి వచ్చాడు.

మెరుపులా తప్పుకుని 'చినబాబూ' అని అరిచింది.'

'అరుస్తావెందుకు?' అంటూ ఆకలిగొన్న పులిలా ఆమె మొహాన్ని చుంబించబోయాడు.

రంగారావు చెంప ఛళ్ళుమంది. చుక్కమ్మ శివమెత్తినట్లు ఊగిపోతున్నది. అతనిలో పురుషత్వం విజృంభించింది. చుక్కమ్మ ముందుకి వెళ్ళలేకపోయింది, గది గుమ్మందగ్గర గోడలా దుష్ట చతుష్టయం.

* * *


దేవుని రథం కదిలింది. తన ఉనికిని మైమరిచి పోయి భక్తి భావంతో చూస్తున్నది చుక్కమ్మ. అమ్మవారిలో అందం స్వామి వారిలో కాంతి, దైవత్వం ప్రశాంతం! వెల్లువలా మనుష్యులు. తోసుకుంటున్నారు.

'ఛీ ముసలిపీనుగా...' అంటూ మోచేతితో, తనని రాచుకునిపోతున్న రామలింగయ్యగారి పొట్టలో పొడిచింది చుక్కమ్మ. ఆయన నోటిలోని బీడి క్రిందపడింది. తేలుకుట్టిన దొంగలా జనంలో కలిసిపోయారు. కాని ఆయన ఆలోచనలు చుక్కమ్మ మీదే వున్నాయి.

* * *

'ఛీ...ఛీ...పిదపకాలం పాడు బుద్ధులు. వెధవలోకం...అక్కాచెల్లెలూ, అమ్మా, వదినా...చిన్నాపెద్దా తారతమ్యంలేదు—' అంటూ అంగవస్త్రం ధరించి బావి దగ్గరికి వెళ్ళారు రామలింగయ్యగారు. వీధి అరుగుదగ్గర నించుంది చుక్కమ్మ.

'ఈ అన్నంతిను...ఎప్పుడు తిన్నావో ఏమో...' అంది రామలింగయ్యగారి భార్య పార్వతమ్మ. కాని చుక్కమ్మకి అన్నం సయించడంలేదు. అలాగే బాదంచెట్టు నీడలో అన్నం కెలుకుతున్నది. ఆమె ఆలోచనలన్నీ పల్లెమీదే వున్నాయి. గత




మెత్తని మృదువైన లేప్రాయపు
ముఖవర్చస్సును ఇస్తుంది
పాండ్స్ వానిషింగ్ క్రీమ్
ఆశ్చర్యమా ? పాండ్స్ వానిషింగ్ క్రీమ్‌లో వుండే ప్రత్యేక హ్యూమెక్టెంట్ వల్ల మీ చర్మానికి సహజంగా వుండే తేమను వుంచడమేగాక దుమ్ము వాతావరణము నుండికూడ రక్షిస్తుంది. సమంగా మ్యాట్ ఫినిష్‌కు పాండ్స్ వానిషింగ్ క్రీమ్ ఒకటి ప్రత్యేకంగా వాడవచ్చు లేక గంటలకొద్దీ మీ సింగారం చెక్కు చెదరకుండా పునాది పౌడరగా కూడా వుపయోగించవచ్చు.
4 సైజులలో లభ్యమయ్యే వానిషింగ్ క్రీమ్ ఇవొక్కటి— ఎకానమీ—లార్జి—మీడియమ్—స్మాల్
POND'S
VANISHING CREAM
V
GREASELESS FOUNDATION
పాండ్స్ వానిషింగ్ క్రీమ్ — విశిష్టమైన పౌడర్ పునాది

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ క్రింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

అడవి

రాత్రి మాకాలమ్మ అన్నం పెడుతూ 'ఏమిటే అసలు అన్నంతినడం తగ్గిస్తున్నావు...పెళ్ళి దగ్గర పడుతున్న కొద్దీ' అంటూ కొసరికొసరి వడ్డించింది. పాపం ఆమెకి తెలీదు తాను రంగారావు గురించి పగటికలలు కంటున్నానని.

పార్వతమ్మ ఏదో అడుగుతోంది. చుక్కమ్మ ఉదాసీనంగా ఆమె కళ్ళల్లోకి చూసింది.

'ఎందుకే అలా చూస్తావు...అసలు యింటిదగ్గరనుండి ఎందుకు పారిపోయి వచ్చావు?'

'నా కెవరూ లేరమ్మగారు...ఒకఫకీరు నన్ను పెండ్లి చేసుకోవాలని ప్రయత్నిస్తే పారిపోయి వచ్చాను—' దుఃఖం పెల్లుబుకిరాగా చీర కొంగులో కన్నీరు తుడుచుకుంది.

'ఆ వెధవలు అయిదుగురు కలిసి... ఆ దొంగవెధవలు...ఆ సమయానికి అద్దె వసూలుకోసం నేను వెళ్ళకపోతే అన్యాయంగా ఈ అమ్మి జీవితం నాశనమైపోయేది.' రామలింగయ్యగారు స్నానాంతరం వొళ్ళు తుడుచుకున్నారు.

'నువ్వసలు వాళ్ళ రూంలోకి ఎందుకెళ్ళావే?' పార్వతమ్మ మాటలు సాగతీస్తూ జరాలు తీస్తున్నది.

'ఏం లేదమ్మగారు...పనిమనిషి కావాలన్నారు...గదిలోపలికిరమ్మని...గది చిమ్మాలని—దొంగ వెధవలు. ఆ క్షణానికి బాబుగారు రాకపోతే—' కళ్ళు తుడుచుకుంది.

'అయితే యిప్పుడేమి చేద్దామనుకుంటున్నావ్?'

పల్లెకి తిరిగి వెళ్ళాలంటే అభిమానం అడ్డువస్తున్నది.

పట్నంలో ఎలా బ్రతకాలో ఆమెకి అగమ్య గోచరంగా వుంది.

'దిక్కులేనిది. దాన్నడుగుతే అదేం చెబుతుంది...

రేపు మన కంపెనీలో కూలి పని యిప్పిస్తాను ... మనింట్లోనే పడివుంటుంది. ఆరుగురు పిల్లలతో యింట్లో పనులు చేసుకోలేక పోతున్నానన్నావుగా... వుండనీ'...రామలింగయ్యగారు యింట్లోకి వెళ్ళారు.

'సరే వుండనీయండి' అంటూ అనుమానంగా చుక్కమ్మవంకచూస్తూ భర్తని అనుసరించింది.

తప్పుపని చేసిన ముద్దాయిలా నించుంది చుక్కమ్మ.

* * *

వణికే కాళ్ళతో ఆగింది చుక్కమ్మ. తిరునాళ్ళ సందడికి చాలా దూరం వచ్చేసింది. మునిసిపల్ దీపాల గుడ్డివెలుగులో ఆమె అనుకుంటున్నది. 'ఇది నా రెండో రాత్రి. నన్ను నమ్ముకున్న వాళ్ళని వదులుకున్నందుకు తగిన శాస్తి జరిగింది.' తనని తనే దూషించుకుంది.

'పిల్లా వస్తావా?'

వెనక్కి తిరిగింది చురుగ్గా. గళ్ళ లుంగీ, ఎర్ర బనీను. మొహం వికృతంగా వుంది. త్రాగి వున్నాడు. తూలుతున్నాడు. గాలిలో లేత చిగురుటాకులా వణికింది.

'ఏందిరా కూస్తవు దొంగవెధవ—' అంది బిగ్గరగా.

'పిట్టకూత బాగుందే—' అంటూ ఆమె చెయ్యి పట్టుకోబోయాడు. చుక్కమ్మ తిరునాళ్ళకేసి పరిగెత్తసాగింది. అతను అరుస్తున్నాడు 'ఒరేయ్ మల్లయ్యా, రెడ్డి...రండిరా... పిల్ల పారిపోతున్నది పట్టుకోవాలి' చుక్కమ్మ గబగబా నడుస్తున్నది. జాతర దగ్గరికి వచ్చేసింది. కాని ఆమెను కొంతమంది వెంటాడుతునే వున్నారు.

* * *

రామలింగయ్యగారు, పార్వతమ్మ యింట్లోకి వెళ్ళగానే ఉదాసీనంగా బాదం చెట్టునీడలో కూచుంది. యింటికి తిరిగి వెళ్ళాలంటే అభిమానం ఆమెకి అడ్డువస్తున్నది. ఏదో విధంగా పట్నంలోనే కాలక్షేపం చేయాలనుకుంది. సాయంకాలం అలసిపోయింది. ఆ రోజు రాత్రి ఆ చెట్టునీడలోనే మైమరిచి నిద్రపోయింది. తెల్లవారింది. రామలింగయ్యగారు కంపెనీకి బయలుదేరుతున్నారు. చీర బాగా మాసిందని, పార్వతమ్మగారు తన తెల్లని పాత చీరె యిచ్చింది. రామలింగయ్యగారు చుక్కమ్మకి కంపెనీలో కూలిపని యిప్పించారు. సాయంత్రం

ఇంటికి వెళ్తున్నది చుక్కమ్మ వొంటరిగా. కాని ఆమెలో గత రోజున్న భయం, ఆందోళన లేదు. ధైర్యంగా, హుషారుగా నడుస్తున్నది. తనకి రోజూ మూడు రూపాయలు వస్తాయి. తండ్రి లాంటి రామలింగయ్యగారు ఆదుకున్నారు మాణాలమ్మకి జాబు వ్రాయాలి. ఆమె ఏదో ఏదో ఆలోచిస్తున్నది.

'తెల్ల చీరె కట్టుకున్న దేవరికోసమో— మల్లెపూలు పెట్టుకున్న దేవరికోసమో—' అని సన్నగా పాట; వెకిలి నవ్వులు విన బడ్డాయి చుక్కమ్మకి. అది నడిరోడ్డు. జనసంచారం బాగానే వుంది. కాని ఎవరి దారి వారిది. ఎవరి స్వార్థం వారిది. చుక్కమ్మ చురుగ్గా నడుస్తున్నది. వాళ్ళు బృందగానం చేస్తున్నారు. క్రోధంగా వెనక్కి తిరిగింది 'నీకోసమే'.

తుపాకీ మ్రోతకి చెదిరిపోయిన కాకుల్లా ప్రక్కసందులకి కొందరు తప్పు కున్నారు. కాని ఒకే ఒకడు ఎత్తు పళ్ళు తలవాడు కళ్ళల్లో జిత్తుపడువాడుకి గొట్టపాంటు, స్లాకు, ధరించిన టి.బి. పేషెంటు లాంటివాడు పళ్ళు యికిలిస్తూ నించున్నాడు.

'ఎక్కడికి పోదాం' అంది చుక్కమ్మ ఆమె చూపుల్లో నిప్పులు కురిశాయి. 'ఎక్కడికా...ఎక్కడికా—' ఎడవలేని వాడు గునిశాడు. ఆమె చూపులకి ఎక్కడ భస్మమై పోతామో అని వెనక్కి తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

చిన్నగా నవ్వుకుంది చుక్కమ్మ.

గాలిలో స్వేచ్ఛగా ఎగిరే పావురం వంక గర్వంగా చూస్తూ నడుస్తున్నది. చుక్కమ్మ ఎంతో కష్టపడి యింటికి వెళ్ళింది కానీ, కంపెనీ పనికి రెట్టింపు పని యింటి దగ్గరవుంది. తిన్న కంచాలూ, అంట్లూ, తోమి వంటింటి వరండాలో పడుకుంది. కాని ఆమెకి నిద్ర రావడం లేదు. మగతగా పడుకుంది. బాదంచెట్టుదగ్గర అలికిడయింది కొంచెం తల పైకెత్తి చూసింది. రామలింగయ్య గారు చెయ్యి ఊపి పిలుస్తున్నారు. అనాలోచితంగా లేచి అంది, 'ఏమిటండీ బాబు గారూ?'

'ఏం లేదే కొంచెం తలనెప్పిగావుంది—' కొంగలా నెమ్మదిగా అంటూ వంటింటి దగ్గరికి వస్తున్నారు. గత జీవితపు అను భవం ఆమెకి ఏదో తెలిసి. భయం కలి గిస్తున్నది. కాని పిచ్చి ధైర్యంతో నించుంది, 'ఇది అడవి కాదు. ఊరు. పెద్ద పెద్ద మేడలు, పోలీసులు వున్నారు. ఫరవాలేదు. అనుకుంది. కాని ఆయనవేసే ప్రతీ అడుగు తనమీదే వేస్తున్నట్లు బాధపడింది. ఆయన స్టూల్‌మీద కూచు న్నాడు' అమ్మగారికి రక్తపోటు. జబ్బు మనిషి. నిద్రమాత్రలు వేసుకుంది. ఆరు గంటలకి కాని లేవదు' అన్నారాయన. ఆ ఉపోద్ఘాతం ఎందుకో చుక్కమ్మకి తెలుసు.

'చలిగా లేదు. పైగా వెన్నెల ఒకటి' ఆయన బట్టతల వెన్నెల వెలుగులో విచి త్రంగా మెరుస్తున్నది.

మౌనంగా నించుంది చుక్కమ్మ.

'కంపెనీ కూలి పని కష్టంగా వుందా?'

'లేదు బాబుగారూ.'

'అయినా నీలాంటివారు చేసేపని కాదు అది' కొంచెం ముందుకి వొంగాడు.

'తిరునాళ్ళకి వెళ్దామా?' అంటూ లేచి నుంచున్నారు. ఆయనదగ్గర సారా వాసన. భరించలేని దుర్గంధం.

'లేదు బాబుగారూ' కొంచెం వెనక్కి వెళ్ళింది.

'ఎందుకలా వెనక్కి వెళతావు...రా...' విషపు నవ్వు.

కరెంట్ షాకు తగిలినట్లు త్రుళ్ళి పడబోయింది. తిరునాళ్ళలో టపాకాయలు ప్రేలుస్తున్నారు. వాటి చప్పుళ్లవల్ల కాదు. రామలింగయ్యగారి చెయ్యి ఆమె భుజంమీద పాములా పాకుతున్నది.

'బాబుగారూ ... తండ్రిలాంటివారు... నన్ను...నన్ను...' ఆమెకి మాటలు రావడం లేదు.

'రా...ఎందుకలా వెనక్కి జరుగుతావ్? రామలింగయ్యదగ్గరకి వచ్చిన వాళ్ళు ఎవరూ చెడిపోరు ... నిన్ను పువ్వుల్లో పెట్టి పూజిస్తాను—' ఆయన ముందుకి వస్తున్నాడు.


వెనక్కి జరుగుతోంది చుక్కమ్మ.

'నన్ను తప్పించుకుని పోలేవు...రా' అంటూ రెండు చేతులతో ఆమెని బంధించబోయారు.

ఆమె వెనక్కి జరగలేకపోయింది. గోడ దగ్గర పచ్చడి బండ ఆమెచేతికి తగిలింది.

* * *

రథం ముందుకి సాగింది. జనం తోసు కుంటున్నారు. కెవ్వున కేక వేసింది చుక్కమ్మ. బలంగా క్రూరంగా, తనని బంధించాలని ప్రయత్నిస్తున్న కబంధ హస్తాలనుండి మెరుపులా తప్పించుకుంటూ ఊపిరి పీలుస్తున్నది. సుడి గుండంలో చిక్కుకున్నట్లు, ఒడ్డుమీద చేపలా గిల గిలా తన్నుకుంటున్నది. రంగారావు అతని బృందం, ముసలి రామలింగయ్య



గారు ఆయన కిరాయి అనుచరులు, వాళ్ళ గూండాలు, ఎక్కడా లేని ఎల్లమ్మ, పెంటయ్య మధ్య రబ్బరు బంతిలా నలిగిపోయిన చుక్కమ్మకి మాట రాలేదు. ఆమెకి కళ్ళు తిరిగిపోతున్నాయి స్పృహ తప్పిపోతున్నది.

అది అడవి కాదు. నాగరికతకి కేంద్రమైన నగరం. ఇక్కడ మనుష్యుల్ని బ్రతికించడానికి వైద్యశాలలు ఉన్నాయి. అన్యాయాన్ని శిక్షించడానికి న్యాయస్థానాలున్నాయి. మనిషిలో ఉండే శక్తిని వికసింపజేయడానికి విద్యాశాలలున్నాయి. సత్యాన్నీ ధర్మాన్నీ సంరక్షించడానికి (విడి ష్కరణ చేసిన) సేవా సంఘాలున్నాయి. కాని మనిషిని మనిషి అనుసరిస్తున్నాడు. ఇది అడవిని సర్వనాశనం చేసి నిర్మించిన నాగరికత నగరం!

* * *

ఆమెలో చలనం లేదు. ఆమె జుట్టు అస్తవ్యస్తంగా వుంది. వాడిపోయిన ఆ విశాల నేత్రాలనుండి కన్నీటి ధారల చారికలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఆమె యవ్వనపు శరీరపు వంపులు మెర్క్యురీ దీపపు కాంతిలో మెరుస్తూనే వున్నాయి.

అతి హీనంగా కళ్ళు విప్పింది చుక్కమ్మ.

పెంటయ్యా, నూకాలమ్మ, తెల్లని దుస్తులలో నర్సు — దేవతల్లా కనబడ్డారు. వాళ్ళని చూడగానే భయంగా కళ్ళు మూసుకుంది.

అడవి

'పిచ్చితల్లీ, ఎందుకు భయపడతావ్? నేనేనమ్మా' అంటూ ప్రేమగా జుట్టు నిమిరింది నూకాలమ్మ.

'తిరునాళ్ళ చూస్తానంటే వస్తాం టూనా? రెండు రోజులు ముందుగానే నావాళ్ళా మన్నా కనబడక నిన్న ఉదయం నుండీ ఎంత కంగారుపడ్డాము' ఆర్ద్ర స్వరంతో ఆమె అంటున్నది. వెక్కి వెక్కి ఏడుస్తున్నది చుక్కమ్మ.

'ఊరుకో చుక్కమ్మా... ఏడవకు ... ఆ దొంగ వెధవల్ని మన నిజాంగారూ వాళ్ళ స్నేహితులు బాగా చితకపొడిచారు. పోలీసులకి కూడా అప్పచెప్పారు.' పెంటయ్య ప్రేమగా చుక్కమ్మ కన్నీరు తుడుస్తున్నాడు.

ఒక వెర్రి మందహాసం చేసింది. కాని వెంటనే ఉలిక్కిపడింది. దూరంగా తెల్లని గెడ్డప్రక్కన రంగారావు అతని దుష్ట చతుష్టయం, రామలింగయ్యగారు ఆయన కిరాయి అనుచరులు నిలబడ్డారు. చుక్కమ్మ చూపులు ప్రక్కకు తిరిగాయి. పక్కగా చిన్న గున్నమామిడిలా పెంటయ్య ఆ చిన్ని చిన్ని కన్నులలో ఏదో తెలియని బాధ తపన దుగ్గ ప్రేమ, నిర్లిప్తంగా నిట్టూర్చింది.

'సమయానికి ధర్మప్రభువులా రామలింగయ్యగారు నిన్ని ఆసుపత్రిలో చేర్పించారు లేకపోతే నువ్వు నాకు దక్కేదానివి కాదు' నూకాలమ్మ రామలింగయ్యగారికి కృతజ్ఞత తెలుపుకుంటున్నది.

'ఆఁ నాదేముంది, అంతా భగవదేచ్ఛ. ఆ సమయానికి నేనెక్కడున్నాను మీరు అదృష్టవశాత్తూ వచ్చారు అక్కడకి. అంతా పైవాడిదయ.' రామలింగయ్యగారు ఏదో అంటున్నారు. కాని చుక్కమ్మ తనలోతాను గొణుక్కుంటున్నది.

'...పిచ్చి అమ్మా నీకేం తెలియదమ్మా. ఈ రామలింగయ్యగారి ఇంటిదగ్గరనుండి బయటపడ్డానికి ఎంతో కష్టపడ్డాను. జాత్రవాళ్ళ వేసుకుని మొక్కుకున్నాను. చివరికిలాగ భగవంతుని స్మరించి వెళ్ళాలని తిరునాళ్ళకి వచ్చాను. ఎక్కడ చూసిన వెలుతురు, ఆనందం, సంతోషం. కాని అది కృత్రిమం, తాత్కాలికం! అని తెలుసుకున్నాను, ఈ మానవరూప వన్యమృగాలు నన్ను కబళించాలని ప్రయత్నించాయి. నువ్వు కొంచెం ఆలస్యంగా వచ్చినట్లయితే నా శవాన్ని చూసేదానివి'

'ఏమిటమ్మా ఆలోచిస్తున్నావు. డాక్టరుగారు నిన్ను బాగా విశ్రాంతి తీసుకోమన్నా' ప్రేమ పూరితంగా అంది నూకాలమ్మ.

'నీకు చెప్పకుండా వచ్చినందుకు నన్ను క్షమించమ్మా' సజల నయనాలతో అర్థించింది చుక్కమ్మ.

'పిచ్చిపిల్లా' అంటూ ఆర్ద్ర నయనాలతో ప్రేమగా చూసింది నూకాలమ్మ.

'పట్నంలో వుండాలని అంతగా మోజుగా వుంటే యిక్కడే వుందాం. ఆ అడవిలో ఏముంది? యిక్కడ కూలి బాగా దొరుకుతుంది.' అన్నాడు పెంటయ్య.


'వొద్దు. వొద్దు. యిక్కడ వద్దు యిక్కడ వుండలేము' భయంతో వణికి పోతున్నది చుక్కమ్మ.

'ఎందుకే అలా భయపడి పోతున్నావ్? యిది అడవికాదు. యిక్కడ అన్నీ దొరుకుతాయి.'

'వద్దు...వద్దు...మన వూరికి వెళ్ళి పోదాం వెళ్ళిపోదాం.'

'ఏం ఎందుకని?'

భీతి పొందిన హరిణ నేత్రాలతో, తెల్లని గోడవంక చూసింది చుక్కమ్మ.





'పసిడిమనసులు'లో మాలతి, రామ్మోహన్, పద్మాంజలి.

చిత్రసమీక్షలు:

పసిడి మనసులు

మన చిత్రరంగానికి ఏ కొదువాలేదు. మంచి నటీనటులున్నారు. దర్శకులున్నారు. రచయితలున్నారు. టెక్నీషియన్సున్నారు ఎవరు తక్కువ? అనుభవజ్ఞులైన నిర్మాత ఎప్పుడూ కథ, రచన, దర్శకత్వం సమస్తమూ తనే చూసుకుంటాను అనడు. ఉబలాటం కొద్దీ అలా చూసుకుంటే తర్వాతి చిత్రానికి పనిపి వంత అనుభవాన్ని మాత్రమే ఆ చిత్రం సంపాయించి పెడుతుంది. అన్నీ తామే పర్యవేక్షించుకోగా విజయవంతమైన చిత్రాలు వారి వివేకానికి దర్పణాలు!

నిర్మాత సి. చిన్నపరెడ్డి ఉషశ్రీ పతాకం కింద 'పసిడి మనసులు' చిత్రాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్మించారు. యువకులైన ఈ నిర్మాత ఉత్సాహాభిరుచికి ఉదాహరణగా వుండే ఈ చిత్రంలో నేటి రోడ్ రోమియోల సమస్యని చిత్రీకరిస్తూ దానికి విలువైన పరిష్కారాన్ని ప్రబోధించారు.

చదువుకున్నా ఉద్యోగం దొరకని నిరాదానికి చంద్రమోహన్ పాత్రని అనవసరంగా 'ఆత్మహత్య' చేయిస్తూ కథానాయకుణ్ని చదివించి గొప్పవాడుగా చెయ్యడంద్వారా రెండురకాల సమస్యల్ని ఒకేచిత్రంలో విడగొట్టడం కథలోని విశేషంగా ఎంచుకోవచ్చు.

ఇతివృత్తానికి తగిన చిత్రీకరణ వుంటే కథతోపాటు పాత్రలూ పాత్రలతో పాటు నటీనటులూ బాగా రాణించి వుండేవారు.

శోభన్‌బాబు పాత్రకి ప్రత్యేకత వున్నా—అతని నటనని శారద గ్లామర్ మింగేసింది. పాత్రల దిద్దుబాటు సరిగావుండి చిత్రం నడకలో కొంత సర్దుబాటు వున్నట్టయితే నేటి యువతరానికి ఉదాహరణగా వున్న శోభన్‌పాత్ర విశిష్టంగా అలరారివుండేది. ఈ చిత్రంతో శారద గ్లామర్ తారల వరుసలో చేరుకుంటుంది. ఉన్నంతలో ప్రశంసనీయంగా నటించింది చంద్రమోహన్, అతనిపాత్ర, నటన ప్రేక్షకుల సానుభూతిని బాగా చూరగొంటుంది. గుమ్మడి, రాజ్ బాబు, పెరుమాళ్ళు, విజయలలిత, కె.వి. చలం. కె.కె. శర్మ, అర్జా జనార్దనరావు మొదలైనవారు ముఖ్య తారాగణంలో వున్నారు.

పి. సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి కెమెరా కన్నప్ప, కూర్పును అంకిరెడ్డి నిర్వహించారు. పాటలకి అశ్వత్థామ బాణీలు ప్రాణం పోశాయి.

— సికరాజు

'నడు ఇరవిల్'

ఎస్. వి. ప్రొడక్షన్స్ తమిళంలో నిర్మించిన 'నడు ఇరవిల్' యిటీవల విడుదలై తమిళ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటున్నది. అర్ధరాత్రిలో హత్యలు, అంతుదొరకని హంతకుడు, ఆస్తికోసం అయినవాళ్ల ఆరాటాలు నిండిన కథాగమనం. ఎక్కడా విసుగనిపించకుండా ముందేం జరుగుతుందో అనే ఉత్సుకతని ప్రేక్షకునిలో కలిగించే రీతిలో దర్శకనిర్మాత చిత్రాన్ని రూపొందించారు'

ఈ చిత్రంలో దర్శకనిర్మాత శ్రీ ఎస్. బాలచందర్ ఒక ప్రముఖపాత్రని పోషించి దానిని రక్తికట్టించడం చెప్పుకోదగిన విషయం. కోటీశ్వరుడుగా సుందరరాజన్ హుందాగా నటించి చిత్రానికి నిండుదనాన్ని తెచ్చారు. రాగిణిగా షావుకారు జానకి ప్రతిభావంతమైన నటనని ప్రదర్శించారు. 'చో' హాస్యం చక్కగా ఉంది. చిత్రంలోని రెండుపాటలు బాగా ప్రజాదరణ పొందేలా ఉన్నాయి. సంగీతంకూడా శ్రీ బాలచందర్ సమకూర్చారీ చిత్రానికి

(ఐ. వి.)



'నడు ఇరవిల్'లో జానకి

'ముద్దంటే మోజే అయినా దానికి హద్దూపద్దూ లేదా?'

—భారతి



'...ముద్దు పెట్టుకుంటే డిసప్పాయింట్ మెంట్...'

'ముద్దు' అంటే వేదా? మీకా వుద్దేశ్యం లేదా?' అని నటి భారతిని అడిగాము. ముద్దంటే మోజే అయినా దానికి హద్దూ పద్దూ లేదా? అని నవ్వుతూ జవాబిచ్చింది భారతి. 'ముద్దు' విన్నిరకాలో మీకు తెలుసా? అంటూ యిలా చెప్పసాగింది. తండ్రి కూతుర్ని ముద్దుపెట్టుకుంటాడు. తల్లి కుమారుణ్ని ముద్దిడుతుంది. అక్కచెల్లెళ్ళు, స్నేహితురాండ్రు ఒకర్నొకరు ముద్దు పెట్టుకుంటారు, మరి 'ముద్దు' తెరపై 'వద్దు' అని అనడంలో మీవుద్దేశ్యం?

జ: తెరపై అంటే 'ప్రేయసీ ప్రియుడు' 'భార్యా భర్త' అనేగా. చూడండి, మేము ప్రేమ సన్నివేశాల్లో ఒకర్నొకరు కౌగలించుకుంటాం. చిలిపి చేష్టలు చేస్తాం. మేము అలా చేస్తున్నప్పుడు ప్రేక్షకుల్లో వీళ్ళు యింకా యేంచేస్తారో చూద్దాం అనే 'యాంక్సైటీ' పెరుగుతుంది. మేము 'ముద్దు పెట్టుకుంటే, 'డిసపాయింట్‌మెంట్' మాత్రమే ప్రేక్షకులకు మిగుల్తుంది. అదీగాక, ముద్దు' చాలా పవిత్రమైనది. మరి దాన్ని బహిరంగంచేస్తే ఎలా చెప్పండి?

ప్ర: తెరపై 'ముద్దు' తప్పనిసరయితే, మీరు అప్పుడేం చేస్తారు?

జ: నీకు దెబ్బ...నీ బాబుకు దెబ్బ అని కచ్చితంగా చెప్పేస్తాను.

ప్ర: 'వివాహం'పై మీ అభిప్రాయం?

జ: 'వివాహం' అనేది భగవంతుడు యేర్పరచే ఒక పుణ్య అనుబంధం, పుట్టినప్పుడే ఒక భర్తను ఎక్కడో పుట్టించి వుంటాడు ఆ సర్వేశ్వరుడు.

ప్ర: మీరు తల్లిదండ్రులు చూసి పెట్టే భర్తను పెండ్లాడుతారా? లేక మీరే మీ భర్తను సెలెక్టు చేసుకుంటారా?

జ: నేను యింతవరకు మా తల్లిదండ్రుల చెప్పు చేతల్లోనే పెరిగి యింత దాన్నయ్యాను. ఇప్పటికీ, యెప్పటికీ వాళ్ళమాటే నామాట; వాళ్ళ ఆజ్ఞను శిరసావహించడమే నావిధి.

ప్ర: మీరు ఎప్పుడు పుట్టారు? ఇప్పుడు మీకున్న పేరు మీ తల్లిదండ్రులు పెట్టినదా? సినిమావాళ్ళు పెట్టినదా?

జ: మనకు స్వాతంత్ర్యంవచ్చిన పుణ్య దినాన నేను పుట్టాను. 'భారతి' అని

ఇంటర్వ్యూ: శ్రీనివాస్
ఫొటోలు: ప్రభాకర్

మా తల్లిదండ్రులు పెట్టారు.

ప్ర : మీకు యిటీవల ఎక్కువ సంతోషాన్ని కల్గించిన సంఘటన యేమయినా వుందా?

జ : వుంది. నేను, శ్రీ సౌందర రాజన్‌తో కలిసి 'స్నేహితి' తమిళ చిత్రంలో ప్రత్యేకంగా పాడడం, ఆపాట మొదట 'టేక్'లోనే ఒ. కే. కావడం; విన్నవాళ్లందరూ అద్భుతంగా వుందని మెచ్చుకున్నప్పుడు నా హృదయం పరవశించింది.

ప్ర : మరి తెలుగు చిత్రంలో కూడా పాడవచ్చుగా?

జ : ఒకరిద్దరు తెలుగులో పాడమని అడుగుతున్నారు. తీరిక దొరక్కపోవడం వల్ల 'చూద్దాములే' అని చెప్తున్నాను, త్వరలోనే పాడవచ్చు అనుకుంటా.

ప్ర : 'అవుట్‌డోర్, యిన్‌డోర్' షూటింగుల్లో మీకు తృప్తినిచ్చేదేది?

జ : ఇన్‌డోర్‌లో వున్న సుఖం అవుట్‌డోర్‌కి రాదు. మండుటెండలో మాడాలి. ఆడియన్స్ గుంపులు గుంపులుగా వచ్చి చూస్తున్నప్పుడు, వాళ్ల బారినుండి తప్పుకోవాలి.

ప్ర : అయితే మన నిర్మాతలు 'అవుట్‌డోర్'కు ఎందుకు వెళుతున్నారు?

జ : హాయిగా, జాలీగా ప్రేయసి ప్రియులు 'హనీమూన్'కు వెళ్లే శృంగార సన్నివేశాలను చిత్రీకరించవలసినప్పుడు. సహజ సౌందర్యంతో విలసిల్లే ప్రదేశాలకు అవుట్‌డోర్‌కు వెళ్లడం వల్ల, పిక్చరులో మంచి ఎఫెక్టువస్తుందనే వుద్దేశ్యంతో వెళుతున్నారు.

ప్ర : మీరెప్పుడయినా విదేశాలకు వెళ్లారా? లేక వెళ్లనున్నారా?

జ : ఇంతవరకు వెళ్లలేదు. త్వరలోనే ప్రపంచమంతా తిరిగి రావాలనుకుంటున్నా. మరి కాలం కలిసిరావాలిగా...

ప్ర : మీ మనస్సుకు నూరుశాతం తృప్తినిచ్చిన పాత్రలేమయినా ధరించి వున్నారా?

జ : 'జైజవాన్', 'తంగ తంబి', 'సంధ్యారాగ' చిత్రాల్లో నేను మంచి పాత్రలను ధరించాను.

ప్ర : మద్రాసు, బొంబాయి స్టూడియోల్లో మీకు నచ్చినదేది?

జ : మద్రాసు స్టూడియోల్లో వున్న సౌకర్యాలు, బొంబాయిలో లేవు; మద్రాసులో టేకింగులో స్పీడు కనిపిస్తుంది. బొంబాయిలో నెమ్మదిగా, నిదానంగా షాట్స్ తీస్తారు

ప్ర : మన చిత్రాలకు బంగారు పతకం వస్తుందనే ఆశ మీకుందా?

జ : తప్పకుండా వస్తుంది. మనవాళ్లందరూ కలిసికట్టుగా, 'శ్రద్ధగా, కళాత్మకంగా' తీసినప్పుడు తప్పకుండా వచ్చితీరుతుంది

ప్ర : మీకు షాపింగుకు వెళ్లే అలవాటుందా?

జ : వుంది. వెళ్లినప్పుడల్లా అందమయిన బొమ్మలను కొనడం నాకు అలవాటు.

ప్ర : మీరు యింట్లోవుంటే ఎలా డ్రస్ చేసుకుంటారు?

జ : నేను చాలా సింపుల్‌గా వుంటాను. చీర, జాకెట్టులోనే నేను కనిపిస్తాను. నాకు నగలుమీద మోజుతక్కువ. ఒకేఒక చెయిన్ మాత్రం మెడలో వుంటుంది. ఎప్పుడూ కూనిరాగాలు తీస్తాను.

ప్ర : మీకు అభిమానులు వుత్తరాలు వ్రాస్తే, వాళ్లకు సమాధానం యిస్తారా! లేక బుట్టదాఖలు చేస్తారా?

జ : సాధ్యమయినంతవరకు జవాబులు వ్రాస్తుంటాను. చాలామందికి ఫోటోలు కూడా పంపిస్తుంటాను.

ప్ర : మీ వృత్తిపై మీకు నమ్మకం వుందా?

జ : నావృత్తిపైనే మాత్రమే కాదు నన్ను ఆదరించి అభిమానిస్తున్న ప్రేక్షకులపైన కూడా నాకు కొండంత నమ్మకం వుంది.




'అందమైన బొమ్మలని కొనడం నాకు అలవాటు'

బంగారు తల్లిగా జమున

బాబు పిక్చర్స్ భారీ ఎత్తున నిర్మిస్తున్న 'బంగారుతల్లి' చిత్రంలో జమున 'మమత నిండిన మాతృమూర్తిగా, ఘనత వహించిన త్యాగమూర్తిగా' చూపెట్టిన హావభావాలు కసాయివాడి గుండెల్నికూడా కరిగించి వేస్తాయా అనిపిస్తుంది. ఇంత వరకు జమున ధరించిన పాత్రలన్నీ ఒక ఎత్తు 'బంగారుతల్లి' పాత్ర ఒక ఎత్తు అనడం సముచితం. నవరసాలు నిండిన యీ తల్లిపాత్రకు జమున రూప కల్పన చేసింది. కథానాయకుడిగా జగ్గయ్య నటించారు. 'బంగారుతల్లి' కుమారులుగా శోభన్‌బాబు, కృష్ణంరాజు నటించారు. యువద్వారత కీర్తి నార్జించిన తాపీచాణక్య 'బంగారుతల్లి'ని డైరెక్టు చేశారు. శ్రీ చేగొండి హరిబాబు, నాచు శేషగిరిరావుగర్లు నిర్మిస్తున్న యీ చిత్రానికి పినిసెట్టి సంభాషణలను, రాజేశ్వరరావు సంగీతాన్ని, కమల్‌ఘోష్ ఛాయాగ్రహణాన్ని, మార్తాండ్ కూర్పును, వాలి శిల్పాన్ని, వెంపటి చినసత్యం నృత్యాన్ని, ఊరంకి శర్మ సహకార దర్శకత్వాన్ని; జి. వి. కృష్ణారావు నిర్వహణ బాధ్యతల్ని చేపట్టారు. లక్ష్మీ ఫిలింస్ విడుదల చేసే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలను జగ్గయ్య, జమున శోభన్‌బాబు, కృష్ణంరాజు, నాగభూషణం, వెన్నిరాడై నిర్మల, రమాప్రభ అల్లు రామలింగయ్య, నిర్మల, సురభి బాలసరస్వతిగార్లు పోషించారు.

పంట భూముల్లో ఔట్‌డోర్

గత నెలంతా 'బంగారుతల్లి' యూనిట్ పశ్చిమ గోదావరిజిల్లాలో పర్యటించింది. ఎందుకో తెలుసా? కొన్ని ముఖ్యసన్నివేశాలను చిత్రీకరించడానికే. బుట్టాయిగూడెం, ప్రకాశరావుపాలెం, నర్సాపురం, ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం, ఉప్పలూరు, దొడ్డిపట్ల గ్రామాల్లోని పచ్చని పంటపైర్లలో, సహజ రామణీయకత వుట్టిపడే గ్రామీణ వాతావరణంలో 'బంగారుతల్లి' షూటింగు ముప్పై రోజులు విజయవంతంగా జరిగింది. ఆయా గ్రామపెద్దలు, గ్రామప్రజలు యిచ్చిన సహకార సహాయాల ఫలితంగా అనుకున్న వర్కు సకాలంలో జరిగింది అని శ్రీ హరిబాబు వెల్లడించారు. ఈ అవుట్‌డోర్ షెడ్యూలులో కథానాయిక జమునను చీరె పేరలతో, ఆభరణ అలంకారాలతో అత్తవారింటికి పంపడం, పండిన పైరును కోయడం, మంటల భీభత్సం మున్నగు సన్నివేశాలను చిత్రీకరించారు. 'తల్లి' యొక్క లాలన, పాలన, ప్రేమ, దయలకు యెంతటి మహోత్తర శక్తివుందన్న విషయం 'బంగారుతల్లి' నిరూపిస్తుంది.



'పచ్చని సంసారం'లో కృష్ణ, వాణిశ్రీ

హరనాథ్‌కి జోడీగా విజయనిర్మల

నిర్మల ఆర్ట్సు పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రాన్ని నందనరావు డైరెక్టు చేస్తున్నారు హరనాథ్ నాయకుడిగా, విజయనిర్మల నాయికగా నటిస్తున్న యీ చిత్రానికి నిర్మాత శ్రీ టి. ఆర్. చౌదరిగారే కథ, మాటలు, పాటలను వ్రాయడం ఒక విశేషం. మల్లేశ్వరరావు సంగీత సారథ్యంలో యిప్పటికి నాలుగు పాటలు

సినిమా

రికార్డు కాబడ్డాయి. మ్యాటోన్ స్టుడియోలో షూటింగు జరుపుకుంటున్న యీ చిత్రానికి వి. వి. ఆర్. చౌదరి ఛాయనూ, సి. హెచ్. ఇ. ప్రసాద్ శిల్పాన్ని చేపట్టారు. చిత్రంలోని ప్రధాన పాత్రలను ఎస్వీరంగారావు, అంజలిదేవి, రేలంగి, రాజబాల, రమణమూర్తి, అనితలు పోషిస్తున్నారు.

సమాజాన్ని తీర్చిదిద్దే అంశాలు..

ఫిలిం క్రాఫ్ట్సు నిర్మిస్తున్న 'దేశమంటే మనుషులోయ్' చిత్రం ప్రసాద్ స్టుడియోలో శరవేగంతో తయారవుతూంది. మహారథి భావగర్భితంగా సంభాషణలు రాసిన ఈ చిత్రం నేటి 'సమాజాన్ని, తీర్చిదిద్దే అంశాలనుగొన్న సందేశాత్మక చిత్రం'గా వుండగల దనిపిస్తుంది. ఈ మధ్య జరిగిన ఒక షెడ్యూలులో దాశరథి వ్రాసిన ప్రార్థనగీతాన్ని శ్రీ నాగయ్య, బేబి శ్రీదేవిలపై చిత్రీ


దృఢంగా
మరియు
ఆకర్షణీయముగా
వుండుటకు
దావణగెరె
వాయిల్‌లులు

ఎస్. రావ్ చిత్రీకరించారు ఈ ప్రార్థనా గీతాన్ని పి. బి. శ్రీనివాస్, ఎస్. జానకి పాడారు. శ్రీ కె. ఎం. కె. నాయుడు, జి. కె. నాయుడు నిర్మిస్తున్న యీ 'సమాజ శ్రేయస్సును కాంక్షించే' సాంఘిక చిత్రంలోని ప్రధాన పాత్రలను శోభన్‌బాబు, ఎస్వీ రంగారావు, అంజలీదేవి, చంద్రకళ, నాగయ్య, హేమలత. రాజబాబు, విజయలలిత, జ్యోతిలక్ష్మి, బేబీ శ్రీదేవి పోషిస్తున్నారు. పి. ఎస్. రంగస్వామి వ్రాసిన కథకు, మహారథి మాటలను సమకూర్చారు. శ్రీ సి. ఎస్. రావ్ దర్శకత్వంలో సర్వాంగ సుందరంగా తయారయ్యే ఈ చిత్రానికి జి. కె. రామునాయుడు, రాజేశ్వరరావు సంగీతాన్ని, సూరన్న శిల్పాన్ని, టి. పి. మహారధి నిర్మాణ నిర్వహణను నిర్వర్తిస్తున్నారు.

* * *

విజయలక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న 'ఆడజన్మ' 12,500 అడుగులు తయారైంది. ఇటీవలే మూడుపాటలు రికార్డు కాబడ్డాయి ఈ చిత్రానికి వేణుసంగీత



"పగ సాధిస్తా"లో
అనిత, సత్యనారాయణ

సినిమా

దర్శకుడంటే, అయ్యన్ శాస్త్రి చిత్రనిర్దేశకుడు ఈ నెల 26 నుండి 31 వరకు శ్రీశైలంలో షూటింగు జరుగుతుందని నిర్మాత శ్రీ జి. వి. ఎస్. రాజు వెల్లడించారు ఈ అవుట్‌డోర్ షెడ్యూలులో జమున, హరనాథ్, పాల్గొంటారు. ఒక డ్యూయెట్, ఒక బ్యాక్ గ్రౌండ్ సాంగ్ శ్రీశైలంలో చిత్రీకరించబడతాయని తెలుస్తోంది. షూటింగు జూన్ నెలాఖరికి పూర్తి కాగలదని, జులైలో చిత్రం విడుదల కాగలదని నిర్మాత శ్రీ రాజు చెప్పారు. 'ఆడజన్మ'కు భమిడిపాటి మాటలను, కన్నప్ప ఛాయను దుర్గా నాగేశ్వరరావు సహకార దర్శకత్వాన్ని, నిర్వహిస్తున్నారు 'ఆడజన్మ' రిలీజు కాగానే శ్రీ జి. వి. ఎస్. రాజు మరొక సాంఘిక చిత్రాన్ని నిర్మించనున్నట్టు వెల్లడించారు.

శోభన్‌బాబు, హారతిల డ్యూయెట్

మధు పిక్చర్స్‌వారి 'ప్రొడక్షన్ నెం. 6' షూటింగు హాహీసీలో చకచక సాగిపోతున్నది. ఏప్రిల్ 19 నుండి ఏకధాటిగా జరుగుతున్న షెడ్యూల్సుద్వారా సగభాగం చిత్రం అయినట్టు తెలుస్తోంది. చిత్రంలో వినిపించే నాలుగు పాటలు రికార్డు చెయ్యబడ్డాయి. అందులో రెండు పిక్చరైజు కాబడ్డాయి. శోభన్‌బాబు హారతిల డ్యూయెట్, హీరోను టీజ్‌చేసే హీరోయిన్‌పాట పిక్చరైజు చెయ్యబడ్డాయి మే మూడవవారంలో క్లబ్బు సెట్టులో మరొక క్లబ్బుపాట జయకుమారిపై షూట్ చెయ్యబడుతుంది. జూన్ 20 కి పిక్చరు పూర్తి కాగలదని తెలుస్తోంది సకాయంగా పిక్చర్సు విడుదల చెయ్యనున్న యీ చిత్రానికి ముళ్లపూడి వెంకటరమణ మాటలను, కోదండపాణి సంగీతాన్ని, కృష్ణారావు శిల్పాన్ని శ్రీ హరిరావు కూర్పును, నిర్వహిస్తున్నారు. శ్రీ మల్లికార్జునరావు నిర్మిస్తున్న యీ చిత్రానికి శ్రీ బాపూ దర్శకుడు. ఈ చిత్రంలోని ప్రధాన పాత్ర



"జగత్ జెట్టీలు"లో
రాజబాబు, విజయలలిత

లను 'షావుకారు' జానకి, నాగభూషణం, శోభన్‌బాబు, ఆరతి, చంద్రమోహన్, సాక్షి రంగారావు, కాకరాల, రామచంద్రరావు, జయకుమారి పోషిస్తున్నారు. రవికాంత్ నగాయిచ్‌వద్ద సహాయకుడిగా వుండిన వుండిన శ్రీ వి. ఎస్. ఆర్. కృష్ణారావు ఈ చిత్రానికి ఛాయాగ్రహణ దర్శకత్వాన్ని వహిస్తున్నారు. నిర్మాత శ్రీ మల్లికార్జునరావు

* * *

'గూఢచారి 116' చిత్రానికి దర్శకత్వం వహించిన మల్లికార్జునరావు మరొక గూఢచారిని తయారుచేస్తూ డైరెక్టు చేస్తున్నారు. శ్రీ ఆరుద్ర రచన్ను, మహదేవన్ సంగీతాన్ని, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయను, వెంకట్రావు కూర్పును నిర్వహిస్తున్న ఈ సైంటిఫిక్ 'క్రైమ్ థ్రిల్లర్‌ను పూర్ణాపిక్చర్సు విడుదల చేస్తారు.' ఈ చిత్రంలో కనిపించే ప్రధాన పాత్రలను కృష్ణ, భారతి

సీతారాజశ్రీ, విజయలలిత, జ్యోతిలక్ష్మి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, జగ్గారావులు పోషిస్తున్నారు. ఇప్పటికి సగం చిత్రం పూర్తయినట్లు, ఆగస్టులో విడుదల చెయ్యాలను కుంటున్నట్లు దర్శకనిర్మాత మల్లికార్జునరావు వెల్లడించారు. ఈ చిత్రానికి వి. బాబు సహనిర్మాత.

* * *

రామవిజేతావారి 'తల్లిదండ్రులు' చిత్రానికిగాను యిటీవల కర్పగం స్టూడియోలో పదహారువేల రూపాయలు ఖరీదు చేసే హోటల్ సెట్టును నిర్మించారు. ఈ సెట్టులో నటి, నర్తకి విజయలలిత డ్యాన్సు పిక్చరైజు చెయ్యబడింది. ప్రభాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం సగానికి పైగా పూర్తయింది. చిత్రం జోలి పిక్చర్స్ ద్వారా జూన్‌లో విడుదల కాగలదని తెలుస్తోంది. శ్రీ బాబూరావు దర్శకత్వంలో సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న 'తల్లితండ్రులు' చిత్రానికి పినిసెట్టి మాటలను, ఘంటసాల వంగీ రాన్ని, బుల్ బుల్ ఛాయా గ్రహణాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్య భూమికలను జగ్గయ్య, హరనాథ్, శోభన్‌బాబు, రేలంగి, రాజబాబు, సావిత్రి, వాణిశ్రీ, విజయలలిత, సంధ్యారాణి, అల్లురామలింగయ్య, కొత్త తార విజయలు ధరిస్తున్నారు. ఈ నెల 22 నుండి 31 వరకు కాకినాడలో అవుట్ డోర్ షూటింగు జరుగుతుందని, అక్కడ మూడు పాటలు చిత్రీకరించబడగలవని నిర్మాత ప్రభాకర్ వెల్లడించారు. అవుట్ డోర్ షెడ్యూలులో జగ్గయ్య, హరనాథ్, విజయలలిత, శోభన్‌బాబు, విజయలు పాల్గొనగలరని కూడా చెప్పారు.



"కాడి కంగడు"లో రంగారావు

'బయటి చిత్రాల్లో కలిసి నటించం...'

ఈ మధ్య హీరో కృష్ణను వాహినీలో కలిసాను. 'ఏమిటండీ, చాలా బలహీనంగా వున్నారే? యీ మధ్య మీ పిక్చర్లు దెబ్బతిన్నాయన్న దిగులా?' అని ప్రశ్నించాను. 'అదేం కాదండీ. ఒకేసారి ఆరు పిక్చర్లు నేను, విజయనిర్మల నటించినవి విడుదలయ్యాయి. ప్రేక్షకులకు కాస్త బోర్ అనిపించినట్లుంది. అయినా జయాపజయాలు వస్తూపోతూవుంటాయి. ముందుముందు మంచి చిత్రాల్లో నటించాలనుకుంటున్నాను. అదీగాక నేనుగా యింతవరకు ఫలానా హీరోయిన్‌తో నటించను' అని చెప్పలేదు. మా స్వంత పిక్చరు తప్ప బయటి చిత్రాల్లో మేమిద్దరం కలిసి నటించకూడదని నిర్ణయించుకున్నాము. మనం కష్టపడి పనిచేస్తాం. మన శ్రమ వృధాపోదు అనే నమ్మకం నాకుంది' అన్నారు. హీరో కృష్ణ గత యేడాది నిద్రపోకుండా యెన్నో చిత్రాలకు కాల్‌షీట్లు సర్ది, సకాలంలో చిత్రాలు విడుదల కావడానికి తోడ్పడ్డారు.

* * *

జానపద చిత్రనాయకుడిగా ప్రసిద్ధికెక్కిన శ్రీ కాంతారావును 'మా మంచి అక్కయ్య' సాంఘికచిత్రంలో చూచిన తర్వాత, కాంతారావుకు ఏ పాత్రనిచ్చినా చక్కగా పోషించగలడనే నమ్మకం కలిగింది. నటుడ్ని వివిధపాత్రల్లో రాణింపచేసే శక్తి దర్శకునికుంది. దర్శకుడు



"కత్తికి కంకణం"లో అనిత

వి. రామచంద్రరావు జానపద హీరోగా ముద్ర వేసుకున్న కాంతారావుకు అతి క్లిష్టమయిన పాత్రనిచ్చి, ఆ పాత్రలో సెంట్‌పర్సెంట్ రిజల్టును కాంతారావు దగ్గర రాబట్టి సందుకు అభినందించి వచ్చు.

* * *

విలన్ పాత్రలకు రాజనాల పెట్టింది పేరు. శ్రీ రామారావు, కాంతారావులు హీరోలుగా నటించిన చిత్రా లన్నింటిలో రాజనాల ప్రతి నాయకుడిగా నటించిన విషయం అందరికీ తెలుసు. రాజనాల విలన్ పాత్రలనేగాక, గుణచిత్ర భూమికలనుకూడా సమర్థనీయంగా పోషించి వున్నారు ముఖ్యంగా 'హరిశ్చంద్ర' లో వీరబాహు పాత్ర రాజనాలగారి అత్యుత్తమ అంటే అతిశయోక్తి లేదు, డైలాగు చెప్పడంలో రాజనాల అందెవేసిన చేయి. రాజనాల 'తేనెమనసులు' హీరో రామ్మోహన్‌తో కలసి ఒక డ్రామా ట్రూపును అరేంజిచేసుకుని, నాటక ప్రదర్శన ఇవ్వడానికి నిర్ణయించారు.

* * *

హీరో నాగేశ్వరరావు కొడైకెనాల్‌లో



"బంగారుతల్లి"లో జగ్గయ్య, జమున, బాలసరస్వతి, నిర్మల, మొదలగువారు

…సేపటి విడిది చేస్తున్నారు. మే 1 న అక్కడికి వెళ్లారు 1 నుండి 10 వరకు మాధవీ కంబైన్స్‌కు అక్కడే పర్యటన చేసారు ఈ నెలాఖరువరకు కొడైకెనాల్‌లోవుండి, జూన్ 1 కి మద్రాసుకు వచ్చి, పిఎన్ షెడ్యూలులో పాల్గొని, అక్కడ్నుండి హైద్రాబాదుపెళ్ళి ఉత్తమ చిత్ర షూటింగుకు హాజరై, వెను వెంటనే రాజ్యం పిక్చర్స్‌వారి చిత్రంలో పాల్గొంటారని తెలుస్తూంది.

గుమ్మడి విదేశయాత్ర

గుమ్మడి వెంకటేశ్వరరావు ఏప్రిల్ 18 న బయలుదేరి జపాన్ పర్యటించ…

సినిమా

నున్నారు. సింగపూర్, బ్యాంకాక్, టోక్యో, ఒసాకా, కౌలాలంపూర్ మొదలైన ప్రదేశాలు వారి పర్యటనా కార్యక్రమంలో వున్నాయి. కౌలాలంపూర్, సింగపూర్ లలో వున్న ఆంధ్రా అసోసియేషన్లు తమకు సన్మాన సన్నాహాలు చేస్తున్నట్లు గుమ్మడి తెలియపరిచారు వీరితోపాటు సురేష్ నిర్మాత శ్రీ రామానాయుడు, శ్రీ డూండీ, పద్మనాభం, రాజబాబు, షావుకారు జానకి ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

—శ్రీనివాస్

సినిమా డైరీ

● పద్మావతీ ఫిలింస్ వారి షూటింగ్ వాహినీ మూడవ ఫ్లోర్‌లో మే 13 న జరిగింది కృష్ణ, భారతి, గీతాంజలి, జగ్గారావు లకు సంబంధించిన సన్నివేశాలను దర్శకుడు మల్లిఖార్జునరావు చిత్రీకరించారు

● మధు పిక్చర్స్ వారి షూటింగు బాపూ దర్శకత్వంలో మే 1 నుండి 13 వరకు వాహిని 7 వ ఫ్లోర్‌లో జరిగింది షావుకారు జానకి, నాగభూషణం, శోభన్‌బాబు, చంద్రమోహన్, సాక్షి రంగారావు, పాల్గొన్నారు।

● ఎస్ బి ఆర్ పిక్చర్స్ షూటింగు మే 12 నుండి 17 వరకు గోల్డెన్‌లో జరిగింది శ్రీ కె ఎస్ ప్రకాశరావు రాజబాబు, ప్రసన్నరాణి, ఛాయాదేవిలకి సంబంధించిన దృశ్యాలను చిత్రీకరించారు

● శ్రీ ఏ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్మితమయ్యే జేమ్స్‌బాండ్ చిత్రానికి 'రౌడీరాణి' అని పేరు పెట్టారు విజయలలిత టైటిల్ పాత్రను పోషిస్తుంది

● రామవిజేతావారి 'తల్లితండ్రులు' షూటింగు మే 10 నుండి 14 వరకు కర్పగంలో జరిగింది విజయలలిత చేసిన డ్యాన్సు దృశ్యాన్ని బాబూరావు చిత్రీకరించారు

● శ్రీ ఎస్ భావనారాయణ మహాలక్ష్మీ మూవీస్ యొక్క మొదటి షూటింగు షెడ్యూలును వైనస్టూడియో ప్రీమియర్‌లో పూర్తి చేసారు ఈ చిత్రానికి వేదాంతం రాఘవయ్య దర్శకుడు

అవీ-ఇవీ

వివాహం

శ్రీ శిరుకూరి పూర్ణచంద్రరావు [ప్రతిభా పిక్చర్స్] గారి కుమారుడు చి: హరినాథబాబుకీ, గొట్టిపాటి సత్యనారాయణగారి కుమార్తె చి: సౌ॥ ద్రౌపతికి మే 8 వ తేదీన పేరేపల్లిలో వైభవంగా వివాహం జరిగింది. శ్రీయుతులు పి. పుల్లయ్య, ఎన్. త్రివిక్రమరావు, ఎ. పుండరీకాక్షయ్య, డి. వి. ఎస్.రాజు, ఎం. ఎస్. రెడ్డి, డి. ఎస్. రాజు, ఎస్. రాధాకృష్ణ, ఎస్. నాగేశ్వరరావు, బి. విశ్వనాథరెడ్డి ప్రభృతులు పెక్కుమంది వివాహానికి హాజరై వధూవరులని ఆశీర్వదించారు.

* * *

ప్రముఖ సినిమా నిర్మాత శ్రీ ఎ. వి. మెయ్యప్ప చెట్టియార్ గారి కుమారుడు చి॥ బాలసుబ్రహ్మణ్యన్‌కు శ్రీ కె. వి. సుబ్బారావుగారి కుమార్తె చి. సౌ. లలితకు మద్రాసు ఎ. వి. ఎమ్. స్టూడియోలో మే 11 వ తేదీ ఉదయం వైభవంగా వివాహం జరిగింది. సినిమా పరిశ్రమకి చెందిన అనేకమంది ప్రముఖులు, పురప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

(కా. శి.)

* * *

ఆంధ్రపత్రిక ఖాజీపేట ఏజంటు శ్రీ దోరణ్ల సుబ్బారాయక్ శ్రేష్ఠిగారి ద్వితీయ పుత్రి. చి సౌ. లలితమ్మకి ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ నగళ్ల తిరుపెలయ్య గారి జ్యేష్ఠపుత్రుడు చి ఈశ్వరయ్య శ్రేష్ఠికి ఖాజీపేటలోని కన్యాదాత స్వగృహంలో వైభవంగా వివాహం జరిగింది వివాహమహోత్సవానికి పలువురు పెద్దలు విచ్చేసి వధూవరులని ఆశీర్వదించారు.

* * *

హిందూస్తాన్ థాంప్సన్ మేనేజింగ్ డయిరెక్టర్ శ్రీ శ్రీ జి వి బాధన్ త్వరలో న్యూయార్క్ తిరిగి వెళ్లిపోతున్నారు వారి విధులు అందుకుని శ్రీ జాన్ సేవర్ చేస్తున్నారు శ్రీ బాధన్ కొత్త ఉద్యోగం అమెరికాలోని జె. వాల్టర్ థాంప్సన్ తోనే ఉంటుంది.

[బి. వి.]

పూనాలో ఆంధ్ర పాఠశాల

పూనా ఆంధ్రా ఎసోసియేషన్ వారు ఒక ఆంధ్రా స్కూల్ నెలకొల్పటానికి సర్వతోముఖంగా కృషి చేస్తున్నట్లు తెలుస్తుంది దానికోసం 9 మంది సభ్యులతో ఒక 'ఎడ్యుకేషన్ కమిటీ' ని నిర్మించారుట.

— [బి. వి.]

శ్రీరామనవమి వేడుకలు

"పూనా ఆంధ్ర సంఘం వారు శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిపారు సాయంత్రం పూజతో కార్యక్రమం ప్రారంభమయింది.

[బి. వి.]

* * *

రాంచీ ఆంధ్రసమితి ఉగాది శ్రీరామనవమి పండుగల సందర్భంగా యిటీవల సాంస్కృతిక కార్యక్రమాలు యేర్పాటు చేసింది హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ ఉద్యోగులు కన్యాశుల్కంలో దృశ్యాలను

—



'ది ప్రయిమ్ ఆఫ్ మిస్ జీన్ బ్రోడీ' అనే చిత్రంలో వేసి 'ఆస్కార్' బహుమతిని పొందిన బ్రిటిషు నటి మాగీస్మిత్.

సమితిలోని బాలబాలికలచే నృత్యగాన ప్రదర్శనలునూ యేర్పాటు చేయబడినవి. [ఒ. వి.]

* * *

ఇటీవల పాలకొల్లు శృంగేరి కళాక్షేత్రంలో 14 వ వార్షికోత్సవ నాటక నాటిక, ఏకపాత్రాభినయ పోటీల సందర్భంలో 'నటభూషణ' యం. ఆర్. తిలక్ గారికి, పాలకొల్లు మిత్ర బృందం సభ్యులు నూతన వస్త్రాలు సమర్పించి "రజిత షీల్డును" బహూకరించి, ఘనంగా సత్కరించారు. ప్రధాన వక్తగా శ్రీ కోట సత్యరంగయ్య శాస్త్రిగారు విచ్చేశారు. నాటక పోటీలలో విజేతలకు శ్రీ రామ శర్మ బహుమతులని పంచి పెట్టారు.

[ఒ. వి.]

* * *

నాగపూర్ "ఆంధ్రా అసోషియేషన్" వారి ఆధ్వర్యమున ఈ సంవత్సరమున 'శ్రీ భుజంగం స్మారక సమితి' యేర్పరచడమైనది. (ఒ. వి.)

* * *

13 వ వార్షికోత్సవ సందర్భంగా తెలుగు నాటక సమితి, ఏ. జి. ఆఫీసు, హైదరాబాదు, నిర్వహించిన చతుర్థ అంతర్విభాగ నాటికల పోటీలు రవీంద్ర భారతిలో ఏప్రిల్ 13,14 వ తేదీలలో జరిగాయి.

(ఒ. వి.)

* * *

హైద్రాబాదు ఆలిండియారేడియో ఆవరణలో ప్రత్యేక ఆహ్వానితుల సమక్షమున త్రివేణి ఆర్ట్సు థియేటర్సువారి "అల్లూరి సీతారామరాజు" నాటకం ప్రదర్శింపబడింది. (ఒ. వి.)

పుస్తకాలు

నేనూ—నా జీవితం

రచయిత— అక్కినేని నాగేశ్వరరావు. అచ్చు వేసినవారు: యం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్టణం— సికింద్రాబాదు, మద్రాసు.
పేజీలు: 124., వెల: రు 3—50.

ఈపుస్తకం ప్రఖ్యాత సినిమానటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు యొక్క జీవిత సంగ్రహం ఇప్పటివరకు, జీవిత విశేషాలు. ఆంధ్రజ్యోతి—వారపత్రికలో ప్రతివారం ఇదివరకే కొస్త కొస్తగా ప్రచురించారు. వాటినే తిరిగి పుస్తక రూపంలో తీసుకొచ్చారు—కావలసిన చోట సవరణలతో. చదువరులకు ఈ పుస్తకంలోని విషయాలన్నీ యాలు తెలుసు. ఇప్పుడు అన్నీ ఒకపర్యాయం అవగాహన చేసుకోవచ్చును పుస్తక రూపేణా.

ఈ వ్యాసాలు చాలా శ్రమపడి రాస్తే గాని-ఈ ఫక్కీలో కిరావు. ఒక లక్ష్యంతో బయలుదేరి ఆలక్ష్యాన్ని ఏవిధంగా సాధించి బయటకు వచ్చారో తెలుపుతారు. అవకతవకలు లేకుండా సామాన్య పాఠకులు సైతం అర్థంచేసుకోనే పద్ధతిలో రాశారు ఈ పుస్తకాన్ని, నటనారంగంలోనే గాక పుస్తకాలు రాసే రంగంలో గూడా నేను వున్నాను. అనే విషయం ఈ పుస్తకం వెల్లడిస్తుంది. రచనలు చేయగల చాకచక్యం బ్రహ్మాండంగా వుంది ఈ 'హీరో'కి.ఇతివృత్తాల్లో నవ్యత కన్పిస్తుంది. నటునిలోవున్నతృష్ణ ననమాజం గుర్తించిందని శ్రీనాగేశ్వరరావు ఆనందించుతారు. సంతోషిస్తారు.ఆయనలోవున్న లోపాలనుతెలుసుకొని వాటిని ఇతరులకు నిస్సంకోచంగా వివరించగల ధైర్యాన్ని తెచ్చుకొని తరువాత మధురమైననటనతో జనసమూహాన్ని ఆకర్షించ గల నేర్పు గూడా సంపాదించగల శక్తి వచ్చిందని వక్కాణించారు.

జీవిత విశేషాలు సంక్షిప్తంగా ప్రేక్షకులకు, చదువరులకు వివరించారు. ఈ రచనలో నటన కాలాన్ని ప్రత్యేకంగా చూస్తే ఆయనగారి వ్యక్తిత్వ పరిణామంలోని ప్రధాన ఘట్టాలు గోచరింప చేశారు.

ప్రతి కళా పోషకుడు, సినిమాచూసేప్రతి వ్యక్తి ఈ పుస్తకం చదివి ఆనందించి ఈయన్ను దీవిస్తారు హృదయ పూర్వకంగా.

నైమిశారణ్యం

రచన: యస్. ఆర్. నంది పబ్లిషర్సు—స్టూడెంట్స్ బుక్ సెంటర్—విజయవాడ వెల: రు. 10—00 పేజీలు : 544.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడి అనేక మంది చేత సీరియల్‌గా చదవబడినటువంటి పెద్ద నవల.ఇందులోహరిజనసమస్యనుగురించి. ఈ సమస్యలు పుస్తకాలు రాసినంతమాత్రాన పోవు. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారు మాలపల్లి రాశారంటే ఆరోజులు వేరు. ఆచారాలు, ఛాందస్యం వగైరా వగైరా అతిగా వుండేవి. కాఫీహోటలుకు వెళ్ళి ఇంటికి వచ్చి తెలియనీయకుండా వుండే దినాలు. ఇప్పుడు విషయాలు— హరిజనులుకాని అగ్రవర్ణాలు కాని అందరికి బాహాటంగా తెలుసు, తెలుసుకుంటూ వున్నారు. దాపరికాలులేవు. మనస్సులు మారాలి. అవిగూడా ఆర్థిక పరిస్థితుల్లోనే మారతవి. పెద్ద వాడు చిన్న వాణ్ణి ఏడ్పిస్తాడు అనే వరస ఎక్కడా వుంది. ఆఫీసుల్లో కూడా హరిజన —అగ్రజాతి అనే సమస్య ఏకొద్దిపాటి వున్నా అంతా ఒకే పద్ధతిలోకి వచ్చారు. పెద్ద చేప చిన్నచేపను కాటు వేయడం తప్ప మరేమీ కన్పించదు—ప్రస్తుతపు ఆర్థిక యంత్రాంగంలో మార్పు కొన్ని చోట్ల నెమ్మదిగావస్తున్నది. బస్తీల్లో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా పట్టించుకోకుండా సాగి పోతూ వుంటుంది జీవితం.

మొదట్లో చదువుతూ వుంటే నీరసంగా వుంటుంది. చెప్పిన విషయాన్నే తిరిగి మరొక పాత్ర చేత చెప్పిస్తారు. రామదాసు, శర్మ అనుభవించినకష్టాలను చాలా చోట్ల వివరింప చేశారు.

నవలలో వకుళాదేవి ఒక విచిత్రమైనపాత్ర. రచయితగారి ఊహాకల్పనేమో. రామదాసు కౌసల్యలను కలుపుటకు రచయిత ఈ పాత్ర బాగాఉపయోగించారు. శర్మ విషయంలో ప్రేమకు అర్థం లేదేమోననిపిస్తున్నది.

పుస్తకం ఖరీదు జాస్తి. రు. 10—00లు పెట్టి ఎంత మంది కొంటారు. ముఖ్యంగాఆంధ్ర దేశంలో. ఖరీదు పుస్తకంలో రు 10—00 అని, పేపర్ కవర్ చివరను నూతన ప్రచురణ అనే చోట్ల రు 12—00 అన్నారు. అసలు ఖరీదు పబ్లిషర్సు నిశ్చయం చేసుకొన్నట్లు లేదు. గ్రంథాలయాలకు కొనగల శక్తి వుంటుంది

రాజసోదరి

రచన: టి. బి. యం. అయ్యవారు, ప్రచురణ: శ్రీ లక్ష్మీజ్యోతి పబ్లికేషన్సు, కాళేశ్వరరావు రోడ్, విజయవాడ పేజీలు: 192. వెల రు. 4—00లు.

పుస్తకం ఎలా వున్న వెల జాస్తి అనిపిస్తూ వున్నది. పుస్తకంలో వున్న కథ గూడా ఎక్కువ ఆకర్షణీయంగాను రసవత్తరంగాను వుండినట్లు లేదు. చారిత్రాత్మక నవలగా భావించాలి. ఆర్కాటు ముట్టడి వ్యవహారం కొంత కన్పిస్తూ వుంది.

కథావస్తువే చరిత్రకు సబంధించినది కావడం చేత కథలో పట్టు కన్పించదు. హైదరాలీ పిరికిదనం, అతని ప్రవృత్తి ఇందులో సృష్టీకరించారు. ఇంగ్లీషు పరిపాలనకు, అప్పటి దేశీయ పరిపాలనకు చెందిన నవాబుల, జమీందారుల కుట్రలు, సన్నాగాలు, పిరికి తనాలు, సహాయకారి అయినవో తెలుస్తుంది.

—సాధారణ

ఆంధ్రవాణి

రాంచి ఆంధ్ర సమితివారి వార్షిక సంచిక. శ్రీ వి. యస్. యన్. రావు సంపాదకుడుగా వెలువడిన ఈ సంచికలో సంస్థ కార్యకలాపాలు పలువురు రచయితల రచనలు వున్నాయి.

నాట్యకళామండలి

టి. టి. డి. ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ నాట్యకళా మండలి అయిదవ వార్షికోత్సవ సందర్భంగా విడుదల చేసిన సంచికలో సంస్థ కార్యకలాపాలు, నాటకాలకు సంబంధించిన ముఖ్యమైన రచనలు పొందుపరిచారు. ●

వ.సం ఆంధ్రులం

(7వ పేజీ తరువాయి)

అర్థమవుతుంది?

ఇంక తమ వ్యక్తిత్వాన్ని చంపుకోడానికి ప్రథమ ప్రయత్నం నామకరణంతోటే ప్రారంభమవుతుంది. ఆంధ్రుల్లో చలామణిలోనున్న పేర్లు...పై రాష్ట్రానికి చెందినట్లు భ్రమ కల్గించే పేర్లు....అందరికీ తెలిసిన విషయమైనా.....ఉదాహరణకి చెబుతున్నాను. 'బోస్...ఘోష్....చక్రవర్తి......గాంధి.....ఇత్యాది.

ఒకానొక 'ఘోష్'తో నేను అటువంటి బెంగాలీ ఇంటిపేరు తాను ఎందుకు పెట్టుకున్నాడని అడుగుతే....వచ్చిన జవాబు మీకు నవ్వు పుట్టిస్తుంది. "రిక్రూట్‌మెంటులో ఆ పేరు ఉండడంవల్లే నాకు ఉద్యోగం దొరికింది. 'రామారావు' అని కాని 'రామ్మూర్తి' అని కాని నాంధ్రత్వాన్ని చాటించే పేరే పెట్టుకుంటే నాకు ఉద్యోగమే దొరక్కపోను. సెలెక్టు చేసే ఆఫీసరు బెంగాలీ అవడం వల్ల నన్ను పొరపాటున బెంగాలీ అనుకొని తీసుకున్నాడు. పైగా బెంగాలీ భాష క్షుణ్ణంగా వచ్చు. కనుక ఇంటర్వ్యూలో ఇంగ్లీషులో ప్రశ్నలు వేసినా బెంగాలీలోనే జవాబు చెప్పేను! అని తన ప్రతాపాన్ని తెలివితేటల్ని ప్రదర్శించేడు. అంతటితో వూరుకోక వూర్తి పేరు తెలుగు పేరైనా చివర 'శర్మ', 'ప్రసాద్' ఉండడంచేత కొంతమంది ఆంధ్రులు అసలు పేరు ఇంటి పేరుతోసహా పొడి అక్షరాల్లో భద్రపరిచి తమ పేరు ఆ విధంగా పెట్టుకోడంవల్ల ఎలాటిలాభాలు పొందిందీ....ఏవిధంగా ప్రమోషన్లు సంపాదించిందీ కూడా చెప్పేడు. ఇది నిజంగా జరిగినసంగతి. అతిశయోక్తి కాదు.

ఇంక ఇంటి సంగతి ఆలోచిద్దాం. ఈమధ్య 'ఆంధ్ర' 'తెలంగాణా' ఆందోళనలో....ఆంధ్రులు తమ సంకుచితత్వాన్ని సోదరాంధ్రులపట్ల....ఏవిధంగా ప్రవర్తించేరో ఆ సంగతి....ఎంత హింసాకాండ జరిగిందో...ఆంధ్రరాష్ట్రానికి ఎంత నష్టం వాటిల్లిందో.....అందరికీ విశదమే. ఇప్పటికి కూడా ఆ వేడి చల్లారలేదు. పాత 'ఆంధ్ర సచిత్ర వార పత్రికలు' తిరగవేస్తుంటే అందులోని వ్యాసాలు, చర్చలు, వాదోపవాదాలు బుసలు కొడతాయి. దానిమూలంగా ఆంధ్రులలోని ఐకమత్యలేమిని దండోరావేసి ఇతర రాష్ట్రాలకు తెలుపుడు చెయ్యడం అయింది. చివరకు సాధించింది అంతగాలేదు. ఆంధ్రులు నలుగురిలో నగుబాటు పాలయేరు. ఆందోళన మూలంగా ఆంధ్రులకు ఒక కళంకం వచ్చింది. ఆంధ్రులు ఒకరిపై ఒకరుబురద జల్లుకుంటే పైవాళ్లకు అది పన్నీరుగా ఎలా కనిపిస్తుంది?

ఇదివరలో వ్రాసినదే మళ్లీ వ్రాస్తున్నాను. పై గుణ గణాలకు మిగతా రాష్ట్రం వారు నవ్వేరనుకోండి. 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అంటూ నవ్వేస్తాడు అసలైన సిసలైన ఆంధ్రుడు!

—ప్రవాసి ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
ధర్మదాత
నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకత్వం: ఎ. సంజీవి
LAKSHMI